# లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
LGTV
తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,227 | పేజీలు -12 | బుధవారం -17 - జూన్ - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,




## ప్రధానిని ప్రశ్నించే ధైర్యం లేక ప్రతిపక్షంపై నిందలు వేసే ప్రయత్నం చేస్తున్నారు

- మెట్రోకు అనుమతి లేకపోవడం సీఎం అసమర్థతకు నిదర్శనం.. కేటీఆర్
- ఓటుకు నోటు కేసు వల్లనే కేంద్రాన్ని సీఎం రేవంత్ ప్రశ్నించలేక పోతున్నారు
- అధికారం పొందిన నాటి నుంచి 71 సార్లు సీఎం ఢిల్లీకి వెళ్లినా బజెపి రేవంత్‌ను పట్టించుకోవడం లేదు
- సీఎం రేవంత్ రెడ్డి అసమర్థత వల్లే మెట్రో ఫేజ్-2కు అనుమతులు లభించడం లేదు


2లో

# యాప్‌లో యూరియా బుకింగ్..
# రైతువేదికల్లో పంపిణీ

### 7 రకాల సన్నవడ్ల విత్తనాలను రైతు వేదికల్లో అందుబాటులో ఉంచాలి

- ★"సన్నవడ్లు పండించే రైతుల డేటా సేకరించాలి
- ★వ్యవసాయశాఖలో సాంకేతికతను మరింత పెంచుకోవాలి
- ★ అగ్రికల్చర్ వర్సిటీని నోడల్ ఏజెన్సీగా పెట్టుకోవాలి

హైదరాబాద్: బోనస్ ఇచ్చే 7 రకాల సన్నవడ్ల విత్తనాలను రైతు వేదికల్లో అందుబాటులో ఉంచాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వాటిపై రైతులకు సబ్సిడీ ఇవ్వాలని సూచించారు. వ్యవసాయశాఖపై సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. "సన్నవడ్లు పండించే రైతుల డేటా సేకరించాలి. వ్యవసాయశాఖలో సాంకేతికతను మరింత పెంచుకోవాలి. అగ్రికల్చర్ వర్సిటీని నోడల్ ఏజెన్సీగా పెట్టుకోవాలి. వడ్ల కొనుగోళ్లలో అగ్రికల్చర్ వర్సిటీతో సమన్వయం చేసుకోవాలి. అన్ని ఫెర్టిలైజర్స్‌కు యాప్ అందుబాటులోకి తీసుకురావాలి. యాప్‌లో బుక్ చేసుకునే యూరియాను రైతువేదికల్లో పంపిణీ చేయాలి. జిల్లా అదనపు కలెక్టర్‌కు ఈ బాధ్యతను అప్పగించాలి. యూరియా, ఎరువుల కేటాయింపులపై తరచూ కేంద్రానికి లేఖలు రాయాలి. రామగుండంలో తయారయ్యే మొత్తం ఎరువులు రాష్ట్రానికే ఇవ్వాలని కేంద్రంపై ఒత్తిడి తేవాలి" అని సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబు, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు హాజరయ్యారు.





## కార్మికుల హక్కులను కాలరాస్తే టీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు

- ●పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రభుత్వం పాలన సాగిస్తోంది
- ●అడవిలో అన్నలపై కవిత కీలక వ్యాఖ్యలు
- ●'బాయి బాట' కార్యక్రమంలో భాగంగా కవితకు అడ్డంకులు
- ●మంచిర్యాల ఆర్కే-7 గని వద్ద కవితను నిలువరించిన పోలీసులు
- ●ఆంక్షలను ఛేదించుకుని కార్మికులతో మాట్లాడిన ఎమ్మెల్సీ
- ●కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు

2లో

## 14 మంది సభ్యులతో 'జాయినింగ్స్ కమిటీ' ఏర్పాటు

### జనసేన 'జాయినింగ్స్ కమిటీ'ని ఏర్పాటు చేసిన పవన్ కల్యాణ్

- పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా పవన్ కీలక నిర్ణయం
- విద్యావంతులు, సామాజికవేత్తలు, తటస్థులను పార్టీలోకి ఆహ్వానించడమే లక్ష్యం



అమరావతి: జనసేన పార్టీ సంస్థాగత వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా ఆ పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. విద్యావంతులు, మిగతా 2 లో

## ప్రజా ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువైంది

రాష్ట్రస్థాయిలో 99 రోజుల కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించినట్లే.. జిల్లాల వారీగా చేపట్టాలి
గత మూడు నెలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, చేసిన శంకుస్థాపనల వివరాలను నమోదు చేయాలి
ఆయా కార్యక్రమాలకు తగినంత ప్రచారం కల్పించేందుకు ఉన్నతాధికారులు బాధ్యత తీసుకోవాలి



హైదరాబాద్: ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా గత మార్చి 16 నుంచి జూన్ 12 వరకు చేపట్టిన కార్యక్రమాలతో ప్రజా ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువైందని మిగతా 2 లో

## తెలంగాణకు రూ. 10 లక్షల కోట్లు కేటాయించాం

- తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలి




- కాంగ్రెస్ వైఖరిపై బండి సంజయ్ నిప్పులు..
- తెలంగాణ ప్రగతికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

2లో

## భాగ్యనగరంలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యం

### హైదరాబాద్‌లో 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ'..

- ★రేవంత్‌రెడ్డి సర్కార్ సంచలన నిర్ణయం!
- ★భాగ్యనగరంలో ఓ రోడ్డుకు ట్రంప్ పేరు
- ★జూన్ 23న అధికారిక ప్రారంభోత్సవం
- ★సీఎం రేవంత్, అమెరికా రాయబారి హాజరు
- ★ఐటీ బంధాన్ని బలోపేతం చేసేందుకేనన్న ప్రభుత్వం




హైదరాబాద్: భాగ్యనగరంలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. గ్లోబల్ ఐకాన్‌గా ఉన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గౌరవార్థం మిగతా 2 లో



2లో

## 'సర్'పై అత్యంత అప్రమత్తంగా ఉండాలి

- ఈ నాలుగు వారాలు అత్యంత కీలకం
- నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు రోజూ సమీక్ష చేయాలి
- ఏదో రకంగా వైఎస్సార్‌సీపీ ఓట్లు తొలగించేందుకు చంద్రబాబు కుట్ర చేస్తున్నారు
- "అధికార దుర్వినియోగంతో ఓట్లు తీసివేసేందుకు ప్రయత్నం
- పతి బూత్‌కు 50 వైయస్సార్‌సీపీ ఓట్లు తీసేయాలని చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారు

తాడేపల్లి: పార్టీ సీనియర్ నాయకులతో వైఎస్సార్‌సీపీ అధినేత,

### రుణమాఫీ పరిమితిని రూ. 75,000కు
## పెంచిన ప్రభుత్వం




2లో

తమిళనాడు: పంట రుణాల మాఫీ విషయంలో తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సహకార బ్యాంకుల్లో రైతులు తీసుకున్న రుణాల మాఫీ పరిమితిని రూ. 75,000కు పెంచుతున్నట్లు మంగళవారం ప్రకటించింది. గతంలో ప్రకటించిన పథకంపై వ్యక్తమైన అభ్యంతరాల నేపథ్యంలో, సన్న, చిన్న, పెద్ద అనే వ్యత్యాసం లేకుండా రైతులందరికీ ఈ ప్రయోజనాన్ని వర్తింపజేస్తున్నట్లు మిగతా 2 లో



2లో

## సింగపూర్‌లో 'సీబీఎన్@361 డిగ్రీస్' పుస్తకాన్ని ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

- చంద్రబాబు దార్శనిక నిర్ణయాలను విశ్లేషిస్తూ ఈ పుస్తకం రూపకల్పన
- ప్రపంచ నేతలు లీ క్వాన్ యూ, జెసిండాతో పోల్చిన రచయిత శ్రీనివాస ప్రసాద్
- త్వరలో తెలుగు, హిందీ సహా పలు భారతీయ భాషల్లో పుస్తకం విడుదల

## జులై మూడో వారంలో 'తల్లికి వందనం'..

- ●విద్యాశాఖ అధికారులతో మంత్రి లోకేశ్ సమీక్ష




2లో

- ●వచ్చే నెలలో 'తల్లికి వందనం' పథకం అమలుకు చర్యలు
- ●ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచాలని మంత్రి లోకేష్ ఆదేశం

# రాయలసీమలో త్వరలో సెమీకండక్టర్ల పరిశ్రమ ఏర్పాటు

### సెమీకండక్టర్ల తయారీకి ఏపీనే బెస్ట్ డెస్టినేషన్: సీఎం చంద్రబాబు

- 30 రోజుల్లో ఏపీకి వచ్చి చూడాలంటూ పారిశ్రామికవేత్తలకు సీఎం ఆహ్వానం
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు ప్రాధాన్యమిస్తున్నామన్న చంద్రబాబు
- సింగపూర్‌లోని సెమీకాన్ సదస్సులో పాల్గొన్న ముఖ్యమంత్రి



అమరావతి: సెమీకండక్టర్ల తయారీకి ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ గమ్యస్థానమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను, ప్రభుత్వ విధానాలను స్వయంగా పరిశీలించేందుకు 30 రోజుల్లోగా ఏపీకి రావాలని సింగపూర్ పారిశ్రామికవేత్తలను ఆయన ఆహ్వానించారు. సింగపూర్‌లో మంగళవారం జరిగిన 'సెమీకాన్ ఎకోసిస్టమ్' రౌండ్ టేబుల్ సదస్సులో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. మిగతా 2 లో

## ఇకపై దగ్గు మందు కొనాలంటే డాక్టర్ చీటీ తప్పనిసరి

ఢిల్లీ: దేశంలో ఇకపై దగ్గు సిరప్‌లను మెడికల్ షాపుల్లో నేరుగా కొనుగోలు చేయడం కుదరదు. డాక్టర్ ఇచ్చిన చెల్లుబాటు అయ్యే ప్రిస్క్రిప్షన్ ఉంటేనే విక్రయించాలని కేంద్ర ఆరోగ్య శాఖ నిర్ణయించింది. దీనికి సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. 'డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్' చట్టంలోని షెడ్యూల్-కే జాబితా నుంచి 'సిరప్' అనే పదాన్ని తొలగించింది. దీంతో ఇప్పటివరకు ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయించే దగ్గు సిరప్‌లు ఇకపై వైద్యుల సూచనతోనే అందుబాటులోకి రానున్నాయి. గతేడాది డిసెంబర్‌లో దీనిపై ముసాయిదా నోటిఫికేషన్ విడుదల చేయగా.. అభ్యంతరాలు రాకపోవడంతో తుది నిర్ణయం తీసుకుంది. ఇటీవల భారత్‌లో తయారైన కొన్ని దగ్గు సిరప్‌లు కలుషితమై పిల్లల మరణాలకు కారణమైనట్లు ఆరోపణలు రావడం ఈ నిర్ణయానికి ప్రధాన కారణంగా భావిస్తున్నారు. గతేడాది రాజస్థాన్‌లో కలుషిత సిరప్ సేవించి 22 మంది చిన్నారులు మరణించిన ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపింది. పరీక్షల్లో ప్రమాదకర రసాయనం డైఇథిలిన్ గ్లైకాల్ అధిక మోతాదులో ఉన్నట్లు తేలింది. గాంబియా, ఉజ్బెకిస్థాన్, కామెరూన్ వంటి దేశాల్లోనూ భారత్‌లో తయారైన దగ్గు సిరప్‌లకు సంబంధించి వివాదాలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో ఔషధాల నాణ్యత, నియంత్రణ వ్యవస్థను మరింత కట్టుదిట్టం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది.

## శుక్రవారం నాటికి 'హర్మూజ్' పూర్తిగా తెరుచుకుంటుంది: ట్రంప్

ఢిల్లీ: ఫ్రాన్స్‌లో జరుగుతున్న జీ7 శిఖరాగ్ర సదస్సు సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ సోమవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఇరాన్‌తో కుదిరిన చారిత్రాత్మక శాంతి ఒప్పందం ప్రపంచ శాంతికి, ఆర్థిక స్థిరత్వానికి ఎంతో కీలకమని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారు. ఈ ఒప్పందం అంతర్జాతీయంగా సానుకూల వాతావరణానికి బాటలు వేసిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాక్రాన్ మాట్లాడుతూ "ఇరాన్‌తో కుదిరిన ఈ ఒప్పందం చాలా కీలకమైనది. ఇది ఇరాన్ అణు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతుంది" అని అన్నారు. ఈ ఒప్పందం విజయవంతం కావడానికి ఫ్రాన్స్ తన పూర్తి సహకారం అందిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ట్రంప్ మాట్లాడుతూ.. ప్రపంచంలోనే కీలకమైన చమురు రవాణా మార్గం 'హర్మూజ్ జలసంధి' ఇప్పటికే పాక్షికంగా తెరుచుకుందని, ఈ శుక్రవారం (జూన్ 19) నాటికి పూర్తిస్థాయిలో నౌకల రాకపోకలు ప్రారంభమవుతాయని ప్రకటించారు. ఇరాన్ అణ్వాయుధాలు తయారు చేయకుండా కఠినమైన నిబంధనలతో ఈ ఒప్పందం కుదిరిందని, దీనికి టెహ్రాన్ కొత్త నాయకత్వం అంగీకరించిందని ట్రంప్ స్పష్టం చేశారు. ఈ ఒప్పందం ఫలితంగా గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతలు తగ్గడంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టాయని, అదే సమయంలో స్టాక్ మార్కెట్లు లాభాల బాటలో పయనిస్తున్నాయని ట్రంప్ హర్షం వ్యక్తం చేశారు. ఒప్పందానికి సంబంధించిన అధికారిక పత్రాలను శుక్రవారం తర్వాత బహిర్గతం చేస్తామని చెప్పారు. ఈ ఒప్పందంపై అధికారిక సంతకాల కోసం ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ స్విట్జర్లాండ్ వెళ్తారని ప్రకటించారు. పశ్చిమాసియాలో శాంతి నెలకొనడంతో, ఇప్పుడు తమ దృష్టి రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడంపైనే ఉంటుందని ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఇటీవలే రష్యా, ఉక్రెయిన్ అధ్యక్షులతో ఫోన్‌లో మాట్లాడానని, ఆ యుద్ధానికి ముగింపు పలకడమే తదుపరి లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ జీ7 సదస్సులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , అంతర్జాతీయ వాణిజ్యం వంటి కీలక అంశాలపై కూడా చర్చించనున్నట్లు ఇరువురు నేతలు వెల్లడించారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తే టీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు

హైదరాబాద్: టీఆర్ఎస్ నాయకురాలు కల్వకుంట్ల కవిత మావోయిస్టుల ఉనికిపై కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో అడవుల్లో మావోయిస్టులు ఉన్న సమయంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించేవారని, ప్రస్తుతం వారు లేకపోవడంతో అధికారుల ప్రవర్తనలో మార్పు వచ్చిందని ఆమె పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు ఆమె చేపట్టిన 'బాయి బాట' కార్యక్రమంలో భాగంగా ఉద్రిక్తత చోటుచేసుకుంది. తన వారం రోజుల పర్యటనలో భాగంగా మంచిర్యాల జిల్లాలోని ఆర్కే-7 గని వద్దకు చేరుకున్న కవితను పోలీసులు, సింగరేణి భద్రతా సిబ్బంది గేటు వద్దే అడ్డుకున్నారు. ఈ క్రమంలో అక్కడ కొద్దిసేపు వాగ్వాదం నెలకొంది. చివరకు ఆమె ఆంక్షలను అధిగమించి ముందుకు సాగి, కార్మికులతో సమావేశమయ్యారు. మందమర్రిలోని కాసిపేట-1 గని నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన కవిత, పర్యటనలో రెండో రోజైన సోమవారం ఈ ఘటనను ఎదుర్కొన్నారు. గేట్ మీటింగ్ నిర్వహించకుండా అధికారులు అడ్డుకోవడంపై ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆమె ధ్వజమెత్తారు. గతంలో కార్మికుల సమస్యలపై రాహుల్ గాంధీ, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సింగరేణి ప్రాంతానికి వచ్చినప్పుడు లేని ఆంక్షలు ఇప్పుడు ఎందుకు విధిస్తున్నారని ప్రశ్నించారు. కేవలం పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఆమె ఆరోపించారు. కార్మికుల హక్కులను కాలరాస్తే టీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని, వారి పక్షాన పోరాటం కొనసాగిస్తుందని కవిత హెచ్చరించారు. కార్మికుల సంక్షేమం, ఉపాధి సమస్యలు, ఓపెన్‌కాస్ట్ గనుల విస్తరణ వంటి అంశాలపై నేరుగా కార్మికులతో చర్చించేందుకే తాము 'బాయి బాట' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## బీమా వంటివి అంటగడితే.. కఠిన చర్యలు: ఆర్‌బీఐ హెచ్చరిక

ముంబయి: సామాన్య ప్రజలకు తప్పుడు సమాచారం ఇచ్చి, ఆర్థిక ఉత్పత్తులు-సేవలను విక్రయించే మోసపూరిత పద్ధతుల (మిస్‌సెల్లింగ్)కు అడ్డుకట్ట వేయడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కఠిన నిబంధనలు జారీ చేసింది. ఈ పథకాల అమ్మకాల కోసం బ్యాంకులు తమ ఉద్యోగులపై ఒత్తిడి తెచ్చేలా లేదా ఎక్కువ అమ్మకాలను ప్రోత్సహించే ఇన్సెంటివ్ విధానాలపైనా నిషేధం విధించింది. 'అడ్వర్టైజింగ్, మార్కెటింగ్ అండ్ సేల్ ఆఫ్ ఫైనాన్షియల్ ప్రొడక్ట్స్ అండ్ సర్వీసెస్ బై రెగ్యులేటెడ్ ఎంటిటీస్'కు తీసుకొచ్చిన సవరించిన నిబంధనలు 2027 జనవరి 1 నుంచి అమల్లోకి రానున్నాయి. బ్యాంకులు లేదా ఫైనాన్స్ సంస్థల ఉద్యోగులకు థర్డ్ పార్టీ సంస్థలు (బీమా కంపెనీలు, మ్యూచువల్ ఫండ్ సంస్థలు) నుంచి నేరుగా ఇన్సెంటివ్‌లు, రివార్డులు చెల్లించడాన్ని ఆర్‌బీఐ పూర్తిగా నిషేధించింది. బ్యాంకులు తమ ఉద్యోగులకు ఇచ్చే సొంత ప్రోత్సాహకాలను ఆర్‌బీఐ నిషేధించలేదు. కానీ, ఖాతాదారులను బలవంతపెట్టేలా, తప్పుదోవ పట్టించి ఉత్పత్తులను వారికి అంటగట్టేందుకు ఉద్యోగులను ప్రోత్సహించేలా ఇవి ఉండకూడదని, అమ్మకాల లక్ష్యాల కోసం దూకుడుగా వ్యవహరించేలా ఉండకూడదని స్పష్టం చేసింది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, అఫిలియేట్‌లు, లోన్ సర్వీస్ ప్రొవైడర్లు అందరినీ ఇకపై డైరెక్ట్ సెల్లింగ్ ఏజెంట్లు లేదా డిజిటల్ మార్కెటింగ్ ఏజెంట్ల పరిధిలోకి తీసుకువస్తూ, ఆ నిర్వచనాన్ని ఆర్‌బీఐ సవరించింది. థర్డ్ పార్టీ ఏజెంట్లు, డిజిటల్ మార్కెటింగ్ ఏజెన్సీలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు చేసే తప్పుడు ప్రకటనలు, మార్కెటింగ్ మోసాలకు, ఆ రుణాలు, ఉత్పత్తులు అందించే బ్యాంకులు/ఆర్థిక సంస్థలదే పూర్తి బాధ్యతని ఆర్‌బీఐ వెల్లడించింది.

## తెలంగాణకు రూ. 10 లక్షల కోట్లు కేటాయించాం

హైదరాబాద్: తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునే ప్రసక్తే లేదని, ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం తెలంగాణ ప్రగతికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లా మానకొండూరులో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోకి అక్రమంగా చొరబడిన వలసదారుల గురించి కాంగ్రెస్ ఎందుకు మౌనంగా ఉందో సమాధానం చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. అక్రమ వలసదారులతో ఇక్కడి ముస్లిం సమాజాన్ని పోల్చడం ద్వారా కాంగ్రెస్ వారిని అవమానిస్తోందని, తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గత పన్నెండేళ్లలో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం కోసం కేంద్రం ఏకంగా రూ. 10 లక్షల కోట్లు కేటాయించిందని వెల్లడించారు. హైదరాబాద్, వరంగల్, ఖమ్మం కార్పొరేషన్ల అభివృద్ధికి వేల కోట్లు ఇచ్చామన్నారు. రాష్ట్రం వేగంగా దూసుకుపోవాలంటే 'డబుల్ ఇంజన్ సర్కార్' రావాలని, ఈసారి ఒక్క అవకాశం బీజేపీకి ఇవ్వాలని ప్రజలను కోరారు. మావోయిస్టుల గురించి మాట్లాడుతూ... సమాజంలో తుపాకీ సంస్కృతి, మారణహోమంతో సాధించేది ఏమీ లేదన్నారు. ఏమీ తెలియని మైనర్ పిల్లల చేత తుపాకులు పట్టించడం అత్యంత దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే చాలామంది మావోలు లొంగిపోయారని, ఇంకా ఆ ఆలోచనల్లో ఉన్నవారు భవిష్యత్తు కోసం మారాలని పిలుపునిచ్చారు.

## సింగపూర్‌లో 'సీబీఎన్@361 డిగ్రీస్' పుస్తకాన్ని ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పాలనా దక్షత, దార్శనికతపై రాసిన 'సీబీఎన్@361 డిగ్రీస్.. పాలీమ్యాథ్' అనే పుస్తకాన్ని సింగపూర్‌లో ఆవిష్కరించారు. కాకతీయ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పుస్తకాన్ని విడుదల చేశారు. అనంతరం పుస్తకం తొలి ప్రతులను సింగపూర్‌లోని భారత హైకమిషనర్ శిల్పక్ అంబులే, రాష్ట్ర మంత్రి పి. నారాయణ, అసోసియేషన్ ప్రతినిధులకు అందజేశారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు వివిధ సందర్భాల్లో తీసుకున్న కీలక నిర్ణయాలను లోతుగా విశ్లేషిస్తూ ఈ పుస్తకాన్ని రచించారు. 'రేపటికోసం' దినపత్రిక చీఫ్ ఎడిటర్ శాఖమూరు శ్రీనివాస ప్రసాద్ ఈ పుస్తకాన్ని రచించగా, విశ్రాంత ఐఏఎస్ అధికారి కేవీ సత్యనారాయణ ఆంగ్లంలోకి అనువదించారు. ఈ సందర్భంగా రచయిత శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ.. సింగపూర్ మాజీ ప్రధాని లీ క్వాన్ యూ, న్యూజిల్యాండ్ మాజీ ప్రధాని జెసిండా ఆర్డర్న్ వంటి ప్రపంచ స్థాయి నేతల మాదిరిగానే చంద్రబాబు నిర్ణయాలు తీసుకుంటారని విశ్లేషించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం ఆయన రూపొందించిన విజన్‌లు, అమరావతి రాజధాని నిర్మాణం పట్ల చూపిస్తున్న శ్రద్ధ దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ పుస్తకంలో ఏపీ రెరా మాజీ ఛైర్మన్ రామనాథ్ పలు సందర్భాల్లో వెల్లడించిన అభిప్రాయాల్లోని కీలక అంశాలను కూడా పొందుపరిచినట్టు రచయిత తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా సింగపూర్ రూపకర్త లీ క్వాన్ యూ శతజయంతిని పురస్కరించుకుని విడుదల చేసిన ప్రత్యేక వెండి నాణేన్ని అసోసియేషన్ ప్రతినిధులు ముఖ్యమంత్రికి బహూకరించారు. గతంలో విడుదలైన 'చంద్రబాబు ౪.0' పుస్తకం సాఫ్ట్ కాపీని సుమారు 8 మిలియన్ల మంది డౌన్‌లోడ్ చేసుకున్నారని నిర్వాహకులు తెలిపారు. దాని స్ఫూర్తితో రూపొందిన ఈ పుస్తకాన్ని త్వరలోనే తెలుగు, హిందీ సహా పలు భారతీయ భాషల్లోకి తీసుకురానున్నట్టు ప్రకటించారు. రాజకీయ పరిశోధకులు, నాయకత్వ లక్షణాలపై అధ్యయనం చేసేవారికి, మేనేజ్‌మెంట్ విద్యార్థులకు ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రెరా మాజీ ఛైర్మన్ రామనాథ్, కేవీ సత్యనారాయణ, శంకర ప్రసాద్‌తో పాటు సింగపూర్‌లోని పలువురు తెలుగు ప్రముఖులు పాల్గొన్నారు.

### భాగ్యనగరంలో పెట్టుబడులను
## ఆకర్షించడమే లక్ష్యం

మొదటి పేజి తరువాయి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గౌరవార్థం హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని ఒక ప్రముఖ రహదారికి 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ' గా నామకరణం చేయనున్నారు. నానక్‌రామ్‌గూడలోని యూఎస్ కాన్సులేట్ జనరల్ కార్యాలయానికి ఆనుకుని ఉన్న ప్రస్తుత 'యూఎస్ కాన్సులేట్ రోడ్డు'ను ఈ పేరుతో మార్చనున్నట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి కార్యాలయం అధికారికంగా ప్రకటించింది. జూన్ 23న ఈ రోడ్డును అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించనున్నారు. అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం (జులై 4)కి ముందే జరగనున్న ఈ వేడుకకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు భారతదేశంలో అమెరికా రాయబారి సెర్గియో గోర్, పలువురు ఉన్నతాధికారులు, దౌత్యవేత్తలు, ఐటీ పరిశ్రమ ప్రముఖులు హాజరుకానున్నారు. తెలంగాణ ఐటీ రంగానికి, ఆర్థిక వృద్ధికి అమెరికా అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతగా, అలాగే ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు గాను ట్రంప్ పేరును ప్రతిపాదిస్తూ గతంలో రేవంత్‌రెడ్డి చేసిన ఆలోచన ఇప్పుడు కార్యరూపం దాల్చింది.

గ్లోబల్ సిటీగా మార్చే వ్యూహం.. రేగిన రాజకీయ సెగ

హైదరాబాద్‌ను అంతర్జాతీయ ఆవిష్కరణల హబ్‌గా మార్చడంలో భాగంగా కీలక రహదారులకు గ్లోబల్ బ్రాండ్లు, ప్రముఖుల పేర్లు పెట్టే బృహత్తర ప్రాజెక్టులో ఇది భాగం. ఇటీవల రావిర్యాల ఇంటర్‌ఛేంజ్‌కు పారిశ్రామిక దిగ్గజం 'రతన్ టాటా' పేరు పెట్టిన ప్రభుత్వం.. రాబోయే రోజుల్లో గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ కంపెనీల పేర్లను కూడా కొన్ని జంక్షన్లకు పెట్టాలని భావిస్తోంది. 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' కంటే ముందే అంతర్జాతీయ ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షించేందుకు ఈ వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. ఈ నిర్ణయంపై రాష్ట్రంలో రాజకీయ రగడ మొదలైంది. రోడ్ల పేర్ల మార్పుపై బీజేపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ ప్రాధాన్యతలను తప్పుబడుతోంది. అయినప్పటికీ, ఈ నిర్ణయం వల్ల అంతర్జాతీయంగా హైదరాబాద్ ప్రొఫైల్ మరింత పెరుగుతుందని, ఐటీ రంగంలోని లక్షలాది మంది యువ నిపుణులకు అమెరికా కంపెనీలతో మరిన్ని కొత్త అవకాశాలు దక్కుతాయని మద్దతుదారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## రాజకీయ విమర్శలు విధానాలపై మాత్రమే ఉండాలి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనితపై మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన 'మేకప్' వ్యాఖ్యలను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా ఖండించారు.

మహిళల దుస్తులు, రూపురేఖలపై వ్యాఖ్యానించడం వారిని అవమానపరచడమేనని స్పష్టం చేశారు. రాజకీయ విమర్శలు విధానాలపై ఉండాలే తప్ప వ్యక్తిగత అంశాలపై కాదన్నారు.సోషల్ మీడియా వేదికగా స్పందించిన పవన్ కల్యాణ్ మహిళల గురించి మాట్లాడేటప్పుడు ప్రజాప్రతినిధులు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనితను లక్ష్యంగా చేసుకున్న వ్యాఖ్యలు మహిళలందరినీ కించపరిచినట్లేనని పేర్కొన్నారు. ప్రజా జీవితంలో ఉన్నవారి మాటలను సమాజం నిశితంగా గమనిస్తుందని గుర్తు చేశారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజమేనని, అయితే అవి విధానాలకు మాత్రమే పరిమితం కావాలని పవన్ అన్నారు. ఏదైనా విధానం నచ్చకపోతే దానిపై విమర్శలు చేయాలని, వ్యక్తిగత దూషణలు సరైన పద్ధతి కాదని చెప్పారు. వైఎస్సార్‌సీపీ నేతల వ్యాఖ్యలు రాజకీయ సంస్కృతికి విరుద్ధమని అభిప్రాయపడ్డారు. అలాగే అధికార కూటమి నేతలకు కూడా పవన్ సూచనలు చేశారు. ప్రతిపక్షాల వ్యాఖ్యలకు స్పందించే సమయంలో సంయమనంతో వ్యవహరించాలని, అసభ్య భాషకు తావివ్వకుండా ప్రజలు మెచ్చే రీతిలో గట్టిగా బదులివ్వాలని సూచించారు. ప్రత్యర్థి పార్టీ ఉపయోగించే భాషను కూటమి నేతలు అనుసరించాల్సిన అవసరం లేదన్నారు.

### రుణమాఫీ పరిమితిని రూ. 75,000కు
## పెంచిన ప్రభుత్వం

మొదటి పేజి తరువాయి

ఈ ప్రయోజనాన్ని వర్తింపజేస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి విజయ్ అధ్యక్షతన జూన్ 15న జరిగిన సమీక్ష సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ ప్రకటన ప్రకారం, 2025 మే 1 నుంచి 2026 ఫిబ్రవరి 28 మధ్య సహకార బ్యాంకుల్లో రూ. 75,000 వరకు పంట రుణాలు తీసుకున్న రైతులందరికీ పూర్తిస్థాయిలో రుణంమాఫీ వర్తిస్తుంది. ఒకవేళ రుణం మొత్తం రూ. 75,000 కంటే ఎక్కువగా ఉంటే, అటువంటి వారికి రూ. 35,000 మేర మినహాయింపు లభిస్తుంది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 14.43 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. దీనివల్ల ప్రభుత్వ ఖజానాపై రూ. 5,932.23 కోట్ల అదనపు భారం పడనుందని అంచనా వేస్తున్నారు. లబ్ధిదారులలో 8.33 లక్షల మంది సన్నకారు రైతులు, 5.16 లక్షల మంది చిన్న రైతులు ఉండగా, 93 వేలకు పైగా పెద్ద రైతులు ఉన్నారు. వాస్తవానికి, మే 25న ప్రభుత్వం కేవలం సన్న, చిన్న రైతులకు మాత్రమే రూ. 50,000 వరకు రుణమాఫీని ప్రకటించింది. అయితే, ఈ నిర్ణయంపై ప్రతిపక్షాలైన ఏఐఏడీఎంకే, బీజేపీలతో పాటు రైతు సంఘాల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. రైతులందరికీ సమానంగా ప్రయోజనం కల్పించాలని డిమాండ్లు వెల్లువెత్తడంతో ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునఃసమీక్షించి, తాజా ఉత్తర్వులు జారీ చేసింది.

## ప్రజా ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువైంది

మొదటి పేజి తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గత 99 రోజుల పాటు రాష్ట్రమంతటా జరిగిన కార్యక్రమాలపై సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. విభాగాల వారీగా చేపట్టిన కార్యక్రమాలు, వాటి ద్వారా వచ్చిన ఫలితాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న విభాగాలను ముఖ్యమంత్రి అభినందించారు. గత మూడు నెలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, చేసిన శంకుస్థాపనల వివరాలను నమోదు చేయాలని చెప్పారు. కొన్ని విభాగాలు తాము చేసిన పనులను ఆశించినంతగా చెప్పుకోలేకపోయాయని.. ఆయా కార్యక్రమాలకు తగినంత ప్రచారం కల్పించేందుకు ఉన్నతాధికారులు బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం చేసిన మంచి పనులు మీడియా, డిజిటల్ మీడియా ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు చెప్పాలని సూచించారు. ప్రతినెలా క్షేత్రస్థాయికి వెళ్లని ఉన్నతాధికారులపై నివేదిక ఇవ్వాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుని సీఎం ఆదేశించారు. ప్రతినెలా క్షేత్రస్థాయికి వెళ్లాలని గతంలోనే చెప్పామని..ప్రభుత్వ ఆదేశాలను పాటించని అధికారులను ఉపేక్షించబోమని, వారిపై క్రమశిక్షణ చర్యలు ఎందుకు తీసుకోకూడదో వెంటనే వివరణ కోరాలన్నారు. విద్య, వైద్యశాఖలకు చెందిన అన్ని విభాగాల్లో అన్ని స్థాయిల ఉద్యోగుల రోజువారీ హాజరు నమోదుకు 'ముఖ కవళికల గుర్తింపు' (ఫేషియల్ రికగ్నిషన్) విధానం అమలు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పాఠశాలల నుంచి కాలేజీల వరకు, పీహెచ్‌సీ నుంచి ఉస్మానియా, గాంధీ ఆసుపత్రి వరకు ఉద్యోగులందరికీ ఇదే విధానంలో అటెండన్స్ నమోదు విధానం పాటించాలన్నారు.

పంచాయతీ భవనాలు లేని గ్రామాలుంటే..

ఇప్పటికీ రాష్ట్రంలో పంచాయతీ భవనాలు లేని గ్రామాలుంటే.. వెంటనే ఆ జాబితాను సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులను సీఎం ఆదేశించారు. అక్కడ భవనాలు నిర్మించేందుకు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలన్నారు. అన్ని పాఠశాలల భవనాలపై సౌరవిద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. రాష్ట్రస్థాయిలో 99 రోజుల కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించినట్లే.. జిల్లాల వారీగా చేపట్టాలని..ఈ సమీక్షలకు రాష్ట్ర స్థాయి నుంచి ప్రతి జిల్లాకో సీనియర్ ఐఏఎస్ అధికారిని ప్రత్యేక అధికారిగా పంపాలని చెప్పారు. జిల్లాల్లో చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాలు, అభివృద్ధి పనులు, వివిధ పథకాలపై వచ్చిన స్పందనలన్నింటినీ ప్రత్యేక అధికారి సమీక్షించి ప్రగతి నివేదికలను విడుదల చేయాలన్నారు. జిల్లాతో పాటు నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాల వారీగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందుకున్న లబ్ధిదారులు, అభివృద్ధి పనుల వివరాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. వీటిని డ్యాష్ బోర్డులో అందుబాటులో ఉంచాలని చెప్పారు. తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత జిల్లాల పర్యటనలు, ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై సీఎం ఆరా తీశారు. వీటి పురోగతిపై నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

## రాయలసీమలో త్వరలో సెమీకండక్టర్ల పరిశ్రమ ఏర్పాటు

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా ఆయన ఏపీలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులకు భారత్ అత్యంత సురక్షితమైన దేశమని, అందులో ఆంధ్రప్రదేశ్ అత్యంత అనుకూలమైన రాష్ట్రమని చంద్రబాబు పేర్కొన్నారు. పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయమని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అనే విధానాన్ని అనుసరిస్తోందని, పరిశ్రమల ఏర్పాటుకు వేగంగా అనుమతులు ఇస్తామని హామీ ఇచ్చారు. సెమీకండక్టర్ల తయారీకి ఏపీలో విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా రాయలసీమ ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధిపై ముఖ్యమంత్రి కీలక ప్రకటన చేశారు. త్వరలోనే రాయలసీమలో ఒక సెమీకండక్టర్ల తయారీ పరిశ్రమ ఏర్పాటవుతుందని వెల్లడించారు. కేవలం సెమీకండక్టర్లే కాకుండా డిఫెన్స్, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, ఫైటర్ జెట్‌ల తయారీ, ఆటోమొబైల్ రంగాలకు కూడా రాయలసీమ కేంద్రంగా మారే అవకాశాలున్నాయని వివరించారు. ఈ ప్రాంతాన్ని ఒక సమగ్ర పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో గ్లోబల్ ఫౌండ్రీస్, ఎన్ఎక్స్‌పీ, ఏఎస్ఎంపీటీ, ఒన్ సిస్టమ్ టెక్నాలజీస్, టెక్సెండ్ ఫోటోమాస్క్, ఆక్వాటెక్ వంటి పలు అంతర్జాతీయ సెమీకండక్టర్ తయారీ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఏపీ ప్రభుత్వ విధానాలపై వారు ఆసక్తి చూపినట్లు సమాచారం.

## జులై మూడో వారంలో 'తల్లికి వందనం'.. విద్యాశాఖ అధికారులతో మంత్రి లోకేశ్ సమీక్ష

అమరావతి: రాష్ట్ర విద్యావ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేసి, విద్యార్థులకు నాణ్యమైన భవిష్యత్తును అందించే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా, విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ విద్యాశాఖ అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లులకు ఆర్థిక సాయం అందించే 'తల్లికి వందనం' పథకాన్ని జులై మూడో వారంలో అమలు చేసేందుకు సిద్ధం కావాలని అధికారులను ఆదేశించారు. దీంతో పాటు, పాఠశాల విద్య నుంచి ఉన్నత విద్య వరకు పలు కీలక అంశాలపై మంత్రి దిశానిర్దేశం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో పాఠశాల, ఉన్నత విద్యాశాఖల అధికారులతో మంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు. 'తల్లికి వందనం' పథకం అమలుపై ప్రధానంగా చర్చించారు. తల్లుల ఆధార్ వెరిఫికేషన్ ప్రక్రియ దాదాపుగా పూర్తయిందని, జులై మూడో వారంలో పథకాన్ని అమలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు మంత్రికి వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని లోకేశ్ స్పష్టం చేశారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు జూన్ 29న 'షైనింగ్ స్టార్స్' కార్యక్రమం, తల్లిదండ్రులను భాగస్వాములను చేసేందుకు జులై మూడో వారంలో 'మెగా పీటీఎం' నిర్వహించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. మిగులు ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియపైనా చర్చించారు. పాఠశాల విద్యపై సమీక్ష అనంతరం, ఉన్నత విద్యారంగంపై మంత్రి లోకేశ్ దృష్టి సారించారు. రాష్ట్రంలో నిర్వహించే ఎప్‌సెట్, పాలిసెట్, ఆర్‌సెట్ వంటి 12 రకాల ఉమ్మడి ప్రవేశ పరీక్ష (సెట్)ల నిర్వహణలో ఎలాంటి జాప్యం జరగకూడదని గట్టిగా ఆదేశించారు. సాధ్యమైనంత త్వరగా నోటిఫికేషన్లు విడుదల చేసి, నిర్ణీత గడువులోగా అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. జాతీయ స్థాయి పరీక్షలు, పొరుగు రాష్ట్రాల సెట్ల తేదీలను దృష్టిలో ఉంచుకుని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా షెడ్యూల్ ఖరారు చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 254 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో 1.88 లక్షల ఇంజనీరింగ్ సీట్ల భర్తీకి ఎప్‌సెట్ నోటిఫికేషన్ సిద్ధంగా ఉందని అధికారులు తెలిపారు. ప్రభుత్వ ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలల్లో సీట్ల పెంపును పరిశీలించాలని, ముఖ్యంగా డిమాండ్ ఉన్న మెకానికల్, సివిల్ బ్రాంచ్ లపై దృష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్రానికి ప్రపంచస్థాయి విద్యాసంస్థలను తీసుకురావడం ద్వారా ఉన్నత విద్యా ప్రమాణాలను పెంచాలని మంత్రి ఆకాంక్షించారు. థాపర్ ఇనిస్టిట్యూట్, జేమ్స్ కుక్ యూనివర్సిటీ, మెల్ బోర్న్ యూనివర్సిటీ వంటి ప్రతిష్ఠాత్మక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేసేందుకు చూపుతున్న ఆసక్తిపై చర్చించారు. ముఖ్యంగా, జీఎంఆర్ మాన్సాస్ ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని లోకేష్ ఆదేశించారు. ఇదే సమయంలో, రాష్ట్రంలో ఎన్‌సీసీ కార్యకలాపాలను సమన్వయం చేసేందుకు ప్రత్యేక 'ఎన్‌సీసీ స్టేట్ డైరెక్టరేట్'ను మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయంతో ఏపీ యువతకు సైనిక శిక్షణలో మరిన్ని అవకాశాలు లభిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి జె. శ్యామలరావు, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ తమీమ్ అన్సారియా, ఉన్నతవిద్యా కమిషనర్ నారాయణ్ భరత్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## 14 మంది సభ్యులతో 'జాయినింగ్స్ కమిటీ' ఏర్పాటు

అమరావతి: జనసేన పార్టీ సంస్థాగత వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా ఆ పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. విద్యావంతులు, సామాజికవేత్తలు, తటస్థులను పార్టీలోకి ఆహ్వానించే దిశగా కీలక ప్రకటన చేశారు. 14 మంది సభ్యులతో కూడిన 'జాయినింగ్స్ కమిటీ'ని ఏర్పాటు చేస్తూ అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఈ కమిటీలో జనసేన ప్రజాప్రతినిధులు, సీనియర్ నేతలకు స్థానం కల్పించారు. ఎమ్మెల్యేలు బొలిశెట్టి శ్రీనివాస్, వంశీకృష్ణ శ్రీనివాస్, పంతం నానాజీ, ఎంపీ లింగమనేని రమేష్, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కిలారి రోశయ్య, సామినేని ఉదయభాను కమిటీ సభ్యులుగా ఉన్నారు. ఇతర సభ్యులుగా పార్టీ సీనియర్ నేతలు కొటికలపూడి చినబాబు, డా. హరిప్రసాద్, డా. పెదపూడి విజయ్ కుమార్, కొరికాన రవికుమార్, వంపూరు గంగులయ్య, టి.సి. వరుణ్, ఆరణి మదన్‌లను నియమించారు. పవన్ తన ఢిల్లీ పర్యటన ముగిసిన అనంతరం ఈ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, చేరికల విధానాలు, విధివిధానాలపై స్పష్టమైన దిశానిర్దేశం చేయనున్నారు. ఈ కమిటీ ఆంధ్రప్రదేశ్‌లోని చేరికలను పర్యవేక్షిస్తుందని పార్టీ వర్గాలు తెలిపాయి. అంతేకాకుండా, ఏపీ తరహాలోనే త్వరలో తెలంగాణలో కూడా ప్రత్యేక 'జాయినింగ్స్ కమిటీ'ని ఏర్పాటు చేసేందుకు జనసేన సన్నాహాలు చేస్తోంది.

## అమరావతి నిర్మాణమే లక్ష్యం.. సింగపూర్ పర్యటనలో సీఎం చంద్రబాబు బిజీబిజీ

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడం, రాజధాని అమరావతి నిర్మాణాన్ని వేగవంతం చేయడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు సింగపూర్ పర్యటన రెండో రోజు బిజీగా గడుపుతున్నారు. ఇవాళ ఆయన పలు కీలక కార్యక్రమాలు, ఉన్నతస్థాయి సమావేశాల్లో పాల్గొంటున్నారు. పర్యటనలో భాగంగా ఆయన ప్రతిష్ఠాత్మక 'వరల్డ్ సిటీస్' సదస్సులో పాల్గొని ప్రసంగించనున్నారు. ప్రపంచవ్యాప్తంగా నగరాల అభివృద్ధి, ఆధునిక ప్రణాళికలపై ఈ సదస్సులో చర్చిస్తారు. అలాగే, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) ఆధ్వర్యంలో జరిగే పార్టనర్‌షిప్ సమ్మిట్-2026 బిజినెస్ రోడ్ షోకు కూడా ముఖ్యమంత్రి హాజరవుతారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించి, పారిశ్రామికవేత్తలను ఆకర్షించడం ఈ రోడ్ షో ముఖ్య ఉద్దేశం. ఈ సందర్భంగా ఆయన వివిధ కంపెనీల ప్రతినిధులతో వరుస భేటీలు నిర్వహించి, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడంపై చర్చిస్తారు. ముఖ్యంగా ఆసియా-పసిఫిక్ సెమికాన్ ఎకోసిస్టమ్‌పై నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొనడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాజధాని అమరావతి అభివృద్ధి ప్రణాళికపై ఈ పర్యటనలో ప్రత్యేకంగా దృష్టి సారించారు. అమరావతి మాస్టర్ ప్లాన్ రూపొందించిన సుర్బానా జురాంగ్ సంస్థ ప్రతినిధులతో సీఆర్‌డీఏ అధికారులు సమావేశమై భూ వినియోగం, నిర్మాణాల పురోగతిపై సమీక్షించారు. సీఎం చంద్రబాబు సైతం సుర్బానా జురాంగ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, నిపుణులతో భేటీ అయి పట్టణాభివృద్ధి ప్రణాళికలపై విస్తృతంగా చర్చించనున్నారు.


## 'సర్'పై అత్యంత అప్రమత్తంగా ఉండాలి: వైఎస్ జగన్

తాడేపల్లి: పార్టీ సీనియర్ నాయకులతో వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భేటీ అయ్యారు. 'సర్' జరుగుతున్న తీరు, అక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. సర్‌పై అత్యంత అప్రమత్తంగా ఉండాలని.. ఈ నాలుగు వారాలు అత్యంత కీలకమన్నారు. నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు రోజూ సమీక్ష చేయాలన్న వైఎస్ జగన్.. ఏదో రకంగా వైఎస్సార్‌సీపీ ఓట్లు తొలగించేందుకు చంద్రబాబు కుట్ర చేస్తున్నారన్నారు. "అధికార దుర్వినియోగంతో ఓట్లు తీసివేసేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ప్రతి బూత్‌కు 50 వైయస్సార్‌సీపీ ఓట్లు తీసేయాలని చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారు. నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు దీన్ని అడ్డుకోవాలి. ప్రతి ఓటునూ కాపాడుకోవాలి. 'సర్'పై నియోజకవర్గాల్లోని కో-ఆర్డినేటర్లు, రీజనల్ ఇన్‌ఛార్జిలు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. 'సర్' ప్రక్రియ జరుగుతున్న తీరుపై ప్రతిరోజూ సమీక్ష చేయాలి. ఎక్కడైనా తప్పులు జరుగుతున్నాయని తెలిస్తే వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయలి అప్పటికీ సమస్య పరిష్కారంకాకపోతే వెంటనే పార్టీ కేంద్ర కార్యాలయం దృష్టికి తీసుకు రావాలి. సర్ విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వద్దు. సర్ ప్రక్రియలో ఒక్కసారి ఓటు తొలగించిన తర్వాత దాన్ని తిరిగి చేర్పించాలంటే అత్యంత కష్టమవుతుంది. ప్రతి నియోకవర్గ సమన్వయకర్త దీన్ని దృష్టిలో పెట్టుకోవాలి. గిమ్మిక్కులతో ఓట్లు తొలగించే తప్పుడు పనుల్లో చంద్రబాబు ఆరితేరిన వ్యక్తి. క్షేత్రస్థాయిలో జరుగుతున్న 'సర్' ప్రక్రియపై ప్రతి అంశంలోనూ అప్రమత్తత అవసరం. నిరంతరం సమీక్షలు నిర్వహించాలి" అని వైఎస్ జగన్ సూచించారు.

## ప్రధానిని ప్రశ్నించే ధైర్యం లేక ప్రతిపక్షంపై నిందలు వేసే ప్రయత్నం చేస్తున్నారు

హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి అసమర్థత వల్లే మెట్రో ఫేజ్-2కు అనుమతులు లభించడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. మెట్రో ఫేజ్-2 అనుమతులు దక్కకపోవడం ఆయన అసమర్థ పాలనకు నిదర్శనమన్నారు. మెట్రో విషయంలో సీఎం రేవంత్ చేసిన ఆరోపణలకు కేటీఆర్ కౌంటరిచ్చారు. అధికారం పొందిన నాటి నుంచి 71 సార్లు సీఎం ఢిల్లీకి వెళ్లినా బజెపి రేవంత్‌ను పట్టించుకోవడం లేదన్నారు. ఓటుకు నోటు కేసు వల్లనే కేంద్రాన్ని సీఎం రేవంత్ ప్రశ్నించలేక పోతున్నారని, ప్రధానిని ప్రశ్నించే ధైర్యం లేక ప్రతిపక్షంపై నిందలు వేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్ మెట్రో రైల్ పూర్తి చేసిన ఘనత ముమ్మాటికి మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ కే దక్కుతుందని... 28 శాతం మెట్రో పనులు కూడా పూర్తి చేయకుండా ప్రాజెక్టును కాంగ్రెస్ చిక్కుల్లో వదిలేస్తే 2014లో బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే కేసీఆర్ గారు చొరవ తీసుకుని 72 శాతం పనులను పూర్తి చేశారని గుర్తుచేశారు. కేవలం తన స్వార్థ ప్రయోజనాలకోసం ఉనికిలో లేని ఊహ నగరానికి మెట్రో రెండో దశను రేవంత్ రెడ్డి ప్రతిపాదించ?రు కానీ గత ప్రభుత్వం ట్రాఫిక్ రద్దీ... నగర విస్తరణ... ప్రజల రోజు వారి అవసరాల కోసం మెట్రో రెండో దశను ప్రతిపాదించింది. మెట్రో రెండో దశను సాధించడంలో అట్టర్ ఫ్లాప్ అయినందుకు, మొదటి దశను ఆగం చేస్తున్నందుకు సీఎం వెంటనే ముక్కు నేలకు రాసి క్షమాపణలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మెట్రో నిర్వహణ సంస్థ ఎల్ అండ్ టీపై బెదిరింపులు - ఆస్తుల కొల్లగొట్టే కుట్ర వల్లనే ఎల్ అండ్ టి పారిపోతుందని ఆరోపించారు. అంతకు ముందు మెట్రో ఫేజ్-2 అనుమతుల విషయంలో సీఎం రేవంత్ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, కేటీఆర్‌లపై మండిపడ్డారు. మెట్రోను ఆపడానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, కేటీఆర్ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. తాజాగా కేటీఆర్ దానికి కౌంటరిచ్చారు.

## ఆర్ట్స్ కళాశాల గ్రంథాలయానికి పుస్తకాల బహుకరణ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకర జ్యోతి....వెల్లడి.



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్16(లోకల్ గైడ్ న్యూస్):విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించాలనే లక్ష్యంతో ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్, ఐ లవ్ లైబ్రరీ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గ్రంథాలయానికి విలువైన పుస్తకాలను బహూకరించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకర జ్యోతి పుస్తకాలను స్వీకరించి మాట్లాడుతూ, సమాజంలో పఠన సంస్కృతిని పెంపొందించేందుకు స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. గ్రంథాలయాల అభివృద్ధికి పుస్తకాల విరాళాలు ఎంతగానో దోహదపడతాయని, విద్యార్థుల్లో విజ్ఞాన విస్తరణకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.పుస్తకాల విరాళం అందించిన నిమ్మల శ్రీనివాస్ సేవాభావాన్ని కళాశాల తరపున అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగు విభాగాధ్యక్షులు డాక్టర్ ప్రవీణ్, కళాశాల పీఆర్ఓ డాక్టర్ ఆదిరెడ్డి, గ్రంథాలయ అధికారి నరసయ్య, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సత్తుపల్లి : :పట్టణం ద్వారకాపూరి కాలనీ, సత్తుపల్లి ఎమ్మెల్యేక్యాంప్ కార్యాలయం .

వేంసూరు మండలం ఎమ్మార్వో,ఎంపీడీఓ, ఎం యు అధికారులు ఉ ప్రభుత్వ అధికారులు తో రివ్యూ మీటింగ్ నిర్వహించిన.... సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



సత్తుపల్లి:లోకల్ గైడ్ :వేంసూరు మండల అధికారులతో ప్రజా సమస్యలు పై వేంసూరు మండలం లో గల ఒక్కొక్క గ్రామం గురించి అభివృద్ధి కార్యక్రమాలు మరియు సమస్యలు గురించి వివరాలు తెలుసుకున్న .. రాగమయి దయానంద్ గ్రామాల్లో సెక్రటరీ లు, జేపీ లు, హౌసింగ్ ఏ ఈ ల పనితీరు, గ్రామాల సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు .. రాగమయి దయానంద్ .. కొంతమంది అధికారులు అలసత్వం పై మాట్లాడి, వారు మరల ఎటువంటి పొరపాట్లు చెయ్యకుండా ప్రజలకు అందుబాటులో వుంటూ ప్రజలకు అందుబాటులో వుంటూ వారి సమస్యలు పరిష్కరించాలి అని సూచించారు..ఇటీవల జరిగిన ప్రజా దర్బార్ లో ప్రజలు పెట్టుకున్న దరఖాస్తుల వివరాలు తెలుసుకొని అతి తొందరగా వాటిని పరిష్కరించాలి అని సూచించారు. ..శ్రీరాగమయి దయానంద్ ఎమ్మార్వో ఎంపీడీఓ ఆధ్వర్యంలో వేంసూరు మండలం సెక్రటరీ లు, జేపీవో లు, సర్వేయర్ లు, హౌసింగ్ ఏ ఈ లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున పలు, సూచనలు, సలహాలు తెలియజేసిన . రాగమయి దయానంద్ గారు..బడి బాట కార్యక్రమం మరియు ప్రభుత్వ పాఠశాల లో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం మరియు విద్యా బోధన గురించి వేంసూరు ఎం యు మాట్లాడిన ....రాగమయి దయానంద్ . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మరియు రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి బట్టి గారు, మంత్రివర్యులు శ్రీ తుమ్మల , పొంగులేటి గారి ఆధ్వర్యంలో జరుగుతున్న, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులు గల ప్రజలకు చేరే విధంగా అందరు కృషి చెయ్యాలి అని కోరారు... ప్రజలకు అందుబాటులో ఉండాలి అని, ప్రజా సమస్యలు పెండింగ్ లో ఉంచవద్దు అని అధికారులకు సూచించారు..రాగమయి దయానంద్ ...

## తెలంగాణపై కేంద్రం వివక్ష..



లోకల్ గైడ్' ఖమ్మం ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర అన్యాయం.. మంత్రి తుమ్మల తీవ్ర ఆగ్రహం తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోంది. కేంద్రం కొనుగోళ్ల బాధ్యత నుండి తప్పుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలు చేస్తోంది. తెలంగాణ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం తీవ్ర వివక్ష చూపుతోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.మద్దతు ధర (మీస్రా), ధాన్యం కొనుగోళ్ల విషయంలో కేంద్రం వ్యవహరిస్తున్న తీరును ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా కేంద్రం నుంచి సరైన స్పందన లభించడం లేదని, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం కేవలం మద్దతు ధరను ప్రకటించి, ఆ తర్వాత కొనుగోళ్ల బాధ్యత నుంచి పూర్తిగా తప్పుకుంటోందని మంత్రి ధ్వజమెత్తారు. కేంద్రం నిర్ణయించిన కనీస మద్దతు ధరకే రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని, అలా నిబంధనల ప్రకారం నడుచుకుంటున్నా కూడా ఎందుకు వివక్ష చూపుతున్నారని ప్రశ్నించారు. మద్దతు ధర ప్రకటించిన అన్ని రకాల ధాన్యాలనూ సేకరించాల్సిన ప్రాథమిక బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు.ప్రస్తుత పరిస్థితుల్లో కేంద్రం చేతులెత్తేసినా రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెనకాడలేదని తుమ్మల గుర్తుచేశారు. ఇప్పటికే 15 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నతో పాటు, 2 లక్షల మెట్రిక్ టన్నుల జొన్నలను రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా కొనుగోలు చేసిందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన ఈ ధాన్యం మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వమే పూర్తిగా సేకరించి, రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలని మంత్రి డిమాండ్ చేశారు.

## సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో'



లోకల్ గైడ్ ' సత్తుపల్లి' చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్సత్తుపల్లి, జూన్ 15:సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎూజ) చెక్కులను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారు సోమవారం సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా పెనుబల్లి మండలం భావన్నపాలెం గ్రామానికి చెందిన పాశం అజయ్ కుమార్ కు రూ.1,25,000, తల్లాడ మండలం తల్లాడ గ్రామానికి చెందిన కొత్తగుండ్ల పద్మావతి కి రూ.2,40,000, కల్లూరు మండలం ఖాన్ఖాన్‌పేట గ్రామానికి చెందిన సయ్యద్ హమీదున్ కు రూ.3,00,000 విలువైన ఎూజలను ఎమ్మెల్యే అందజేశారు.ఈ నిధులతో హైదరాబాద్‌లోని నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (చీ×మీ) లో అవసరమైన వైద్య చికిత్స పొందేందుకు అవకాశం కలుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నిరంతరం అండగా నిలుస్తోందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని, ప్రజల ఆరోగ్య భద్రతకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారు పేర్కొన్నారు.ఎూజ మంజూరు చేయించినందుకు లబ్ధిదారులు ముఖ్యమంత్రి గారికి మరియు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.

# మిర్యాలగూడలో అర్ధ రాత్రి “ఆపరేషన్ చెబుత్ర”..

ధాబాలు, లాడ్జీలు, హోటల్స్, రద్దీ ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ .



లోకల్ గైడ్ . నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల అరికట్టడంపై ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా పోలీస్ శాఖ, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ పట్టణంలో సోమవారం అర్ధరాత్రి “ఆపరేషన్ చెబుత్ర” పేరుతో విస్తృత తనిఖీలు నిర్వహించింది.ఈ ఆపరేషన్‌లో భాగంగా స్టేట్ హైవే ఎస్హెచ్-02 వెంట ఉన్న ధాబాలు, లాడ్జీలు, హోటల్స్, టీ స్టాళ్లు, రద్దీ కూడళ్లు,పట్టణంలోని అనుమానాస్పద ప్రాంతాలు, రాత్రివేళల్లో యువకులు గుమిగూడే ప్రదేశాలు , చట్టవిరుద్ధ కార్యకలాపాలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. పోలీసులు ప్రతి వ్యక్తి వివరాలను పరిశీలిస్తూ, వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ, అనుమానాస్పద కదలికలపై నిఘా పెట్టారు. ఈ సందర్భంగా అనుమానాస్పదంగా సంచరిస్తు సరైన ఆధారాలు లేని 10 ద్విచక్ర వాహనాలు పట్టుబడి చేసి 78 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వారి వివరాలు నమోదు చేసి కౌన్సెలింగ్ నిర్వహించి,కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి, భవిష్యత్తులో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని గట్టిగా హెచ్చరించారు. అలాగే ఆరుగురు దాబా నిర్వహుల పైన కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ ప్రత్యేక తనిఖీల్లో 3 మంది ఇన్‌స్పెక్టర్లు, 4 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లు, 20 మంది లా అండ్ ఆర్డర్ సిబ్బంది, 10 మంది స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ “జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు, రౌడీయిజం, గంజాయి, మద్యం అక్రమ రవాణా, పేకాట, ఈవ్ టీజింగ్, రాత్రివేళల్లో అనుమానాస్పద సంచారం వంటి చట్టవ్యతిరేక చర్యలను ఏమాత్రం ఉపేక్షించము అని తెలిపారు. ప్రజల ప్రశాంత జీవనానికి భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. రాత్రి వేళల్లో ధాబాలు, లాడ్జీలు, హోటల్స్‌ను అడ్డాగా చేసుకుని నేరాలకు పాల్పడే వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.” అని స్పష్టం చేశారు.అదేవిధంగా తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై నిఘా ఉంచాలని, అర్ధరాత్రి వరకు బయట తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యువత చెడు అలవాట్లు, అనుమానాస్పద స్నేహాలు, మాదకద్రవ్యాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ప్రజలు కూడా తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు, చట్టవిరుద్ధ కార్యకలాపాలు గమనించిన వెంటనే డయల్ 100 గాని సమీప పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు, కూంబింగ్ ఆపరేషన్లు నిరంతరం కొనసాగుతాయని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ తెలిపారు.

## గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి:

ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యను బోధించాలి:

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.



నిర్మల్ జిల్లా ప్రతినిధి జూలై 16 (లోకల్ గైడ్) గ్రామీణ ప్రాంతాల ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. నర్సాపూర్ (జి) మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో గల మందుల గది, ఇంజక్షన్ గది, ఓపి విభాగం, ఇన్ పేషంట్, ఔట్ పేషెంట్, విభాగాలు, పలు వార్డులు పరిశీలించారు. ఆసుపత్రికి సంబంధించిన మందులు, ఓపీ, తదితర రిజిస్టర్లను తనిఖీ చేశారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు సమయపాలన పాటిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ, వైద్య సేవలు అందించాలని తెలిపారు. అనంతరం కేజీబీవీ వసతి గృహాన్ని పరిశీలించారు. అధికారులు, ఉపాధ్యాయులతో మాట్లాడుతూ వసతి గృహంలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారో లేదో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు శాతం పెంచాలని అన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని తెలిపారు. విద్యార్థులకు పుస్తకాలు, దుప్పట్లను పంపిణీ చేశారు. మోతాక్ పల్లి గ్రామం సుద్ద వాగులో ఇసుక రీచ్ ను పరిశీలించారు. ఎట్టి పరిస్థితుల్లో ఇసుక అక్రమ రవాణా జరగకూడదన్నారు. నిత్యం ప్రత్యేక నిఘా ఉంచి ఇసుక అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. వాహనాలను జప్తు చేయాలని ఆదేశించారు. కేవలం మన ఇసుక వాహనం యాప్ ద్వారానే ఇసుక అమ్మకాలు జరగాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి పడే విధంగా ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో డిఈవో భోజన్న, తహసిల్దార్లు శ్రీకాంత్, ఎంపీడీవో పుష్పలత, ఆసుపత్రి వైద్యాధికారి ప్రమోద్ చంద్ర రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మా కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి

-జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి స్థానిక నాయకులు మాధవరెడ్డి, సుధాకర్ గౌడ్ లు వినతి

-బోనాల పండుగకు ఇబ్బందులు లేకుండా చూడాలని విజ్ఞప్తి



లోకల్ గైడ్, రాజేంద్రనగర్ : బోనాల ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగా అన్ని ఆలయాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలని స్థానిక నాయకులు మాధవరెడ్డి, సుధాకర్ గౌడ్ లు జోనల్ కమిషనర్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జోనల్ కమిషనర్ ఎస్.శ్రీనివాస్ రెడ్డి ని కలిసి పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాబోయే బోనాల పండుగకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా బుద్వేల్ రైల్వే స్టేషన్, నేతాజీ నగర్, శ్రీరామ్ నగర్, వెంకటేశ్వర కాలనీలలో సిసి రోడ్డు, వీధి దీపాలు, డ్రైనేజీ, తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని. అదేవిధంగా అమ్మవారి ఆలయాల ప్రాంగణంలో శానిటేషన్ పనులు అధ్వానంగా ఉన్న రోడ్లకు సిసి రోడ్డు పనులు చేపట్టాలని జోనల్ కమిషనర్ ను కోరారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ సంబంధిత అధికారులకు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారుc

## బార్ కౌన్సిల్ సభ్యురాలు శైలజ కు సన్మానం



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూన్ 16( లోకల్ గైడ్ తెలంగాణ )తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యురాలు, గోదావరిఖని బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షురాలు, సీనియర్ న్యాయవాది సిహెచ్. శైలజను సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వొడ్నాల రవీందర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ఏకైక న్యాయవాదిగా సిహెచ్. శైలజ గెలుపొందడం పట్ల బార్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి శైలజ కృషి చేయాలని అమెను కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఆవుల శివకృష్ణ, న్యాయవాదులు దివాకర్ రావు, శ్రీనివాసరావు, శ్రీరాములు, తిరుపతి రెడ్డి, భూమయ్య, రమేష్, అజయ్, శ్యామ్ సుందర్, వెంకటేష్, పృథ్వీ, స్నేహ , రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం...



లోకల్ గౌడ్' ఖమ్మంబాధిత మహిళలకు అండగా 'భరోసా' కేంద్రాలు: అడిషనల్ డీసీపీ రామానుజం చిన్నారులపై హింసను అరికట్టడానికి, బాధిత మహిళలకు సమగ్ర సేవలను అందించడానికి 'భరోసా' కేంద్రాలు అత్యంత సమర్థవంతంగా పనిచేస్తూ... అండగా నిలుస్తున్నాయని అడిషనల్ డీసీపీ రామానుజం అన్నారు.హింస, లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళలకు, చిన్నారులకు భరోసా కేంద్రాల ద్వారా అందించే సహాయాన్ని, పునరావాస సేవలను బలోపేతం చేయడం కోసం వివిధ శాఖల అధికారుల భాగస్వామ్యంతో సమన్వయ సమావేశం పోలీస్ కమిషనర్ కార్యాలయం కాన్ఫిరెన్స్ హాల్లో మంగళవారం జరిగింది. ఈ సందర్బంగా అధికారులకు పలు మార్గదర్శకాలు అడిషనల్ డీసీపీ సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...సమాజంలో దగా పడ్డ మహిళలకు అండగా నిలవడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాల ద్వారా పోలీస్, వైద్య, న్యాయ,మానసిక కౌన్సెలింగ్ సేవలను ఒకే గొడుగు కిందకు తీసుకురావడంతో వేధింపులకు గురైన బాధితులకు మరల ఇటువంటి వాటి బారిన పడకుండా చూడడమే భరోసా సంస్థ యొక్క ముఖ్య లక్ష్యమన్నారు.లైంగిక వేధింపులు, గృహ హింస గురైన మహిళలు, పిల్లలకు తక్షణ రక్షణ, న్యాయ, వైద్య, కౌన్సెలింగ్, పునరావాస సేవలను అందించడంలో భరోసా కేంద్రాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు.బాధితులకు చేయూతనిచ్చే ఈ సేవల సమర్థవంతమైన నిర్వహణకు గాను పోలీసు,రెవిన్యూ, వైద్య, న్యాయ, మహిళా శిశు సంక్షేమ శాఖల తదితర అధికారులందరూ ఒకే ప్రాంగణంలో ఉండి బాధితులకు అవసరమైన అన్ని సేవలను సమన్వయంతో అందిస్తారన్నారన్నారు. పోలీస్ స్టేషన్, కోర్టుల వాతావరణానికి దూరంగా, బాధితులకు ఎలాంటి భయం లేకుండా సురక్షితమైన, గోప్యమైన వాతావరణంలో సాయం అందేలా చూస్తారన్నారు. బాధిత మహిళలు, పిల్లలకు అవసరమైన ప్రాథమిక వైద్య పరీక్షలు, చికిత్స అందించడంతో పాటు నిపుణులైన సైకాలజిస్టుల ద్వారా కౌన్సెలింగ్ నిర్వహించి మనోధైర్యాన్ని నింపుతారన్నారని తెలిపారు. ఎఫ్ఐఆర్ నమోదు నుండి కోర్టు విచారణ పూర్తయ్యే వరకు న్యాయ నిపుణులు ద్వారా బాధితులకు ఉచిత న్యాయ సహాయాన్ని అందించి న్యాయం జరిగేలా చూస్తారన్నారు. బాధితుల కోసం స్వల్పకాలిక ఆశ్రయం, చదువుకునే సౌకర్యం కల్పించడంతో పాటు, స్వయం ఉపాధి శిక్షణ ద్వారా వారు ఆర్థికంగా నిలదొక్కుకునేలా తోడ్పాటును అందిస్తారన్నారు.సమావేశంలో ×జూూ అధికారులు,, చైల్డ్ లైన్ ప్రతినిధులు,జఔజ ఉ జేజేబు సభ్యులు, సభ్యులు, ఋూూ ప్రతినిధులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, ూజుూ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, కౌన్సిలర్లు, దర్యాప్తు అధికారులు పాల్గొన్నారు.

## మహిళలు, చిన్నారులకు భరోసా కేంద్రం అండగా ఉండాలి: జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక

భరోసా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్.



నారాయణపేట జూన్ 16:నారాయణపేట జిల్లా కేంద్రం లోని గాయత్రి నగర్‌లో ఉన్న భరోసా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక మంగళవా రం ఆకస్మికంగా తనిఖీ చేశా రు. ఈ సందర్భంగా కేంద్రం లోని రికార్డులు, కేసుల నిర్వహణ విధానం, బాధితు లకు అందిస్తున్న సేవలు, కౌన్సిలింగ్ ప్రక్రియ, న్యాయ సహాయం, వైద్య సేవల సమన్వయం తదితర అంశా లను క్షుణ్ణంగాపరిశీలించారు.భరోసా కేంద్రం ఇన్‌చార్జి ఎస్ఐ శిరీష, కౌన్సిలర్ అండ్ కోఆర్డినేటర్ ప్రమీల కలెక్టర్‌కు భరోసా కేంద్రం కార్యకలాపా లపై వివరాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఈ సంవత్సరం ఇప్పటివరకు జిల్లాలో 37 పోక్సో కేసులు, 4 అత్యాచార కేసులు నమోదు అయ్యవని వాటికి సంబంధించి బాధితు లకు అవసరమైన కౌన్సిలిం గ్, న్యాయపరమైన సహా యం అందించడంతో పాటు ప్రభుత్వం ద్వారా అందించే పరిహారం కోసం సంబంధిత అధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.పోలీస్ స్టేషన్లలో నమోద య్యే పోక్సో, అత్యాచార కేసుల బాధితుల స్టేట్‌మెంట్ల ను భరోసా కేంద్రంలో సురక్షి త వాతావరణంలో నమోదు చేస్తున్నామని, అలాగే షీ టీమ్స్‌తో కలిసి మహిళలపై జరుగుతున్న నేరాల నివా రణకు అవగాహన కార్యక్ర మాలు నిర్వహిస్తున్నామని వివరించారు. మహిళలు చిన్నారులకు మరింత మెరు గైన సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. ముఖ్యంగా లైంగిక దాడులు, గృహ హింస, వేధింపులకు గురైన మహిళలకు అవసరమైన వైద్య సేవలు తక్షణమే అందే లా ప్రత్యేక వైద్యుల సహకా రాన్ని భరోసా కేంద్రానికి అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.జిల్లా పరిధిలో కుటుంబంలో, కార్యాలయంలో, విద్యా సంస్థల్లో లేదా ఇతర సామా జిక వేదికలలో హింస, వివక్ష, లైంగిక వేధింపులు, మానసిక లేదా శారీరక ఇబ్బందులకు గురైన మహిళలకు భరోసా కేంద్రం ద్వారా సమగ్ర సహా య సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు. భరోసా కేంద్రంలో 24 గంటల పాటు మహిళా పోలీసులు అందు బాటులో ఉంటూ బాధిత మహిళలు, చిన్నారులకు భద్రతా భావన కల్పిస్తున్నా రని తెలిపారు. అత్యాచా రాలు, లైంగిక వేధింపులు, గృహహింస వంటి ఘటన లకు గురైన మహిళలు, చిన్నారులకు సరైన సమయంలో రక్షణ, వైద్య న్యాయ సహాయం అందించి నిందితులకు చట్టపరంగా శిక్ష పడేలా చర్యలు తీసుకావాల ని తెలిపారు. బాధితుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిం చి, వారు తిరిగి సాధారణ జీవితంలోకి వచ్చేలా భరోసా కేంద్రం ద్వారా అన్ని విధాలా సహకారం అందించాలని వెల్లడించారు. బాధిత మహిళలకు కంపోజిషన్ ప్రభుత్వ సహాయం అందిం చాలని సూచించారు.హింస లేదా వేధింపులకు గురైన మహిళలు, చిన్నారు లు ఎలాంటి భయాందోళ నలకు గురికాకుండా ధైర్యం గా భరోసా కేంద్రాన్ని సంప్ర దించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలో టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు, రూరల్ ఎస్ఐ సతీష్ రెడ్డి,ఇన్‌చార్జి ఎస్ఐ శిరీష, కౌన్సిలర్ అండ్ కోఆర్డినేటర్ ప్రమీల, సపోర్ట్ పర్సన్ అశ్విని, నాగలక్ష్మి, రిసెప్షనిస్ట్ రాధిక, ఏ ఎం ఎం శారద, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు ప్రమాదంలో మరణించిన కార్మికులకు కోటి నష్టపరిహారం చెల్లించాలి

టియుసిఐ జిల్లా కార్యదర్శి జి. రామయ్య డిమాండ్




ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 16 : ప్రైవేటీకరణ విధానాల ఫలితమే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదమని టియుసిఐ జిల్లా కార్యదర్శి జి రామయ్య అన్నారు . ఈ రోజు మంగళవారం నాడు కారేపల్లిలో విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికుల సమావేశంలో టి యు సి ఐ జిల్లా కార్యదర్శి జి రామయ్య మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ యాజమాన్యం సిబ్బందిని తగ్గించే పని భారం పెంచడం వల్లే ఈ ప్రమాదాలకు కారణమని వారు ఆరోపించారు , తరచూ కార్మికుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్న యాజమాన్యం రక్షణ చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరం మని వారు విమర్శించారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం పర్యవేక్షణ లేకపోవడమే తరచూ ఈ ప్రమాదాలకి కారణమని వారు ఆరోపించారు , గత సంవత్సరం కాలంగా 12 మంది కార్మికుల చనిపోయినట్లు వార్తలొస్తున్న ప్రమాదాలపై ఉన్న స్థాయి కమిటీలు పర్యవేక్షణ లేకుండా కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని వారన్నారు , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం ప్రైవేటీకరణ విధానాల కారణంగానే విశాఖ ఉక్కులో ప్రమాదం జరిగిందని వారన్నారు , ప్రమాదంలో మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు , క్షతగాతులకు 50 లక్షలు పరిహారం చెల్లించాలని , బాధిత కుటుంబాల్లో ఒకరికి శాశ్వత ఉద్యోగం కల్పించాలని, వారి డిమాండ్ చేశారు, భద్రత ప్రమాణాలు గాలికి వదిలేలా ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడులును తక్షణమే రద్దుచేసి ప్రమాదాలు జరగకుండా భద్రత చర్యలు చేపట్టాలని కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కావున కూటమి ప్రభుత్వం తక్షణమే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను విరమించుకోవాలని వారు సందర్భంగా డిమాండ్ చేశారు మాదారం స్టీల్ ప్లాంట్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యాన్ని కల్పించాలని వారు కోరారు . ఈ కార్యక్రమంలో టియుసిఐ కారేపల్లి కామేపల్లి ఏరియా కార్యదర్శి ధరావత్ సక్రు , వీరు , శివ , రవి , నాగేశ్వరరావు , లక్ష్మణ్ , సుమన్, రవీందర్ , బిక్కు , చందు , తదితరులు పాల్గొన్నారు.

# విశ్వనాథపల్లి పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ పనుల నిర్లక్ష్యంపై అధికారులకు హెచ్చరికలు



ఖమ్మం జిల్లా : లోకల్ గైడ్ , కారేపల్లి (సింగరేణి ) : సింగరేణి మండలంలోని విశ్వనాథపల్లి ప్రభుత్వ పాఠశాలనుఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు . పాఠశాలలోని మౌలిక వసతులు , తాగునీటి సౌకర్యాలు , పారిశుద్ధ్య నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు . తనిఖీ సందర్భంగా పాఠశాల ఆవరణలో కుళాయిల ద్వారా నీరు వృథాగా పోతుండడం , మరుగుదొడ్ల పరిశుభ్రత సరిగా




లేకపోవడం , శానిటేషన్ పనుల్లో నిర్లక్ష్యం కనిపించడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు . పాఠశాల నిర్వహణ , మరమ్మతులు,పారిశుద్ధ్య పనుల కోసం ప్రభుత్వం ప్రతి నెలా నిధులు కేటాయిస్తున్నప్పటికీ వాటిని సమర్థవంతంగా వినియోగించడంలో నిర్లక్ష్యం వహించడం తగదన్నారు . విద్యార్థులకు పరిశుభ్రమైన , సురక్షితమైన వాతావరణం కల్పించడం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు . పాఠశాలల్లో మౌలిక వసతుల నిర్వహణ , పరిశుభ్రత విషయంలో ఎలాంటి అలసత్వం సహించబోమని హెచ్చరించారు . భవిష్యత్తులో ఇలాంటి నిర్లక్ష్యం పునరావృతమైతే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.పాఠశాలల నిర్వహణపై ఫిర్యాదులు అందిన వెంటనే విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు .ఈ తనిఖీల్లో ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్ , ఎంఈఓ దుగ్గిరాల జయరాజు , తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జులై 5 రోజు నిర్మల్ నుండి రామేశ్వరం ప్రత్యేక బస్సు.డి. ఎం.పండరి.

నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 16 (లోకల్ గైడ్)ఆర్టీసీ నిర్మల్ డిపో నుండి జులై 5 వ తేదీ రోజు రామేశ్వరం ప్రత్యేక సూపర్ లగ్జరి బస్సు నడుపుతున్నట్లు డిపోమేనేజర్ కే పండరి తెలిపారు.ఇదివరకే జూన్ 5 వ తేదీ రోజు రామేశ్వరం వెళ్లివచ్చింది.ప్రయాణికుల కోరిక మేరకు ఈ బస్సు పెట్టవలసి వచ్చిందని ఆయన తెలిపారు.ఈ బస్సు 5 వ తేదీ మ!! ఒంటి గంటకు నిర్మల్ నుండి బయలుదేరి కానిపాకం,అరుణాచలం, శ్రీరంగం, పలని, మధురై, రామేశ్వరం ధనుష్ కోడి, కంచి పురము బంగారు బల్లి వెండి బల్లి, శ్రీ కాళహస్తి చూయించుకొని తిరిగి జులై 11 వ తేదీ నిర్మల్ చేరుకుంటుందని డిపోమేనేజర్ తెలిపారు. 7 రోజుల ప్రయాణం ఛార్జి 8000/- రూ!! లు ఉంటుందని ఆయన తెలిపారు. ఆసక్తి కలవారు నిర్మల్ బస్టాండ్ లో గాని మీ యొక్క ఫోన్ లో గాని ముందుగా బుక్ చేసుకోవాలని ఆయన తెలిపారు.మరిన్ని వివరాలకు. 9959226003, లేదా 9440018549 లో సంప్రదించాలని ఆయన తెలిపారు.

# మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 16 : ప్రభుత్వం నిర్దేశించిన మేరకు కామన్ డైట్ మెనూను అనుసరిస్తూ విద్యార్థులకు నాణ్యతతో, పరిశుభ్రతతో కూడిన పౌష్టికాహారం అందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. డిచ్ పల్లి మండలం సుద్దపల్లి లోని సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను కలెక్టర్ మంగళవారం సందర్శించారు. సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేశారు. కిచెన్, డార్మెటరీ, డైనింగ్ హాల్ లను పరిశీలించి సదుపాయాలను గమనించారు. పుస్తకాలు, నోట్ బుక్కులు పూర్తి స్థాయిలో వచ్చాయా అని ఆరా తీశారు. బాలికల కోసం వండిన అన్నం, పప్పు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలం దృష్ట్యా పరిసరాలతో పాటు కిచెన్, డైనింగ్ హాల్ లను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. బాలికల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, తల్లిదండ్రులు, సంరక్షకులు వస్తేనే వారితో పంపాలని సూచించారు. ఎక్కువ రోజుల పాటు పాఠశాలకు హాజరు కాని విద్యార్థినుల పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, వారు ఎందుకు పాఠశాలకు రావడం లేదనే విషయాన్ని ఆరా తీయాలన్నారు. పాఠశాలలో పెండింగ్ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ పనులను తక్షణమే చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పెండింగ్ నిర్మాణాలను పూర్తి చేసి విద్యార్థులకు అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అనంతరం సెకండియర్ క్లాస్ రూమ్ కు వెళ్లి విద్యార్థినులకు పలు సబ్జెక్టులలో ప్రశ్నలు వేస్తూ, సమాధానాలు ఇచ్చిన వారికి బహుమతులు అందజేశారు. చక్కగా చదువుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ఇంచార్జి ప్రిన్సిపాల్ స్వప్న, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

వైద్యులు, సిబ్బంది సమయపాలనతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

నూతన ఆసుపత్రి అందుబాటుతో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు

వైరా పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని తనిఖీ చేసి, నూతనంగా నిర్మాణంలో ఉన్న ఏరియా హాస్పిటల్ పురోగతి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం/ వైరా, జూన్ - 16 :లోకల్ గైడ్ :ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.మంగళవారం వైరా నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. వైరా పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, లేబర్ రూమ్, ఎమర్జెన్సీ వార్డ్, ఓపి రూమ్, ల్యాబ్, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, రోగులకు అందుతున్న సేవలు, మందుల నిల్వలు, సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవల వివరాలను ఆరా తీశారు.రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, రోజువారీ కేసుల వివరాలు, ముఖ్యమైన రిజిస్టర్లు, నెలవారీ నివేదికలను, ఔషధాల లభ్యత, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి, సేవలు మరింత నాణ్యంగా అందేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తే ఎక్కువ మంది రోగులు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారని తెలిపారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, అనవసరపు సి-సెక్షన్ ఆపరేషన్ చేయవద్దని అన్నారు. వార్డ్ లో కేసు షీట్ లను పరిశీలిస్తూ రోగులకు అవసరమైన ఔషధాల లభ్యతపై ప్రత్యేకంగా విచారించి, అన్ని రకాల అవసరమైన మందులను తగిన స్థాయిలో నిల్వ ఉంచాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచి, రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అన్నారు. అంతకు ముందు వైరా మండలం కేంద్రంలో నూతనంగా రూ. 37.50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న 100 పడకల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గుర్తించిన ప్రాధాన్యత పనులు త్వరితగతిన నాణ్యత తో పూర్తి చేయాలని, జిల్లా యంత్రాంగం పనుల పూర్తిలో సమన్వయ సహకారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వం వైద్య రంగాల అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతున్నదని తెలిపారు. పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని అన్నారు.పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ ఉండకూడదని, ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఆలస్యం లేకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన వనరులు సమకూర్చుకుని, నిర్ణీత గడువులోపే పూర్తి చేయాలని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డిసిహెచ్ఎస్ డా.రాజశేఖర్ గౌడ్, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# ప్రతి సొసైటీకి యూరియా నిల్వల కేటాయింపులు రైతు వేదికల ద్వారా కూడా యూరియా పంపిణీకి ఏర్పాట్లు

ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలి కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 16 : జిల్లాలోని అన్ని సహకార సంఘాలలో యూరియా నిల్వలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఖరీఫ్ సీజన్ పంటల సాగుకు అవసరమైన మేరకు పూర్తి స్థాయిలో ఎరువుల నిల్వలు జిల్లాకు కేటాయించబడ్డాయని అన్నారు. అన్ని సొసైటీలకు ఎరువులను చేరవేస్తూ, ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా రైతులకు పారదర్శకంగా, ప్రణాళికాబద్ధంగా పంపిణీ జరిగేలా నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు. జిల్లాలో రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నందున ఎక్కడ కూడా ఎరువుల కొరత ఏర్పడకుండా రైతుల అవసరాలకు అనుగుణంగా అన్ని ప్రాంతాలకు యూరియా బస్తాలను కేటాయిస్తున్నామని వివరించారు. ఇప్పటికే ఖరీఫ్ సీజన్ కు సంబంధించి జిల్లాలో లక్షా 39 వేల మంది రైతులకు బుకింగ్ యాప్ ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా 3.78 లక్షల బస్తాల యూరియా ఎరువు పంపిణీ జరిగిందని వెల్లడించారు. ఒక్కో ఎకరానికి రెండు బస్తాల చొప్పున యూరియా పంపిణీ చేస్తున్నామని అన్నారు. 3 ఎకరాల వరకు విస్తీర్ణం కలిగిన రైతులకు రెండు విడతలలో యూరియా కేటాయించబడుతోందని, ఐదు ఎకరాల వరకు 40:30:30 నిష్పత్తిలో మూడు విడతల్లో, ఐదు ఎకరాలు పైబడి విస్తీర్ణం కలిగిన వారికి 40:20:20:20 నిష్పత్తిలో నాలుగు విడతలలో యూరియా విక్రయాలు జరిపేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు. ఆన్లైన్ యాప్ ద్వారా బుకింగ్ చేసుకున్న 24 గంటల లోపు సంబంధిత సొసైటీ లేదా డీలర్ షాప్ నుండి యూరియా కొనుగోలు చేసుకోవచ్చని సూచించారు. యూరియా ఎరువుల విషయమై రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, జిల్లాలో ఇప్పటికే ఇంకనూ 28వేల మెట్రిక్ టన్నుల స్టాక్ ఉందని కలెక్టర్ భరోసా కల్పించారు. కాగా, ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ప్రభుత్వ రాయితీలు పొందేందుకు ఫార్మర్ రిజిస్ట్రీ కీలకం కానుందని సూచించారు.

# విద్యుత్ సమస్య పై స్పందించిన సర్పంచ్ లు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 16 : భాగ్యనగర్ తండా గ్రామం లో సబ్ స్టేషన్ నుండి విద్యుత్ సరఫరాను భాగ్యనగర్ తండా గ్రామానికి చెందిన లకావత్ లక్ష్మి నిలిపివేయడం తో అక్కడి నుండి విద్యుత్ సరఫరా పొందుతున్న గ్రామాల సర్పంచ్ లు ఉమ్మడి గా స్థానిక పోలీస్ స్టేషన్ లో అక్రమంగా చొరబడి కరెంట్ నిలుపుతున్న వారి పై చట్ట రీత్యా చర్యలు తీసుకొనీ, మా గ్రామాలకు కరెంట్ సరఫరా చేయాలనీ కోరుతు పిటిషన్ ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమం లో భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హిరలాల్ , ఉసిరికాయలపల్లి సర్పంచ్ వరలక్ష్మి , పొలంపల్లి సర్పంచ్ దారావత్ హేమలత , గుట్టకింది గుంపు ఉండం రఘువులు ,అప్పాయిగూడెం సర్పంచ్ దండు ప్రవీణ్ , నాయకులు గుగులోత్ రాజు, వార్డ్ మెంబర్ వి. గాంధీ, తదితరులు పాల్గొన్నారు.

# ముడుమాల్ పాఠశాలలో భారీగా నూతన విద్యార్థుల చేరిక

స్వాగతం పలికిన ఉపాధ్యాయులు



నారాయణపేట జూన్ 16,:లోకల్ గైడ్, కృష్ణ మండలం ముడుమాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివేందుకు 2026బి2027 సంవత్సరానికి ఆరవ తరగతిలో మంగళవారం భారీ విద్యార్థులుసంఖ్యలో చేరారు. ముఖ్యంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ముడుమాల్ ప్రధానోపాధ్యా యులు దండు శేఖర్ ఆధ్వర్యంలో 40 మంది విద్యార్థులు ఆరవ తరగతి లో చేరడం జరిగింది. అదే విధంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మురార్ దొడ్డి ప్రధానోపాధ్యాయులు ఈరన్న గౌడ్ సహోపాధ్యా యులు అజయ్ ఆరుగురు విద్యార్థులను పాఠశాలలో చేర్చడం జరిగింది. నూత నంగా పాఠశాలలో చేరడానికి వచ్చిన విద్యార్థులను పాఠ శాల విద్యార్థులు చప్పట్లతో స్వాగతం పలుకుతూ ఆహ్వా నించారు. అదేవిధంగా ఉపాధ్యాయ బృందం విద్యా ర్థులకు చాక్లెట్లు అందజేస్తూ స్వాగతం తెలిపారు, అనంత రం పాఠశాలలో విద్యార్థుల ను చేర్చడానికి కృషిచేసిన దండు శేఖర్ ను,ఈరన్న గౌడ్, అజయ్ లను పాఠశాల ఉపాధ్యాయ బృందం మర్యా దపూర్వకంగా సన్మానిం చారు. అనంతరం పాఠశా లలో చేరిన ప్రతి విద్యార్థికి పుస్తకాలను,నోటుపుస్తకా లను అందజేసి విద్యార్థి జీవితంలో ఉన్నత పాఠశాల లో చదువు ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు . పాఠశాల ఉపాధ్యాయ బృం దం కురుమయ్య, జనార్దన్ రెడ్డి,శ్రీనివాస్,మాధవి,రమేష్ తిమ్మప్ప,హేమ,మీనా కుమారి, పాల్గొన్నారు.

# సంపర్క్ అభియాన్ లో అదిత్య పరాశ్రీ నీ కలిసిన నామాజీ

నారాయణపేట జూన్ 16; లోకల్ గైడ్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి ప్రభుత్వ సుపరిపాలన కు 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మెరకు బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణసంఘ,సంపర్క్ అభియాన్ రాష్ట్ర సభ్యులు సీనియర్ నాయకులు నాగురావు నామాజి సమాజంలో గల ప్రతిష్ఠిత వ్యక్తులతో సంపర్క్ కార్యక్ర మంలో భాగంగా మంగళ వారం నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం బిజ్వార్ అంబత్రయ క్షేత్రం ఆదిత్య పర శ్రీ స్వామీజీనీ కలిశారు.ఇందిరా గాంధీ దేశంలో ఎమర్జెన్సీ విధించిన సమయం లో నెలరోజుల పాటు అరెస్ట్ నింగి రెడ్డి , శేషాప్ప, భీంశప్ప, రమేష్ గార్లతో ఆప్యాయంగా కలిసి దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ వికసిత్ భారత్ సంకల్పంతో దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమ లతో అన్ని రాష్ట్రాలను సమానముగా సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అనే నినాదం తో దేశాన్నీ ముందుకు తీసుకె ళుతున్న వారి పరిపాలన గూర్చి, కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివారించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ ,బిజెపి మండల అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్ ,జిల్లా వాణిజ్య సెల్ కన్వీనర్ కృష్ణయ్య గౌడ్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు కృష్ణ,జిల్లా మీడియా కన్వీనర్ కిరణ్ ధగే,జిల్లాఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కొండను గోపాల్ , మాజీ ఎంపిటిసి ఆశపన్న ,మండల ప్రధాన కార్యదర్శులు రణవీర్, తార కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లాలో కాంట్రాక్టు ఉద్యోగాల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

2 ల్యాబ్ టెక్నీషియన్, 1 ఎస్టీఎల్ఎస్ పోస్టులకు జూన్ 19 వరకు దరఖాస్తుల స్వీకరణ



లోకల్ గైడ్,సిద్దిపేట:జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో ఖాళీగా ఉన్న రెండు ల్యాబ్ టెక్నీషియన్ (ాు) పోస్టులు, ఒక సీనియర్ ట్యూబర్క్యులోసిస్ ల్యాబొరేటరీ సూపర్వైజర్ (ాుూ) పోస్టును కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఐఏఎస్ తెలిపారు. అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు.ఆసక్తి గల అభ్యర్థులు నియామకాలకు సంబంధించిన పూర్తి వివరాలను సిద్దిపేట జిల్లా అధికారిక రిక్రూట్మెంట్ వెబ్సైట్లో పరిశీలించవచ్చని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం, సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం (×ణాజ), సిద్దిపేటలో జూన్ 17 నుంచి జూన్ 19, 2026 సాయంత్రం 5 గంటలలోపు పూర్తి చేసిన దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. సిద్దిపేట జిల్లా అధికారిక రిక్రూట్మెంట్ పోర్టల్లో నియామక ప్రకటనలు అందుబాటులో ఉన్నాయి.ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుకు ఇంటర్మీడియట్తో పాటు డిప్లొమా ఇన్ మెడికల్ లాబొరేటరీ టెక్నాలజీ (ణమీూ) లేదా సమాన అర్హత కలిగిన ప్రభుత్వ గుర్తింపు పొందిన సర్టిఫికేట్ ఉండాలి. ఎస్టీఎల్ఎస్ పోస్టుకు డిగ్రీతో పాటు డిప్లొమా ఇన్ మెడికల్ లాబొరేటరీ టెక్నాలజీ లేదా సమానమైన ప్రభుత్వ గుర్తింపు పొందిన అర్హత అవసరమని పేర్కొన్నారు.అర్హతలు కలిగిన అభ్యర్థులు నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## న్యాయవాది పై అక్రమ కేసు నిరసిస్తూ కోర్టు విధులు బహిష్కరణ



నారాయణపేట జూన్ 16:(లోకల్ గైడ్) మహబూబ్ నగర్ లో న్యాయవాది వి.నరేందర్ నాయక్ పై పోలీసులు అక్రమ కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ మంగ ళవారం నారాయణపేట బార్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో కోర్టు విధులను న్యాయవాదులు బహిష్క రించారు.ప్రభుత్వం న్యాయ వాదుల పరిరక్షణ చట్టం తీసుకువచ్చినప్పటికీ మహ బూబ్ నగర్ రూరల్ ఎస్సై న్యాయవాదిపై అక్రమ కేసు నమోదు చేయడం చట్టాన్ని ఉల్లంఘించడమే నని పేర్కొ న్నారు.అక్రమ కేసు ఎత్తివే యాలని డిమాండ్ చేస్తూ కోర్టు విధులను న్యాయవా దులు బహిష్కరించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు దామో దర్ గౌడ్, ఉపాధ్యక్షుడు నందు నామాజీ, ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, సీని యర్,జూనియర్ న్యాయ వాదులు పాల్గొన్నారు.

## ఇష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించాలి

### చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసిన కలెక్టర్.



నారాయణపేట జూన్ 16:(లోకల్ గైడ్)విద్యార్థులు ఇష్టపడి చదివి జీవిత లక్ష్యాన్ని సాధించా లని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నారాయణపేట మండలం లోని జాజాపూర్ జెడ్పీ ఉన్న త పాఠశాలను సందర్శించా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూనూతన విద్యా సంవత్సరం ప్రారంభంలో ముందుగా జాజాపూర్ పాఠశాలకు వచ్చానని, ఈ పాఠశాల వచ్చే సంవత్సరం పదో తరగతి లో వందశాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలవాల న్నారు. ఈ జిల్లా నుంచి గతంలో బాసర ట్రిపుల్ ఐ టి కి ఎంపిక అయ్యారని ఆమె గుర్తు చేశారు. జాజాపూర్ పాఠశాల నుంచి కూడా ట్రిపుల్ ఐ టి కి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. తరగతి గదిలో ఉపాధ్యా యులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని, ఇష్టంతో చదవాలన్నారు. బట్టి పట్టే విధానానికి స్వస్తి పలకా లన్నారు. లెక్కలను సులు వుగా ఎలా చేయాలో విద్యా ర్థులకు ఆమె ప్రాక్టికల్ గా చేసి చూపించారు. విద్యార్థు లకు పదో తరగతే పునాది లాంటిది అన్నారు. రాబోయే పదేళ్ల లో మీరు ఎలా ఉండా లో నోట్ బుక్ లో రాసుకుని, రోజూ దానిని చూస్తూ, అందుకు తగిన ప్రణాళిక ప్రకారం సాధన చేయాలని సలహా ఇచ్చారు. పదో తర గతిలో అబ్బాయిల కంటే అమ్మాయిలే ఎక్కువగా ఉండటం సంతోషంగా ఉందన్నారు. అమ్మాయిలకు ఆర్థిక స్వాతంత్రం కావాలన్నారు. వచ్చే సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో టాపర్ గా నిలిచిన వారికి తన తరపున ప్రత్యేక బహుమతి ఇస్తానని కలెక్టర్ ప్రకటించారు. వచ్చే సంవ త్సరం టాపర్ ను తప్పని సరిగా తన వద్దకు తీసుకు రావాలని హెచ్ ఎం కు సూచించారు. విద్యార్థులకు పాఠ్య, రాత పుస్తకాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠ శాల ప్రయోగ శాల, గ్రంథాల యాన్ని కలెక్టర్ పరిశీలిం చారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించిన కలెక్టర్ జాజాపూర్ అంగన్ వాడిలో పూర్వ ప్రాథమిక విద్యను పూర్తి చేసుకుని స్థానిక ప్రభు త్వ ప్రాథమిక పాఠశాలలలో చేరిన (అంగన్ వాడీ) చిన్నారులకు జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక అక్షరా భ్యాసం చేయించారు. అంత కు ముందు సరస్వతీ మాత చిత్రపటానికి ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజు, మండల విద్యా శాఖ అధి కారి బాలాజీ, ఆయా పాఠశా లల హెచ్ ఎం లు, ఉపాధ్యా యులు, అంగన్ వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## దామరగిద్ద పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ వినీత్




నారాయణపేట జూన్ 16:(లోకల్ గైడ్)నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మంగళవారం దామరగిద్ద పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డుల నిర్వహణ, కేసుల దర్యాప్తు పురోగతిని దామ రగిద్ద ఎస్ఐ నరేష్ ను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ప్రజలకు అందుతు న్న సేవలపై ఆరా తీశారు. బాధితులకు ప్రజలకు వేగ వంతమైన పోలీస్ సేవలు అందించాలని ఏవైనా సంఘ టనలపై సమాచారం అందు కున్న వెంటనే బాధితుల ఇళ్లకు వెళ్లి ఫిర్యాదులు స్వీకరించి ఆన్ సైట్ ఎఫ్ ఐ ఆర్ కేసులు నమోదు చేయాలని ఎస్పీ సూచించా రు. అర్ధరాత్రి వేళ గ్రామాలలో రాత్రి వేళల్లో దొంగతనాలు జరుగకుండా నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని తెలిపారు. వివిధ సమస్యల పై ఫిర్యాదులు చేయడానికి వచ్చిన బాధితులతో సమర స్యంగా మాట్లాడి వారి సమ స్యలు అడిగి తెలుసుకొని సమస్యలపై సిబ్బంది వేగం గా స్పందించాలని ఆదేశించా రు.పోలీసు సిబంది క్రమ శిక్షణ సమయ పాలన పాటించాలని అన్నారు. డయల్ 100 ఫిర్యాదులపై అత్యంత వేగంగా స్పందిం చాలని సూచించారు. స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యక లాపాలు, అక్రమ రవాణాను కఠినంగా నిరోధించాలని ఆదేశించారు. ప్రధాన రహదా రిపై భద్రతను మరింత కట్టు దిట్టం చేయాలని సూచించా రు. రోడ్డు ప్రమాదాల నివార ణ, సైబర్ నేరాలు, గంజాయి నిర్మూలనపై ప్రజల్లో నిరంత రం అవగాహన కల్పించాలని ఎస్పీ పేర్కొన్నారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరిస్తూ వాటి ఏర్పాటుకు ప్రజలను ప్రోత్సహించాలని తెలిపారు. రాత్రి సమయం లో విధుల్లో ఉండే సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ, పరిస్థి తులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ప్రజలకు పూర్తిస్థాయిలో భద్రత, రక్షణ కల్పించాలని ఆదేశించారు.విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా, ప్రభుత్వ బాధ్యతాయుతంగా వ్యవ హరించి ప్రజలకు చేరువలో ఉంటూ మెరుగైన పోలీసింగ్ అందించాలని తెలిపారు.

## బాధలో బాసటగా.. కంది మౌనా శ్రీనివాస రెడ్డి పరామర్శ



ఆదిలాబాద్ జూన్ 16 ( లోకల్ గైడ్) : ఆప్తులను కోల్పోయి పుట్టెడు దుఖంలో ఉన్నవారి చెంతకు వెళ్లి కుటుంబాలకు ధైర్యాన్ని ఇస్తారు ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి సతీమణి కంది మౌనా శ్రీనివాస రెడ్డి. ఇటీవల గుండె పోటుతో మృతి చెందిన ఆదిలాబాద్ పట్టణంలోని తిర్పెల్లి కాలనీకి చెందిన దేశెట్టి రవి నివాసాన్నిమంగళవారం ఆమె మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూషతో కలిసి సందర్శించారు.అతని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వారి వెంట ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీష్, దేరా కృష్ణా రెడ్డి తదితరులున్నారు..

## నూతన జిల్లా యువజన, క్రీడల అధికారిగా



ఏ.దయానంద్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం ఆవరణలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ శుభాకాంక్షలు తెలుపుతూ, శాఖ కార్యకలాపాలను పారదర్శకతతో, సమర్థవంతంగా విధులను నిర్వహించాలని సూచించారు.

## ఆదిలాబాద్‌కు ఎయిర్‌పోర్ట్ కల సాకారం దిశగా అడుగులు
## భూసేకరణ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేస్తాం: జిల్లా కలెక్టర్ రాజర్షి షా





అదిలాబాద్ జూన్ 16 (లోకల్ గైడ్)డిఫెన్స్‌కు 1,500 ఎకరాలు.. రన్‌వే విస్తరణకు మరో 80 ఎకరాలు ఎంపీ, ఎమ్మెల్యే, ఎయిర్‌ఫోర్స్ ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష ఆదిలాబాద్ జాయింట్ యూజర్ (డిఫెన్స్-సివిల్) ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో చేపడతామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల శంకర్, బెంగళూరుకు చెందిన ఎయిర్‌ఫోర్స్ ఉన్నతాధికారులు, రాష్ట్ర సివిల్ ఏవియేషన్ డైరెక్టర్ భరత్ రెడ్డితో కలిసి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.సమావేశానికి ముందు అధికారులు, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా క్షేత్రస్థాయి పరిశీలన, మైక్రో లెవెల్ సర్వే నిర్వహించి, రన్‌వే విస్తరణతో పాటు సాంకేతిక అంశాలపై చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు విమానాశ్రయ ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ చర్యలను వేగవంతం చేశామన్నారు. ఇప్పటికే 700 ఎకరాల భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి మంజూరు చేసిందని, అదనంగా డిఫెన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (ఎయిర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్) కోసం 1,500 ఎకరాలు, సివిల్ ఏవియేషన్ రన్‌వే విస్తరణ కోసం మరో 80 ఎకరాలను కేటాయించేందుకు ప్రాథమిక ఆమోదం లభించిందని వివరించారు.జియో కోఆర్డినేట్ల ఆధారంగా భూసేకరణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తామని స్పష్టం చేసిన కలెక్టర్, సీఎంఓ కార్యాలయం, ప్రజాప్రతినిధుల సూచనల మేరకు త్వరితగతిన భూసేకరణ పూర్తి చేసి రక్షణ శాఖ, ఎయిర్‌పోర్ట్ అథారిటీకి భూములను అప్పగిస్తామని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాకు సివిల్ ఏవియేషన్‌తో పాటు డిఫెన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రావడం ప్రజలకు ఒక చారిత్రాత్మక అవకాశమని పేర్కొన్నారు.

### ఢిల్లీ స్థాయిలో ఇప్పటికే చర్చలు:

ఎంపీ గోడం నగేష్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి సంబంధించిన లొకేషన్ల పరిశీలన విజయవంతంగా పూర్తయిందని ఎంపీ గోడం నగేష్ తెలిపారు. గత మార్చిలో ఢిల్లీలో కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడు, కిషన్ రెడ్డిలతో ఈ ప్రాజెక్టుపై సుదీర్ఘంగా చర్చించామని, మే 15న కేంద్ర ఉన్నతస్థాయి బృందం క్షేత్రస్థాయి పరిశీలన కూడా నిర్వహించిందని గుర్తుచేశారు. రక్షణ శాఖ కోరిన 1,500 ఎకరాల భూమి సేకరణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణ సమన్వయంతో పనిచేస్తున్నాయని చెప్పారు. జిల్లా అధికారులతో కలిసి మ్యాప్‌ల ఆధారంగా మైక్రో లెవెల్ సమీక్ష నిర్వహించామని, ప్రాజెక్టు వేగవంతానికి నేటి సమావేశం కీలక ముందడుగు అని పేర్కొన్నారు.దశాబ్దాల కల నెరవేరబోతోంది: ఎమ్మెల్యే పాయల శంకర్ జాయింట్ యూజర్ ఎయిర్‌పోర్ట్ భూసేకరణపై నేటి సమావేశంతో స్పష్టత వచ్చిందని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. విమానాశ్రయ నిర్మాణానికి మొత్తం 1,840 ఎకరాలు అవసరమవుతాయని, ఇందులో 1,500 ఎకరాలను రక్షణ శాఖకు అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసిందని తెలిపారు. ఇప్పటికే 360 ఎకరాలు రక్షణ శాఖ పరిధిలో ఉండగా, రన్‌వే విస్తరణ కోసం మరో 80 ఎకరాలను సేకరించాల్సి ఉందన్నారు.గతంలో జారీ చేసిన 700 ఎకరాల జీవో ప్రకారం పనులు ప్రారంభమయ్యాయని, మిగిలిన 800 ఎకరాల అనుమతుల ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని చెప్పారు. తదుపరి విధానపరమైన నిర్ణయాల కోసం త్వరలో ఎంపీ నేతృత్వంలో ఢిల్లీలో ఉమ్మడి సమావేశం జరగనుందని, ఇందులో రాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, రాజ్‌నాథ్ సింగ్‌లతో చర్చలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుతో ఆదిలాబాద్ ప్రజల దశాబ్దాల కల నెరవేరబోతోందని, జిల్లా అభివృద్ధికి కొత్త ద్వారాలు తెరుచుకోనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారుఈ సమావేశం, క్షేత్రస్థాయి పరిశీలనలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రు, ఎస్. రాజేశ్వర్, ఎయిర్‌ఫోర్స్ ఉన్నతాధికారులు జేపీ సబర్వాల్, ఎస్.జి. హెగ్డే, ఎస్.కె. రెడ్డి, ఆర్డీఓ జగదీశ్వర్, ల్యాండ్ సర్వే ఏడీ ప్రభాకర్, తహశీల్దార్లు శ్రీనివాస్, గోవింద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీసీఐ పునఃప్రారంభంపై ఎంపీ, ఎమ్మెల్యేలు స్పందించాలి

### మాజీ మంత్రి జోగు రామన్న



అదిలాబాద్ జూన్ 16 (లోకల్ గైడ్)ఆదిలాబాద్ జిల్లాలో సీసీఐ సిమెంట్ పరిశ్రమ పునఃప్రారంభం కోసం సీసీఐ సాధన కమిటీ అనేక సందర్భాల్లో కేంద్ర, రాష్ట్ర ఎప్రభుత్వాలకు విజ్ఞప్తులు చేసినప్పటికీ ఇప్పటికీ స్పష్టమైన చర్యలు కనిపించడం లేదని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు.మంగళవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీసీఐ పునఃప్రారంభ విషయంలో చూపిస్తున్న నిర్లక్ష్యానికి నిరసనగా సీసీఐ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ పట్టణంలో "హలో యువత చలో సీసీఐ పరిశ్రమ" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. నల్లజెండాలతో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి సీసీఐ పరిశ్రమ వరకు యువత, నాయకులు భారీగా పాల్గొని ర్యాలీ నిర్వహించారు.అనంతరం సీసీఐ పరిశ్రమ ప్రధాన గేటు వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. పోలీసుల ఎస్కార్ట్ మధ్య ఈ కార్యక్రమం కొనసాగింది. పరిశ్రమలో స్క్రాప్‌గా మార్చిన ప్రాంతాలను మాజీ మంత్రి జోగు రామన్న, సీసీఐ సాధన కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కళ్లముందే యువత ఆశలు చెదిరిపోతుంటే అండగా నిలవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వలాభాల కోసం పరిశ్రమను తుక్కుగా మారుస్తున్నాయని విమర్శించారు.ఆదిలాబాద్ జిల్లా పరిశ్రమలు లేని వెనుకబడిన జిల్లాగా ఉందని, సీసీఐ పరిశ్రమ పునఃప్రారంభమైతే వేలాది మంది యువతీ యువకులకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. కేంద్ర నాయకులు బహిరంగ సభల్లో ఇచ్చిన హామీలపై స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు ఎందుకు మౌనం వహిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.స్క్రాప్ టెండర్ల వ్యవహారంపై తాము ప్రశ్నించినప్పటికీ ఎంపీ, ఎమ్మెల్యేలు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. భూ నిర్వాసితులు తమ భూములు కోల్పోయి ఇబ్బందులు పడుతుండగా, వందేళ్లకు సరిపడా ముడి సరుకు ఉన్నప్పటికీ పరిశ్రమ పునఃప్రారంభానికి ఒత్తిడి తేవడంలో ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని విమర్శించారు.సీసీఐ అమ్మకాన్ని ప్రోత్సహించడం ద్వారా యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టడం తగదన్నారు. రానున్న రోజుల్లో ఆదిలాబాద్ ప్రజలు దీనిపై గట్టి తీర్పు ఇస్తారని హెచ్చరించారు. సీసీఐ సాధన కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉద్యమానికి బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతుగా ఉంటుందని స్పష్టం చేశారు.గతంలో కూడా ఎంపీ, ఎమ్మెల్యేల ఇళ్ల ముట్టడి కార్యక్రమాలు చేపట్టినట్లు గుర్తు చేశారు. సాధన కమిటీ సభ్యులతో కలిసి కేంద్ర మంత్రులను కలవడం, ఢిల్లీలో చర్చలు జరపడం ద్వారా సీసీఐ పునఃప్రారంభం కోసం ప్రయత్నాలు కొనసాగిస్తామని తెలిపారు.గతంలో పరిశ్రమల శాఖ మంత్రి కే.టి. రామారావు ఆధ్వర్యంలో సీసీఐ పునఃప్రారంభానికి చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. కేంద్రం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రజల పక్షాన నిలవాలని కోరారు.సీసీఐ పరిశ్రమ అమ్మకం, స్క్రాప్ టెండర్ల పేరుతో జరుగుతున్న కుట్రలను సీసీఐ సాధన కమిటీతో కలిసి అడ్డుకుంటామని మాజీ మంత్రి జోగు రామన్న హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దర్శనాల మల్లేష్ సాధన కమిటీ కన్వీనర్, విజ్జగిరి నారాయణ కో - కన్వీనర్, --- కొండ రమేష్, బొల్లు ఈశ్వర్, నంది రామయ్య, గోడం గణేష్, వెంకట నారాయణ, అరుణ్ కుమార్, మునిగెల నర్సింగ్, లంక రాఘవులు, లోకారి పోశెట్టి, బండి దత్తాత్రి, జగన్ సింగ్ భూ నిర్వాసితులు కస్తాల అరుణ్, కస్తాల ప్రేమల, ఉగ్గే విట్టల్, నాయకులు పట్టణ అధ్యక్షులు అజయ్, మాజీ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, మెట్టు ప్రహ్లాద్, గంద్రత్ రమేష్,దాసరి రమేష్, వెనగంటి ప్రకాష్,కొండ గణేష్ దమ్మపాల్, అన్నల వసంత్, పండ్ల శ్రీను, బట్టు సతీష్, తదితరులు పాల్గొన్నారు.




## అప్పక్ పల్లి -కోటకొండ మిగిలిన రోడ్డు కోసం పూర్తిచేయాలని మాస్ లైన్ పార్టీ మహా ధర్నా




నారాయణపేట జూన్ 16:లోకల్ గైడ్, నారాయణపేట మండలం అప్పక్ పల్లి -కోటకొండ -కోయిలకొండ మధ్యన అసంపూర్తిగా మిగిలిన రోడ్డును వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో నారాయ ణపేట జిల్లా కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం మహా ధర్నా నిర్వహించారు. ఈ ప్రారంభ మహాధర్నకు కు మాస్ లైన్ పార్టీ డివిజన్ నాయకులు బాలకృష్ణ అధ్యక్షత వహించ గా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.హన్మేష్ బి . రాము జిల్లా కార్యదర్శి, కాలేశ్వర్ సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మాట్లాడుతూ ఈ రోడ్డును పూర్తి చేయడంలో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి అన్నారు ఐదు సంవత్సరాల క్రితం ప్రారంభించిన రోడ్డు ప్రభుత్వం మారిపోయి కొత్త ప్రభుత్వం వచ్చినా కూడా పూర్తి చేయడంలో చిత్తశుద్ధి చూపడం లేదు అన్నారు. అందుకు స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు జవాబు చెప్పాల్సిన అవసరం ఉంది అన్నారు. రోడ్డు అసంపూర్తిగా మిగిలిపోవడం వల్ల ఈ ప్రాంత విద్యార్థులకు చదువులు కొనసాగించడం ఇబ్బందిగా ఉంది అన్నారు ఇక్కడ నుంచి మహబూబ్న గర్, నారాయణ పేట్ వెళ్లే వ్యాపారస్తులైన, విద్యార్థు లైన వేరే ఉపాధి వెతుక్కునే యువకులైన ఉద్యోగస్తుల కైన చాలా ఇబ్బందిగా మారింది అన్నారు ఆర్టీసీ వాళ్లు బస్సు నడపాలి అంటే ఈ ప్రాంతం నుండి వచ్చే ఆదాయం కంటే బస్సు రిపేర్ కి ఎక్కువ ఖర్చు అవుతున్న ది అందుకే బస్సులు నడప డం లేదని అంటున్నారు. ఏ ప్రాంతమైన అభివృద్ధి చెందా లంటే ఆ ప్రాంతంలో రవాణా సౌకర్యాలు నీళ్లు ముఖ్యమై నవి కానీ ఇవి కల్పించడంలో గత ప్రభుత్వాలు నేటి ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా ఉంటున్నాయి అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని పార్టీలు రోడ్డు పూర్తి చేస్తామ ని హామీలు ఇచ్చాయి హామీలు ఇచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్నా కూడా వాటిని పూర్తి చేయ డంలో చిత్తశుద్ధి చూపడం లేదు అన్నారు . ఇప్పటికైనా ఈ ప్రాంతంపై చిత్తశుద్ధి ఉంటే స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అయినా లేదా కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ఎంపీడీకే అరుణ అయినా ఈ రోడ్డుని పూర్తి చేసే అవకాశం ఉన్నది కానీ వాళ్లు నిర్లక్ష్యంగా ఉంటూ ప్రజలపై రాజకీయాలు చేస్తున్నారు అన్నారు. అప్పకుపల్లి, కోటకొండ, కోయిలకొండ పెండింగ్ రోడ్డును వెంటనే పూర్తి చేసి ప్రాంత అభివృద్ధికి తోడ్పడా లని కోరుతున్నామన్నారు. లేనిచో ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వ హిస్తామనిహెచ్చరించారు. ఈ మహా ధర్నాలో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కె కాశీనాథ్,బి. యాదగిరి, జయలక్ష్మి,నర్సింలు,సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బలరాం, కాశప్ప, గోవిందు, నరహరి, టిడిపి నాయకులు రాములు యాదవ్ , తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు మడివాల కృష్ణ , అబ్దుల్ ఖాదర్ ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు హాజరై సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ మాట్లాడారు . అంబాదాస్ కార్మిక సంఘం జిల్లా నాయకులు, కోటకొండా మాజీ ఎంపీటీసీ లు సునీత, సుజాత అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు, మాస్ లైన్ పార్టీ డివిజన్ నాయకులు హాజీ, ఎదిరింటి నర్సింలు, ప్రతాప్, వెంకట్రాములు, అంజి, బాలకృష్ణ, ప్రశాంత్, నారాయణ, నారాయణపేట టౌన్ కార్యదర్శి కెంచి నారాయణ, ఎంఎల్ పార్టీ టౌన్ సాదిక్, సలీం, పృథ్వీరాజ్, మహబూబ్, తకి, వార్డ్ మెంబర్లు రఫీ, దస్తమ్మ, లక్ష్మి, ఎంఎల్ పార్టీ మండల నాయకులు నీలి దామోదర్, ఫీర్ మైనుద్దీన్, ఎదురింటి రాములు,అబ్దుల్, సాయిలు, అభంగపూర్ రాము,సిపిఎం మజర్, వెంకటేష్ పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు, తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రైవేట్ వద్దు.. అంగన్‌వాడి ముద్దు'.. చిన్నారుల భవిష్యత్తుకు అంగన్‌వాడిలే బలమైన పునాది

సిడిపిఓ శాంతి రేఖ



ఆమనగల్లు, జూన్ 16 (లోకల్ గైడ్):ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'అమ్మ మాట – అంగన్‌వాడి బాట' కార్యక్రమంలో భాగంగా ఆమనగల్లు 10వ అంగన్‌వాడి కేంద్రంలో మంగళవారం అక్షరాభ్యాస కార్యక్రమంతో పాటు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అంగన్‌వాడి సీడీపీఓ శాంతిరేఖ మాట్లాడుతూ, మూడు నుంచి ఆరు సంవత్సరాల మధ్య వయస్సు గల చిన్నారులను తప్పనిసరిగా అంగన్‌వాడి కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. చిన్నారుల మానసిక, శారీరక, సామాజిక వికాసానికి అంగన్‌వాడి కేంద్రాలు బలమైన పునాది వేస్తాయని ఆమె తెలిపారు. ప్రభుత్వం అంగన్‌వాడి కేంద్రాల ద్వారా నాణ్యమైన ప్రీ–స్కూల్ విద్యతో పాటు పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణ, ఆటల ఆధారిత బోధనను అందిస్తోందని వివరించారు. చిన్న వయస్సులోనే పిల్లల్లో నేర్చుకునే ఆసక్తి, క్రమశిక్షణ, సామాజిక విలువలు పెంపొందించేందుకు అంగన్‌వాడి విద్య ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. 'ప్రైవేట్ వద్దు.. అంగన్‌వాడి ముద్దు' అనే నినాదంతో నిర్వహించిన ర్యాలీ ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించారు. అంగన్‌వాడి కేంద్రాల్లో అందుతున్న సేవలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సీడీపీఓ శాంతిరేఖ పిలుపునిచ్చారు. అనంతరం చిన్నారులతో కలిసి అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించి వారికి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అనిత, అంగన్‌వాడి టీచర్ నజీమా, ఆయమ్మ యాదమ్మ, చిన్నారుల తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొన్నారు.

## చీపునుంతలలో ఉచిత వైద్య శిబిరం నేడు గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి :

### సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ ఆశన్న



ఆమనగల్లు, జూన్ 16 (లోకల్ గైడ్):వానాకాలం ప్రారంభమయ్యే సమయంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న నేపథ్యంలో గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చీపునుంతల గ్రామ సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ ఆశన్న తెలిపారు. కామినేని హాస్పిటల్, ఎల్‌బీ నగర్ వారి సహకారంతో బుధవారం (జూన్ 17) చీపునుంతల గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ శిబిరంలో జ్వరం, జలుబు, రక్తపోటు (బీపీ), మధుమేహం (షుగర్)తో పాటు కంటి సంబంధిత వ్యాధులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే జ్వరం, జలుబు, శారీరక బలహీనత, సాధారణ నొప్పులకు సంబంధించిన మందులను కూడా ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఆమె కోరారు. వైద్య శిబిరానికి హాజరయ్యే వారు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డును వెంట తీసుకురావాలని సూచించారు. అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ ఆశన్న విజ్ఞప్తి చేశారు.

## పేద విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది.. ఉప్పల ఆశ్రయ పాఠశాల ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం




ఆమనగల్లు, జూన్ 16 (లోకల్ గైడ్):విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రేమ, సంరక్షణ, విలువలతో కూడిన విద్యను అందించాలనే సంకల్పంతో నిర్మించిన ఉప్పల ఆశ్రయ పాఠశాల (బాలికల కోసం) ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైంది. సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి, మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్, ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో ఈ ఆశ్రమ పాఠశాలను నిర్మించారు. "ఒక చిన్నారి జీవితంలో వెలుగు నింపుదాం... ఒక భవిష్యత్తుకు కొత్త దారి చూపుదాం..." అనే సందేశంతో ఏర్పాటు చేసిన ఈ



పాఠశాల పేద, అనాథ మరియు అభాగ్య బాలికల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. విద్యతో పాటు సంస్కారం, స్వీయ క్రమశిక్షణ, భద్రమైన వసతి, ప్రేమతో కూడిన కుటుంబ వాతావరణాన్ని అందిస్తూ బాలికల సమగ్ర అభివృద్ధికి ఈ పాఠశాల కృషి చేయనుంది. ఈ ఆశ్రమ పాఠశాలలో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఉచిత విద్య, ఇంగ్లీష్ మీడియం బోధన, ఉచిత వసతి సౌకర్యం, ప్రేమతో కూడిన సంరక్షణ మరియు విలువలతో కూడిన విద్యా విధానం అందుబాటులో ఉండనున్నాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం 2026 జూలై 18న ఉదయం 11:30 గంటలకు రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని కల్వకుర్తి చౌరస్తా లో జరగనుంది. ఈ కార్యక్రమానికి విద్యావేత్తలు, దాతలు, సామాజిక సేవకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఆశీర్వదించాలని నిర్వాహకులు కోరారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ, "ప్రేమ, సంరక్షణ, గౌరవం కలిసిన వాతావరణంలో ప్రతి బాలిక ఎదగాలన్నదే మా లక్ష్యం. ఆర్థిక ఇబ్బందులు కారణంగా ఏ ఒక్క చిన్నారి చదువుకు దూరం కాకూడదు. సమాజ సహకారంతో ఈ సేవా కార్యక్రమాన్ని మరింత విస్తరిస్తాం" అని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్యా అవకాశాలు పెరుగుతున్న ఈ తరుణంలో ఉప్పల ఆశ్రయ పాఠశాల ఆ ప్రాంత బాలికల భవిష్యత్తుకు కొత్త ఆశాకిరణంగా మారనుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ




' లోకల్ గైడ్' ఖమ్మం' శ్రీమతి పి.దేవి మానస గారు బ్యాంకర్లు చిట్ఫండ్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ శ్రీ జి రాజగోపాల్ గారు మాట్లాడుతూ జూన్ 20న జాతీయ లోక్ ఆదాలత్ నిర్వహించనున్నట్లు రాజీ చేసుకోవాలనుకునే వారు దీన్ని సద్వినియోగం చేసుకొని కోర్టు కేసుల నుంచి ఉపశమనం పొందాలని సూచించారు అదేవిధంగా రాబోయే జాతీయ లోకా ఆదాలత్ ను అందరూ ఉపయోగించుకోవాలని ఎక్కువ సంఖ్యల రాజీ పడాలని" రాజియే రాజ మార్గమని" అన్నారు. లోక్ ఆదాలత్ లో రాజీ పరుచుకునే వారు అప్పిలు అనగా పై కోర్టులకు వెళ్లే అవసరం ఉండదని అన్నారు. ఖమ్మం కోర్టులో 2,733 చీ×ూాష్ కేసులు మరియు 1118 ఇన్సూరెన్స్ కేసులు పెండింగ్ లో ఉన్నాయని వీటన్నింటిని రాజీపరిచేలా పరిష్కరించాలని అన్నారు. ఈ సమావేశంలో బార్ ప్రెసిడెంట్ వై. రమేష్ బార్ కౌన్సిల్ మెంబర్ ఎమ్. శ్రీనివాస్ మరియు ఇతర చిట్ఫండ్ కంపెనీలు ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు

## సిద్దిపేట జిల్లాలో కాంట్రాక్టు ఉద్యోగాల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

2 ల్యాబ్ టెక్నీషియన్, 1 ఎస్టీఎల్ఎస్ పోస్టులకు జూన్ 19 వరకు దరఖాస్తుల స్వీకరణ



లోకల్ గైడ్ సిద్దిపేట:జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో ఖాళీగా ఉన్న రెండు ల్యాబ్ టెక్నీషియన్ (ూ) పోస్టులు, ఒక సీనియర్ ట్యూబర్క్యులోసిస్ ల్యాబొరేటరీ సూపర్వైజర్ (ూూ) పోస్టును కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఐఏఎస్ తెలిపారు. అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. ఆసక్తి గల అభ్యర్థులు నియామకాలకు సంబంధించిన పూర్తి వివరాలను సిద్దిపేట జిల్లా అధికారిక రిక్రూట్‌మెంట్ వెబ్‌సైట్‌లో పరిశీలించవచ్చని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం, సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం (×ఱూజ), సిద్దిపేటలో జూన్ 17 నుంచి జూన్ 19, 2026 సాయంత్రం 5 గంటలలోపు పూర్తి చేసిన దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. సిద్దిపేట జిల్లా అధికారిక రిక్రూట్‌మెంట్ పోర్టల్‌లో నియామక ప్రకటనలు అందుబాటులో ఉన్నాయి. ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుకు ఇంటర్మీడియట్‌తో పాటు డిప్లొమా ఇన్ మెడికల్ లాబొరేటరీ టెక్నాలజీ (ఐమీూ) లేదా సమాన అర్హత కలిగిన ప్రభుత్వ గుర్తింపు పొందిన సర్టిఫికేట్ ఉండాలి. ఎస్టీఎల్ఎస్ పోస్టుకు డిగ్రీతో పాటు డిప్లొమా ఇన్ మెడికల్ లాబొరేటరీ టెక్నాలజీ లేదా సమానమైన ప్రభుత్వ గుర్తింపు పొందిన అర్హత అవసరమని పేర్కొన్నారు. అర్హతలు కలిగిన అభ్యర్థులు నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ జన్మదిన వేడుకలు. విద్యార్థులకు పుస్తకాలు, పలకాల పంపిణీ.



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఖానాపూర్ జూన్ – 16 (లోకల్ గైడ్ ): ఖానాపూర్ నియోజకవర్గం శాసనసభ్యులు, నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని, నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖానాపూర్ మండలం సుర్జాపూర్ గ్రామంలోని ప్రైమరీ స్కూల్, అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన పాఠ్య సామగ్రిని అందజేశారు. కాంగ్రెస్ పార్టీ యువజన మండల వైస్ ప్రెసిడెంట్ సోన్న మహేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. జన్మదిన వేడుకల్లో భాగంగా విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడాలనే ఉద్దేశంతో పాఠశాల పిల్లలకు పుస్తకాలు, పలకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామడ శ్రీనివాస్, బిక్కి శ్రవణ్, వార్డు సభ్యులు గుర్క రాజు, ఉలవకని రమేష్, సుద్దాల వెంకట్రాములు, బిక్కి శంకర్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయన ఆశయాలకు అనుగుణంగా ఇలాంటి సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు.

## ఫాస్ట్ ఫుడ్ - రెస్టారెంట్ లల్లో తనిఖీలు



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 16: నిజామాబాదు జిల్లా బోధన్ పట్టణంలోని వివిధ ఫాస్ట్ ఫుడ్ కేంద్రాలు మరియు రెస్టారెంట్లలో ఆహార భద్రతాధికారిణి నవిత మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా పరిశుభ్రత మరియు ఆహార భద్రతా ప్రమాణాలకు సంబంధించిన పలు



లోపాలు గుర్తించారు . కొన్ని సంస్థల్లో సింథటిక్ ఆహార రంగులు మరియు టేస్టింగ్ సాల్ట్ (ఎంఎస్‌జీ) వినియోగం ఉన్నట్లు గుర్తించబడింది. అదేవిధంగా, రిఫ్రిజిరేటర్లలో నిల్వ ఉంచిన మిగిలిపోయిన ఆహార పదార్థాలు కూడా గుర్తించారు . సంబంధిత ఆహార వ్యాపార నిర్వాహకులకు మెరుగుదల నోటీసులు జారీ చేయబడతాయని తెలిపారు . ఆహార భద్రత, ప్రమాణాల చట్టం 2006 నియమాలు–నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు తగిన జరిమానాలు విధించబడతాయని వెల్లడించారు .అన్ని ఆహార వ్యాపార నిర్వాహకులు ఆహార భద్రతా నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ, నిర్దేశిత పరిశుభ్రత మరియు పారిశుద్ధ్య ప్రమాణాలను నిర్వహించాలని సూచించారు

## క్లిష్టమైన బైపాస్ సర్జరీ నిర్వహించి పాలమూరు వాసి ప్రాణాలను కాపాడిన మలక్ పేట యశోద ఆసుపత్రి వైద్యులు

- చికిత్స వివరాలను మీడియాకు వెల్లడించిన వాస్కులర్ సర్జన్ డాక్టర్ వెంగల్ రెడ్డి




మహబూబ్ నగర్ జూన్ 16 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)అత్యంత క్లిష్టమైన బైపాస్ సర్జరీ నిర్వహించి పాలమూరు వాసి ప్రాణాలను హైదరాబాద్ మలక్ పేట యశోద ఆసుపత్రి వైద్యులు కాపాడారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. చికిత్స తాలూకు వివరాలను ప్రముఖ గుండె చికిత్స నిపుణులు డాక్టర్ వెంగల్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. మహబూబ్ నగర్ జిల్లా ముందారి తండాకు చెందిన 53 ఏళ్ల ముదావత్ రాజు నాయక్ అనే రోగికి మలక్పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో విజయవంతంగా చికిత్స అందించామన్నారు. తీవ్రమైన ఛాతినొప్పి, చెమటలు పట్టడం,తల తిరగడం వంటి లక్షణాలతో ఆసుపత్రికి వచ్చిన ఈ రోగికి పరీక్షలు నిర్వహించగా కరోనరీ ఆర్టరీ డిసీజ్, అక్యూట్ కొరోనరీ సిండ్రోమ్, యాంటీరియర్ వాల్ మయోకార్డియల్ ఇన్ఫార్క్ (ూఔవీ×), తీవ్రమైన లెఫ్ట్ వెంట్రిక్యులర్ సిస్టోలిక్ డిస్ఫంక్షన్, ట్రిపుల్ వెసెల్ డిసీజ్, మధుమేహం, రక్తపోటు ఉన్నట్లు వైద్యులు గుర్తించామన్నారు. రోగి పరిస్థితి క్లిష్టంగా ఉండటంతో అత్యవసర బైపాస్ శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించామన్నారు. ఈ అత్యంత అరుదైన, క్లిష్టమైన హై–రిస్క్ బీటింగ్ హార్ట్ బైపాస్ శస్త్రచికిత్స విజయవంతం కావడం యశోదా ఆసుపత్రుల ఆధునిక కార్డియాక్ సైన్సెస్ విభాగం నైపుణ్యానికి నిదర్శనమని యాజమాన్యం పేర్కొంది. తెలంగాణాలో అత్యాధునిక గుండె చికిత్సలకు యశోదా ఆసుపత్రులు విశ్వసనీయ కేంద్రంగా నిలిచాయని తెలిపారు. ప్రపంచ స్థాయి కార్డియాక్ ఆపరేషన్ థియేటర్లు, ప్రత్యేక కార్డియాక్ ఐసీయూలు,అత్యాధునిక నిర్ధారణ సదుపాయాలు, అనుభవజ్ఞులైన నిపుణుల బృందం కారణంగానే ఇలాంటి అత్యంత క్లిష్టమైన గుండె కేసులను కూడా విజయవంతంగా నిర్వహించగలుగుతున్నామని చెప్పారు. రోగి–కేంద్రిత వైద్య విధానం, అత్యాధునిక సాంకేతికత, సమయానుకూల జోక్యం, నిపుణుల సమన్వయంతో దేశంలోని అత్యుత్తమ వైద్య సంస్థలకు ఏమాత్రం తీసిపోని ఫలితాలను యశోదా ఆసుపత్రులు సాధిస్తున్నాయని వారు పేర్కొన్నారు. కరోనరీ ఆర్టరీ డిసీజ్ (జూాఐ) ప్రపంచవ్యాప్తంగా గుండె సంబంధిత మరణాలకు ప్రధాన కారణాల్లో ఒకటి. గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమనులు తీవ్రంగా మూసుకుపోతే గుండె కండరాలకు తగినంత రక్తప్రసరణ జరగక ఛాతినొప్పి, గుండెపోటు, గుండె వైఫల్యం వంటి ప్రాణాంతక సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా ట్రిపుల్ వెసెల్ డిసీజ్ (ఃఎఐ), అక్యూట్ కొరోనరీ సిండ్రోమ్ (ూజూ), గుండె పంపింగ్ శక్తి తీవ్రంగా తగ్గిన రోగులు అత్యంత ప్రమాదకర పరిస్థితిలో ఉంటారు. ఇలాంటి రోగులకు అత్యాధునిక గుండె శస్త్రచికిత్స అవసరం అవుతుంది. సమయానికి వ్యాధిని గుర్తించి నిపుణుల పర్యవేక్షణలో శస్త్రచికిత్స చేయడం ద్వారా గుండెకు రక్తప్రసరణను పునరుద్ధరించి ప్రాణాపాయాన్ని నివారించవచ్చు. ముఖ్యంగా గుండెను ఆపకుండా నిర్వహించే ఆఫ్–పంప్ కొరోనరీ ఆర్టరీ బైపాస్ గ్రాఫ్టింగ్ (ూూజూది) వంటి ఆధునిక విధానాలు రోగులకు మెరుగైన ఫలితాలు అందిస్తున్నాయన్నారు.

## అన్నదానంలో భక్తి ప్రవేశిస్తే అది ప్రసాదం అవుతుంది: హరీష్ రావు

అమర్‌నాథ్ యాత్ర సరుకుల లారీ ప్రారంభం -- జూన్ 19న గో సంరక్షణపై చాగంటి ప్రవచనాలు




లోకల్ గైడ్,సిద్దిపేట:సిద్దిపేట ఆధ్యాత్మిక, ధార్మిక, సామాజిక సేవలను ఒడిసిపట్టిన నేల అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట శరభేశ్వర దేవాలయం వద్ద అమర్‌నాథ్ యాత్రకు పంపించే సరుకుల లారీని ఆయన ప్రారంభించారు. సిద్దిపేట అమర్‌నాథ్ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సేవా కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, సిద్దిపేటకు రాష్ట్రవ్యాప్తంగా మాత్రమే కాకుండా దేశంలోని పలు పుణ్యక్షేత్రాల్లో ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. తిరుపతి, శ్రీశైలం వంటి క్షేత్రాలతో పాటు అమర్‌నాథ్‌లో కూడా "సిద్దిపేట లంగర్"కు ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. దక్షిణ భారతదేశంలో అమర్‌నాథ్ అన్నదాన సేవా సమితి విశిష్ట గుర్తింపు సంపాదించుకోవడం గర్వకారణమన్నారు. గత 15 సంవత్సరాలుగా అమర్‌నాథ్ యాత్రికులకు అన్నదాన సేవలు అందిస్తూ, ప్రతి సంవత్సరం సరుకులతో లారీలను పంపించడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ సేవా కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరి కృషి అభినందనీయమన్నారు. ఆధ్యాత్మికత మనిషికి మానసిక ప్రశాంతతను అందిస్తుందని పేర్కొంటూ, "నీటిలో భక్తి ప్రవేశిస్తే తీర్థం అవుతుంది.. యాత్రకు భక్తి తోడైతే తీర్థయాత్ర అవుతుంది.. సహాయంలో భక్తి ప్రవేశిస్తే సేవ అవుతుంది.. మీరు పంపే ఆహారంలో భక్తి ప్రవేశిస్తే అది ప్రసాదం అవుతుంది. మీరు చేసే పనిలో భక్తి ఉంది కాబట్టి అది పుణ్యకార్యం అవుతుంది" అని హరీష్ రావు అన్నారు. సిద్దిపేట ఆధ్యాత్మిక సేవలకు మారుపేరుగా నిలుస్తోందని, ముఖ్యంగా వైశ్య సమాజం ఈ తరహా సేవా కార్యక్రమాల్లో ముందుంటోందని తెలిపారు. అలాగే ఈ నెల 19న ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు సిద్దిపేటలో గో సంరక్షణపై ప్రవచనాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వైశ్య కన్వెన్షన్ హాల్‌లో జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలి:జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురబి



వనపర్తి లోకల్ గైడ్ జూన్ 16:(అంబటి స్వామి ప్రతినిధి). ప్రభుత్వ పాఠశాలల్లో గణితం, సైన్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళ వారం వనపర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, హరిజనవాడ ప్రభుత్వ పాఠశాలలను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో జరుగుతున్న నూతన విద్యార్థుల ప్రవేశాల ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. అలాగే విద్యార్థులకు పంపిణీ చేయుటకు అందిన కొత్త పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్‌ను తనిఖీ చేసి, కొందరు విద్యార్థులకు స్వయంగా పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. వనపర్తి బాలికల ఉన్నత పాఠశాలలో నూతన విద్యార్థుల ప్రవేశాలపై కలెక్టర్ ఆరా తీయగా, ప్రస్తుతం 702 మంది విద్యార్థులు ఉన్నారని, నిన్న పాఠశాల పునః ప్రారంభం కాగా ఇప్పటివరకు 65 మంది విద్యార్థులు కొత్తగా చేరారని తెలిపారు. ఈ ఏడాది విద్యార్థుల సంఖ్య వెయ్యి దాటుతుందని భావిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ పలు కీలక సూచనలు చేశారు. గణితం, సైన్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని, ఈ విద్యా సంవత్సరంలో ఈ సబ్జెక్టుల్లో ఒక్క విద్యార్థి కూడా ఫెయిల్ కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలలో చేరిన విద్యార్థులకు ప్రవేశ సమయంలోనే అపార్ ఐడీలను రూపొందించాలని, యూ–డైస్ పోర్టల్‌లో విద్యార్థుల వివరాలను సకాలంలో నమోదు చేసి నవీకరించాలని సూచించారు. పాఠశాలలకు అదనపు తరగతి గదులు, ప్రహరీ గోడలు లేదా ఇతర మౌలిక వసతులు అవసరమైతే జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) ద్వారా ప్రతి పాదనలు పంపించాలని, వాటికి అవసరమైన పరిపాలనా అనుమతులు మంజూరు చేయడానికి చర్యలు



తీసుకుంటామని తెలిపారు. అలాగే విద్యార్థుల డ్రాప్‌బాక్స్‌లో ఎలాంటి పెండింగ్ అంశాలు లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో, ఇంచార్జ్ డిఇఓ యాదయ్య, ప్రిన్సిపాల్స్ ఉమాదేవి, చంద్రశేఖర్, ఇతర విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనది: కలెక్టర్ కే. హైమావతి

ఎస్ఐఆర్--2026పై అవగాహన కోసం 2కే రన్ నిర్వహణ --

యువత తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని పిలుపు





లోకల్ గైడ్,సిద్దిపేట:ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హత కలిగిన భారతీయ పౌరుడు ఓటరుగా నమోదు కావాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కే. హైమావతి పిలుపునిచ్చారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర పునఃపరిశీలన (ఎస్ఐఆర్--2026) కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన 2కే రన్‌ను ఆమె జెండా ఊపి ప్రారంభించారు.ఈ 2కే రన్‌లో విద్యార్థులు, క్రీడాకారులు, జిల్లా అధికారులు, ప్రభుత్వ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ కాంచిచెట్టు సర్కిల్ వరకు సాగి, తిరిగి కళాశాల ప్రాంగణానికి చేరుకుంది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర పునఃపరిశీలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చాలా సంవత్సరాల తర్వాత ఈ సమగ్ర పరిశీలన చేపడుతున్నందున ప్రతి పౌరుడు ఇందులో భాగస్వామి కావాలని కోరారు. ఓటరు జాబితాలను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించేందుకు ఓటరు నమోదు అధికారులు ఇంటింటికీ వెళ్లి పరిశీలనలు నిర్వహిస్తారని చెప్పారు.ప్రతి అర్హత కలిగిన పౌరునికి ఒకే ఓటు హక్కు ఉండేలా చర్యలు తీసుకుంటామని పేర్కొంటూ, ఇంటింటి సర్వే సందర్భంగా వచ్చే బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) మరియు ఇతర ఎన్నికల సిబ్బందికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. రాజకీయ పార్టీలకు ప్రతి బూత్‌కు ఒక బూత్ లెవల్ ఏజెంట్ (బీఎల్ఏ)ను నియమించుకునే అవకాశం కల్పించామని, వారు కూడా పరిశీలన కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతారని వివరించారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి, యువకుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని కలెక్టర్ సూచించారు. మరణించిన వారి పేర్లు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వెళ్లిన వారి పేర్లను జాబితా నుంచి తొలగించడంతో పాటు, కొత్తగా నివాసం ఏర్పరుచుకున్న వారు, ఇప్పటివరకు ఓటరుగా నమోదు కాని అర్హుల పేర్లను చేర్చే చర్యలు చేపడతామని తెలిపారు.ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని జూన్ 27 నుంచి జూలై 24 వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కాలంలో ప్రజలు తమ ఓటరు వివరాలను పరిశీలించుకుని అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.అనంతరం జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన సైక్లింగ్ క్రీడాకారులను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీకిరణ్, ఆర్డీవో సదానందం, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రభుత్వ సిబ్బంది, విద్యార్థులు, క్రీడాకారులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.-- జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, సిద్దిపేట

# చిన్నారులకు అక్షరాభ్యాసం చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి లోకల్ గైడ్ జూన్ 16 బడిబాట కార్యక్రమం లో భాగంగా విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ, సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ లింగంపేట మండలంలోని శెట్‌పల్లి జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసి వారి విద్యాభివృద్ధికి అవసరమైన ప్రోత్సాహాన్ని అందించారు.అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి పలక, బలపాలను అందజేశారు. చిన్ననాటి నుంచే విద్యపై ఆసక్తి పెంపొందించేలా తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.ప్రతి చిన్నారి నాణ్యమైన విద్యను పొందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల హాజరు, అభ్యాస నైపుణ్యాల పెంపు, ప్రాథమిక విద్య బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. అనంతరం విద్యా రంగంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని సన్మానించి అభినందించారు.అనంతరం గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ నియంత్రణ కేంద్రాన్ని సందర్శించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పిస్తూ, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక కిరాణా దుకాణాల యజమానులకు ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించే డబ్బాలను , టిఫిన్ బాక్స్ లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో , డి ఈ ఓ, ఎంపీడీవో, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మాతాశిశు సంరక్షణకు అంకిత భావంతో కృషి చేయాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 16 : మాతా శిశు సంరక్షణే ధ్యేయంగా వైద్యులు, సిబ్బంది అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ప్రసవాల సందర్భంగా మాతాశిశు మరణాలు చోటుచేసుకోకుండా ముందస్తుగానే క్రమం తప్పకుండా వైద్య సేవలు అందిస్తూ, నిశిత పర్యవేక్షణ జరపాలని అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి మాతా శిశు మరణాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది. ఇటీవలి కాలంలో జిల్లాలో చోటుచేసుకున్న మాతాశిశు మరణాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏ ఆసుపత్రిలో సంఘటన చోటుచేసుకుంది, మరణం సంభవించడానికి దారి తీసిన పరిస్థితులు ఏమిటీ, వైద్య సేవలలో ఏమైనా లోపం జరిగిందా అని ఆరా తీస్తూ, రికార్డులను పరిశీలించారు. మాతాశిశు మరణాలు జరగకుండా ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడ సంఘటన జరిగినా లోతుగా పరిశీలన జరుపుతామని, నిర్లక్ష్యం కారణంగా మరణం సంభవించినట్టు వెల్లడి అయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. గర్భిణీలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరుపుతూ, అవసరమైన వైద్య చికిత్సలు అందించాలని సూచించారు. వారు పుట్టింటికి వెళ్ళిన పక్షంలో వారి హెల్త్ రికార్డును అక్కడి అధికారులకు పంపాలని, క్షేత్రస్థాయిలో ఆశాలు, అంగన్వాడీలు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. హైరిస్క్ ప్రెగ్నెన్సీ కేసుల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని, వారి ఇళ్ళను సందర్శించి ఆరోగ్య స్థితిని వాకబు చేయాలని అన్నారు. అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, నర్సింగ్ హోంలలో తప్పనిసరిగా తగిన పరిజ్ఞానం కలిగిన నిపుణులైన వైద్యులు, ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, వైద్య పరీక్షలు, చికిత్సలు అందించే విషయంలో ఎలాంటి లోపం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా రక్త హీనత, బీ.పీ పరీక్షలు క్రమం తప్పకుండా చేయాలని, అవసరమైన వారికి మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తూ, ఎంతో విలువైన నిండు ప్రాణాలు కాపాడాలని సూచించారు. కాన్పు సందర్భంగా అనుకోని పరిస్థితుల్లో తల్లి మరణిస్తే, బాధిత కుటుంబం చిన్నాభిన్నం అయ్యే అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని అన్నారు. ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ,టి.వినయ్ డీ.సీ.హెచ్.ఎస్ శ్రీనివాస్ ప్రసాద్, కమిటీ సభ్యుడు బుస్స ఆంజనేయులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, సంబంధిత వైద్యాధికారులు, వైద్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




# పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి...

జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి

నాణ్యమైన బోధనతో విద్యార్థులు డ్రాపౌట్స్ లేకుండా

ప్రత్యేక చర్యలు చేపట్టాలి

సింగరేణి మండలం విశ్వనాథపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం/సింగరేణి, జూన్ - 16 :లోకల్ గైడ్ :-పాఠశాల వయస్సు గల ప్రతి చిన్నారి విద్యకు దూరం కాకుండా బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి పాఠశాలలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.మంగళవారం సింగరేణి మండలం విశ్వనాథపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు, పరిశుభ్రత తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ ప్రక్రియను సమీక్షించి, ప్రతి విద్యార్థికి అన్ని సౌకర్యాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి పాఠశాల వయస్సు గల ప్రతి చిన్నారిని గుర్తించి పాఠశాలల్లో నమోదు చేయాలని తెలిపారు. ఒక్క విద్యార్థి కూడా విద్యకు దూరం కాకుండా ప్రత్యేక దృష్టి సారించాలని, డ్రాపౌట్ విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలకు తీసుకురావాలని సూచించారు. ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని అన్నారు.పాఠశాల వంటగది, మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యతతో పాటు పరిశుభ్రత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఆహార పదార్థాల నిల్వ, వంట ప్రక్రియ, తాగునీటి సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమాలు, ఆరోగ్య సేవల అమలుపై ఆరా తీశారు. చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలు కీలకమని, పిల్లలకు నాణ్యమైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల పరిసరాల్లో పరిశుభ్రతను నిరంతరం పాటించాలని, పారిశుద్ధ్య పనులను క్రమం తప్పకుండా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పరిశుభ్రమైన వాతావరణం విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభ్యాసానికి ఎంతో అవసరమని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సింగరేణి మండల తహసీల్దారు వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, విద్యా శాఖ సిబ్బంది, తదితరులు ఉన్నారు

# సంక్షేమం అభివృద్ధి తోనే వరస అధికారం డబుల్ ఇంజన్ సర్కారు తోనే అభివృద్ధి

మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా నాగర్ కర్నూల్. గత 12 సంవత్సరాలుగా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల వల్ల కేంద్రంలో మూడు పర్యాయాలు వరుసగా అధికారంలోకి రావడంతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాలలో బిజెపి అధికారంలోకి రావడం జరిగిందని బిజెపి మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అన్నారు మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి జిల్లా అధ్యక్షుడు నరేందర్ రావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ క్షేత్రస్థాయి నుండి గుజరాత్ ముఖ్యమంత్రిగా దేశ ప్రధానిగా అంచలంచలుగా ఎదిగారని వివరించారు. ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన సంక్షేమ పథకాలు తీసుకున్న నిర్ణయాల వల్ల ప్రపంచంలో దృష్టిని ఆకర్షించడం జరిగిందని తెలిపారు. దేశంలో తొమ్మిది కోట్ల మందికి అటల్ పెన్షన్ పేరుతో పెన్షన్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు 58 కోట్ల మందికి బ్యాంకులలో జానదన్ ఖాతాలను తెరవడం జరిగిందని వివరించారు 10.5 కోట్ల మందికి ఎల్ ఉజ్వల పథకం ద్వారా సిలిండర్లను మంజూరు చేయడం జరిగిందని 15.85 కోట్ల ప్రజలకు త్రాగునీటి కనెక్షన్లు 5.46 కోట్ల శిశువులకు ఉచిత టీకాలను వేయించడం జరిగింది తెలిపారు. 40 లక్షల సౌరశక్తి పై కప్పుల ఏర్పాటుకు కృషి చేయడం జరిగిందన్నారు 44 కోట్ల మంది ప్రజలకు ఆయుష్మాన్ భారత్ కార్డులను పంపిణీ చేసి మెరుగైన వైద్య సేవలు అందించడం జరిగిందని తెలిపారు . ప్రధాని అవాస్ యోజన ద్వారా నాలుగు కోట్ల మంది ప్రజలకు గృహ నిర్మాణాలకు నిధులను మంజూరు చేయడం జరిగిందని వివరించారు రాష్ట్రంలో దేశంలో బిజెపి అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు రాబోయే ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ప్రధానిని కలిసి మంత్రులతో నిధులను తరలించుకొని వస్తున్న ఇక్కడికి వచ్చి విమర్శిస్తున్నారని ఆరోపించారు ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకొని పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేయడం జరిగిందని తెలిపారు. దేశంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేకమంది దళిత మేధావులకు బడుగు బలహీన వర్గాలకు సముచిత స్థానం కల్పించడం జరిగిందని గుర్తు చేశారు సమావేశంలో జిల్లా అధ్యక్షులు నరేందర్ రావు మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ రెడ్డి ప్రసంగిస్తూ బెంగాల్ తరహా తెలంగాణలోనూ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు ప్రతి కార్యకర్త రాష్ట్రంలో అధికారంలోకి రావాలనే దిశగా కష్టపడుతున్నారని వారు అభిప్రాయపడ్డారు దేశంలోనే ప్రజా అభిప్రాయంతో ప్రధానమంత్రిగా ఇన్ని రోజులు పని చేసిన ఘనత ఒక్క నరేంద్ర మోడీకే దక్కిందని అన్నారు రాబోయే రోజుల్లో విద్యార్థులకు యువకులకు మహిళలకు తగు ప్రాధాన్యమిస్తూ వారి వారి జీవితాల్లో వెలుగులు నింపే విధంగా మోడీ ప్రభుత్వం చర్యలు చేపడుతుందని వారు అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేందర్ గౌడ్ అధికార ప్రతినిధి తిరుపతిరెడ్డి గోరేటి నరసింహ మహిళా నాయకులు బల్మూరు జానకి పద్మా యాదవ్ నాయకులు బి నరసింహ మధుసూదన్ జెట్టి వెంకటేష్ మంగ్యా నాయక్ రేనయ్య తిరుమల్ యాదవ్ తేజస్విని శశిరేఖ యాదగిరిరావు తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో వన మహోత్సవం విజయవంతం చేయాలి


జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జిల్లా వ్యాప్తంగా చేపట్టబోయే వనమహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్,జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి చంద్రయ్య లతో కలిసి జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు,జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల కమిషనర్లతో వన మహోత్సవం కార్యక్రమం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు భావితరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని తెలిపారు.శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో కృషి చేసి మొక్కలు నాటి సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈనెల 18న రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా వన మహోత్సవం కార్యక్రమం ప్రారంభిస్తారని,అదే రోజున జిల్లాలో ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు.2026 వనమహోత్సవంలో భాగంగా జిల్లాలో 41లక్షల మొక్కలు నాటడానికి లక్ష్యాన్ని నిర్దేశించామని,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా నర్సరీలలోని మొక్కల వివరాలను,ప్లాంటేషన్ చేసే సైట్ల రిజిస్ట్రేషన్,సంబంధిత వివరాలను కేటాయించబడిన ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని తెలిపారు.మొక్కలు నాటడంలో సంబంధిత అధికారులకు అటవీ అధికారులు సహాయం అందిస్తారని,మొక్కలు నాటిన తర్వాత జియో ట్యాగింగ్ పూర్తి చేసి,రోజువారీగా వివరాలను నవీకరించాలని తెలిపారు.రహదారులకు ఇరుప్రక్కల పెద్ద చెట్లు నాటాలని,నాటిన ప్రతి ఒక్క మొక్క ఎదిగేలా సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు.పాఠశాలలు,కళాశాలల ఆవరణలో పూలు,పండ్ల మొక్కలు నాటాలని,జిల్లాలో గనులు దృష్ట్యా ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నాయని,ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటడం ద్వారా ఉష్ణోగ్రతలు అదుపులో ఉంటాయని తెలిపారు.అటవీ భూముల తగాదాలు ఉన్నచోట వెదురు మొక్కలను నాటాలని,ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రదేశాలలో మొక్కలను నాటాలని తెలిపారు.మున్సిపాలిటీల పరిధిలో చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించాలని,వాటిని ఎప్పటికప్పుడు తొలగించాలని తెలిపారు.

# రక్తదానం మహాదానం.. ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చు: డా. శ్రవణి

ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా రక్తదాతలకు ఘన సన్మానం



లోకల్ గైడ్,సిద్దిపేట:రక్తదానం చేయడం ద్వారా ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని సిద్దిపేట బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డా. శ్రవణి తెలిపారు. ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్దిపేట ఏరియా ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్‌లో రక్తదాతలను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డా. శ్రవణి మాట్లాడుతూ, రక్తదానం అనేది అత్యంత గొప్ప సేవా కార్యక్రమమని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన రోగులకు రక్తదాతల సహకారం ప్రాణదాతగా నిలుస్తుందని అన్నారు.రక్తదానం చేయడం వల్ల ఇతరుల ప్రాణాలను కాపాడటమే కాకుండా, దాతల ఆరోగ్యానికి కూడా ప్రయోజనాలు కలుగుతాయని వివరించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు.రక్తదానంపై ప్రజల్లో మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, యువత ముందుకు వచ్చి నిరంతరం రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం రక్తదాతలను శాలువాలు, ప్రశంసాపత్రాలతో సన్మానించి వారి సేవలను కొనియాడారు.

# పభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య. గ్రామ సర్పంచ్ కొండల్ రావు. ప్రధానోపాధ్యాయురాలు గడుసు జ్యోతి.



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతోందని యంగంపల్లి గ్రామ సర్పంచ్ కొండలరావు పేర్కొన్నారు. మంగళవారం తాడూరు మండల పరిధిలోని యంగంపల్లి ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న పాఠ్యపుస్తకాలు,నోట్‌బుక్స్‌ను విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు పెద్దపీట వేస్తోందని,అన్ని సౌకర్యాలతో కూడిన విద్యను విద్యార్థులకు అందిస్తున్నట్లు తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు,నోట్‌బుక్స్, పాఠశాల యూనిఫాం,నాణ్యమైన సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలు కల్పిస్తున్నందున ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు.దీంతో పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడంతో పాటు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గడుసు జ్యోతి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థుల భవిష్యత్తుకు సోపానాలు అని అన్నారు లక్షల రూపాయలు ఖర్చు చేసి ప్రైవేటు పాఠశాలల్లో చదివించినప్పటికీ పిల్లలకు సమాజంపై సమగ్ర అవగాహన పెరగడం లేదన్నారు.చదువుతో పాటు మానసికవికాసం,ఆటలు,పాటలు,సృజనాత్మక కార్యక్రమాల ద్వారా పిల్లలను ఉత్తేజపరచి మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో ప్రభుత్వ పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. అందువల్ల ప్రతి ఒక్కరూ తమ పిల్లలను అమ్మ ఒడిలాంటి ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సత్యం,గ్రామ కార్యదర్శి నర్సింహులు,గ్రామ పెద్దలు శంకర్ గౌడ్,అంగన్‌వాడీ టీచర్ సరస్వతి, ఆశా వర్కర్,నాగమ్మ తో పాటు పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఖమ్మం నియోజకవర్గం పై అవగాహన సదస్సు మరియు సభ్యత్వం నమోదు కార్యక్రమపై సమావేశం ఖమ్మం జిల్లా పార్టీ'



లోకల్ గైడ్ ' ఖమ్మం' కార్యాలయం నందు జరిగింది కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు,ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ గారు,రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి గారు పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసారు.

## గ్రామాల్లో అభివృద్ధి పనులు గడువు లోపు పూర్తి చేయాలి: అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్.



వనపర్తి లోకల్ గైడ జూన్ 16: (అంబటి స్వామి ప్రతినిధి )వనపర్తి మండలంలోని నాగమ్మ తండా గ్రామ పంచా యతీని జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మంగళవారం సందర్శించి పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మాణంలో ఉన్న గ్రామ పంచాయతీ భవనం, వీవో భవనాల పనులను పరిశీలించి నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని ఏఈ (పీఆర్) అధికారికి సూచించారు. పనుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, నిర్మాణ నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. అనంతరం గ్రామ నర్సరీని తనిఖీ చేసిన



అదనపు కలెక్టర్, నర్సరీ నిర్వహణను మరింత మెరుగుపరచాలని సూచించారు. మొక్కల సంరక్షణ, వాటి పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఫీల్డ్ ఆఫీసర్, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో నర్సరీల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ), ఎంపీడీఓ, ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శి, ఏఈ (పీఆర్) తదితర అధికారులు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్‌తో పాటు గ్రామస్తులు కూడా హాజరయ్యారు.

## రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులు సరఫరా చేయాలి

### జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఐద్వా ఆధ్వర్యంలో ధర్నా




లోకల్ గైడ్.నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.ప్రజా పంపిణీ వ్యవస్థ (గ్రాణా) ద్వారా రేషన్ షాపులలో 14 రకాల నిత్యావసర వస్తువులను సరఫరా చేసి, ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా పౌర సరఫరాల అధికారి (డీఎస్ఓ)కి వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమానికి ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. ప్రజల ఆహార భద్రతకు ప్రజా పంపిణీ వ్యవస్థ కీలకమని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ షాపుల ద్వారా బియ్యంతో పాటు పప్పులు, వంటనూనె, చక్కెర, ఉప్పు, గోధుమలు, సజ్జలు, జొన్నలు, రాగులు, కందిపప్పు, మినపప్పు, శనగపప్పు, కారం పొడి, పసుపు తదితర మొత్తం 14 రకాల నిత్యావసర వస్తువులను తక్కువ ధరలకు అందించాలని డిమాండ్ చేశారు. ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ, ప్రస్తుతం రేషన్ దుకాణాల ద్వారా పరిమిత సరుకులు మాత్రమే అందుతుండటంతో పేద కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోందన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో ఉన్న లోపాలను సరిదిద్ది, ప్రతి అర్హులైన కుటుంబానికి నాణ్యమైన సరుకులు సకాలంలో అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.రేషన్ షాపులను ప్రజలకు మరింత ఉపయోగకరంగా మార్చేందుకు 14 రకాల నిత్యావసర వస్తువుల సరఫరాను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. మహిళలు, పేద కుటుంబాల జీవన వ్యయం రోజురోజుకు పెరుగుతోందని, రేషన్ వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా ప్రజలకు కొంత ఉపశమనం కలుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించి తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ ధర్నాలో మహిళా సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువుల సరఫరాను అమలు చేయాలని నినాదాలు చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజల ప్రయోజనాలను కాపాడాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్య క్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండ అనురాధ జిట్ట సరోజ జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ జిల్లా సహాయ కార్యదర్శి చానా బోయిన నాగమణి ఎస్కే సుల్తానా కారంపొడి ధనలక్ష్మి జిల్లా కమిటీ సభ్యులు గోలి వెంకటమ్మ భవు రోజు ఇందిరా కౌసల్య ఫాతిమా సైదమ్మ భాగ్య లక్ష్మి,అలివేలు శశికళ గోలి వెంకటమ్మ, కళావతి, సుగుణమ్మ, పార్వతమ్మ మల్లీశ్వరి తదితరులు మహిళలు పాల్గొన్నారు.

## అంగన్వాడీల బలోపేతానికి చర్యలు తీసుకోవాలి

### చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యం,

### అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణపై కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆదేశాలు



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా ,పోషకాహార లోపం ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి , అన్ని అంగన్‌వాడీల తనిఖీలు చేపట్టి నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఆదేశంనాగర్‌కర్నూల్ జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును మరింత మెరుగుపరచడంతో పాటు పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లల ఆరోగ్య స్థితిపై ప్రత్యేక దృష్టి సారించాలని, మంగళవారం మహిళా మరియు శిశు సంక్షేమ, దివ్యాంగుల మరియు వృద్ధుల సంక్షేమ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పలు కీలక సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ......... జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి వాటి పనితీరును సమగ్రంగా పరిశీలించాలని, ముఖ్యంగా పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారి పూర్తి వివరాలతో సమాచార నిధి రూపొందించాలని సూచించారు. పిల్లల ఆరోగ్య పరిస్థితి, పోషకాహార స్థితి, అందుతున్న సేవలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు.జాతీయ బాల ఆరోగ్య రక్ష బృందాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు క్షేత్రస్థాయిలో తనిఖీలు, పర్యవేక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలపై పర్యవేక్షకులు మరియు శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారులు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, ప్రతి కేంద్రాన్ని సందర్శించి పరిశీలన నివేదికలు తయారు చేసి జిల్లా అధికారులకు సమర్పించాలని ఆదేశించారు.ప్రత్యేకించి నాగర్ కర్నూల్ జిల్లాలోని నల్లమల్ల ఏజెన్సీ ప్రాంతాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలపై మరింత శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. అక్కడి పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లల పూర్తి వివరాలను సేకరించి సమగ్ర నివేదిక అందించాలని, తీవ్ర పోషకాహార లోపం మరియు మధ్యస్థ పోషకాహార లోపం కేటగిరీల్లో ఉన్న పిల్లలను తప్పనిసరిగా ఇంటింటికి వెళ్లి పరిశీలించి వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బందితో సమన్వయం పెంచుకుని అంగన్‌వాడీ పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. పిల్లల ఆరోగ్య పరీక్షల వివరాలు, చికిత్సలు, పోషకాహార చర్యలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి సమగ్ర నివేదిక సమర్పించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు.పిల్లల ఆరోగ్యం, పోషకాహార స్థితి మెరుగుదలే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, క్షేత్రస్థాయిలో అధికారులు సమర్థవంతంగా పనిచేసి నిర్దేశిత గడువులోపు నివేదికలు అందజేయాలని స్పష్టం చేశారు. పోషకాహార లోపం నిర్మూలనలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాను ఆదర్శంగా నిలపాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అధికారులను ఆదేశించారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి లోకల్ గైడ్ జూన్ 16 నేటికి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా అధికారులు సన్మా వం కామారెడ్డి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి రెండేళ్ల కాలంలో ఆశిష్ సాంగ్వాన్ జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారదర్శకపరిపాలనలో పారదర్శకత, ప్రజలకు అందుబాటులో ఉండే సేవలు, అభివృద్ధి కార్యక్రమాల సమర్థవంతమైన అమలుకు కృషి చేస్తున్న కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రత్యేక గుర్తింపు పొందారు. జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా చర్యలు చేపడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నారు.వ్యవసాయం, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, తాగునీటి సదుపాయాలు, ఎన్నికల నిర్వహణ వంటి పలు రంగాల్లో సమన్వయంతో పనిచేస్తూ జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారు. గ్రామాల సందర్శనలు, క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహిస్తూ సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వెంటనే పరిష్కార చర్యలు చేపట్టడం ఆయన ప్రత్యేకత.ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా వినతులు స్వీకరించి వాటి పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు అధికార



యంత్రాంగాన్ని ప్రజా సేవకు మరింత చేరువ చేస్తున్నారు.క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ క్రీడాకారులను నిరంతరం ప్రోత్సహించారు. జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభకనబరిచే క్రీడాకారులను అభినందిస్తూ వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేశారు.పాఠశాలలు, కళాశాలల విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు వివిధ క్రీడా పోటీల నిర్వహణకు ప్రోత్సాహం అందించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వెలుగులోకి వస్తున్న యువ క్రీడాకారులకు అవకాశాలు కల్పిస్తూ, క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు.క్రీడలు శారీరక దృఢత్వం తో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొంటూ యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. క్రీడాకారుల విజయాలను గుర్తించి వారిని సన్మానించడం ద్వారా మరింత మంది యువతకు స్ఫూర్తిగా నిలిచారు.జిల్లాలో క్రీడా సంస్కృతిని పెంపొందించడంలో, యువ క్రీడాకారులకు ప్రోత్సాహం అందించడంలో , విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచి నోట్ బుక్స్, అందించడం, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చేసిన కృషి విశేషంగా నిలిచింది.కామారెడ్డి జిల్లాలో రెండేళ్ల సేవా కాలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన చొరవకు ప్రజలు, అధికారులు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ జిల్లా అభివృద్ధికి తన వంతు సేవలను అందిస్తూ ముందుకు సాగుతున్నారు.ఈ సందర్భంగా రెండేళ్ళ సేవాకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించారు.

# భారీ ఈదురుగాలులకు పారాబైల్డ్ రైస్ మిల్ ధ్వంసం

- సుడిగాలితో కూడిన భారీ వర్షం
- భారీ మిషనరీ,షెడ్లు ధ్వంసం
- మిల్లులో నిల్వ ఉంచిన ధాన్యం నీటిపాలు
- పారాబైల్డ్ రైస్ మిల్ కు భారీ నష్టం
- 8 నుంచి 10 కోట్ల భారీ నష్టం
- వర్షం ఈదురుగాలుల సమయంలో రైస్ మిల్లులోనే కార్మికులు
- యాజమాన్యం అప్రమత్తతతో ఒక చోటికి చేరుకున్న కార్మికులు
- తప్పిన ప్రాణాప్రాయం



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా నాగర్ కర్నూల్ జిల్లా గుడిపల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం భారీ ఈదురుగాలులకు శ్రీ సీతారామాంజనేయ ఇండస్ట్రీస్ రైస్ మిల్లు లో భారీ ఎత్తున ఆస్తి నష్టం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి రైస్ మిల్లు యజమానులు బిల్లా కంటి రాజ్యలక్ష్మి, రవికుమార్ తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... సోమవారం సాయంత్రం ఐదున్నర గంటల ప్రాంతంలో భారీ ఈదురుగాలులతో కూడిన వర్షం రావడంతో ఒక్కసారి సుడిగాలి చుట్టుకోవడంతో రైస్ మిల్లు పై భాగంలోని కప్పు ఇతర మిషనరీ కి సంబంధించిన భారీ పైపులు ఇతర నిర్మాణాలు ఒక్కసారిగా కుప్పకూలాయి.మిషనరీ, రైస్ మిల్ షెడ్డు కుప్పకూలిపోయింది. దీంతో భారీ ఇనుప పైపులు మిషనరీ మోటర్లు నేలకూలాయి. దీంతోపాటు రైస్ మిల్లులో ప్రాసెసింగ్ లో ఉన్న వడ్లు బియ్యం తడిసి ముద్ద అయ్యాయి.దాదాపు 8 కోట్ల వరకు ఆస్తి నష్టం వాటిల్లినట్టు రైస్ మిల్లు యాజమానులు ఆవేదన వ్యక్తం చేశారు. భారీ సుడిగాలితో కూడిన వర్షం రైస్ మిల్లును చుట్టుముట్టిన సమయంలో యాజమాన్యం వారు అప్రమత్తమై కార్మికులను అందరినీ ఒక చోటికి చేర్చడంతో ప్రాణాపాయం నుంచి బయటపడినట్లు కార్మికులు పేర్కొన్నారు. ఇంతటి భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం రావడం ఒక రైస్ మిల్లు ధ్వంసం కావడంతో ఈ అంశం చర్చనీ అంశంగా మారింది. పూర్తిస్థాయి అంచనా తర్వాతే రైస్ మిల్లుకు జరిగిన నష్టం స్పష్టమయ్యే అవకాశాలు ఉన్నాయి.

## ఈనెల 23 నుండి 25 వరకు ధర్వేశిపురం . రేణుక ఎల్లమ్మ బ్రహ్మోత్సవాలు



లోకల్ గైడ్ .నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి:కనగల్ మండలం ధర్వేశ్వురంలో ఈ నెల 23 నుంచి 25 వరకు జరిగే శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా 24న జరిగే అమ్మవారి కల్యాణోత్సవానికి రావాలని కోరుతూ హైదరాబాదులో రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని కలిసి ఆహ్వాన పత్రం అందజేసిన ఆలయ కమిటీ చైర్మన్ మరియు పాలకవర్గ సభ్యులుఈ సందర్భంగా వార్షిక బ్రహ్మోత్సవాల (జాతర) పోస్టర్ మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు.

## ఖమ్మం టేకులపల్లి కేసీఆర్ టవర్ను వణికిస్తున్న నీళ్ల కరువు



లోకల్ గైడ్ ' ఖమ్మంగత నాలుగు రోజుల నుండి నీళ్లు లేక ఇబ్బంది పడుతున్న కెసిఆర్ టవర్స్ ప్రజలు చేతిపంపులు కూడా లేని వైనం పట్టించుకోని అధికారులు ఖమ్మం : టేకులపల్లి కెసిఆర్ టవర్స్ లో 52 బ్లాకులు ఉన్నాయి. దాదాపుగా 1240 కుటుంబాలు ఇక్కడ నివాసం చేస్తూ ఉన్నాయి. గత నాలుగు రోజుల నుండి నీళ్ల కరువు ప్రజల్ని వణికిస్తుంది. అయినా కానీ అధికారులు పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయింది. 52 బ్లాక్ లకి ఒకటి రెండు ట్యాంకర్లు పంపిస్తే ఏ మూలన పోస్తున్నారో ఎవరికి తెలియని పరిస్థితిలో ప్రజలు గందరగోళంలో ఉన్నారు. 52 బ్లాక్ లకు గాను మినిమం నాలుగు చేతి పంపులు తప్పకుండా ఉండాలి. ఎందుకంటే ఎక్కడైనా పైపులు పగిలినప్పుడు, ఆ పైపుల మరమ్మత్తుల విషయములో నీటి సరఫరా ఆగిపోయినప్పుడు ప్రజలు నానా అవస్థలకు గురవుతున్నారు. ఓట్లు అడగటానికి వచ్చిన ఎమ్మెల్యేలు, అధికారులు ఇంతవరకు కనబడటం లేదు. వారికి పరిస్థితి వస్తే ఇలాగే ఉంటారా! ప్రజల స్థితిగతులను ఆలోచన చేయలేని పాలకులు ఒక పాలకుల! ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే టేకులపల్లి బ్రిడ్జి దగ్గర ధర్నా చేస్తాం అంటున్న టేకులపల్లి కెసిఆర్ టవర్స్ ప్రజలు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకుని నీటి సరఫరా ముమ్మరం చేయాలని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## సుడా చైర్మన్, కలెక్టర్ తో మర్యాదపూర్వక భేటీ



లోకల్ గైడ్ ' ఖమ్మం మంగళవారం ఖమ్మం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్‌ను సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుడా పరిధిలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను కలెక్టర్‌కు అందజేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల విస్తరణ, ప్రజలకు మరింత మెరుగైన సేవల అందింపు, అభివృద్ధి కార్యక్రమాల అమలు వేగవంతం చేయడం వంటి అంశాలపై చర్చించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి ప్రాంత సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

## సర్పంచ్ చొరవతో తిమ్మాజి పల్లి తండా పాఠశాల పున ప్రారంభం

### కడియాల కుంట తండా సర్పంచ్ రాజు నాయక్ చౌహాన్ ను అభినందించిన ఎంఈఓ మనోహర్

### ప్రారంభోత్సవానికి హాజరైన మండల విద్యాధికారి మనోహర్





( లోకల్ గైడ్ షాద్ నగర్ )రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండలం కడియాల కుంట తండా గ్రామ పంచాయతీ పరిధిలోని తిమ్మాజి పల్లి తండాలో గత సంవత్సరం మూతపడిన ప్రభుత్వ పాఠశాలను కడియాల కుంట తండా సర్పంచ్ రాజు నాయక్ చౌహాన్ ప్రత్యేక కృషితో మంగళవారం తిరిగి ఉన్న ప్రారంభించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవానికి ఫరూక్నగర్ మండల విద్యాధికారి మనోహర్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థుల చేత సామూహిక అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. పూర్తిగా మూతపడిన పాఠశాలను 13 మంది విద్యార్థులతో ఉన్న ప్రారంభించడానికి ఎంతో కృషిచేసిన సర్పంచ్ రాజు నాయక్ చౌహాన్ కు ఎంఈఓ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం సర్పంచ్ రాజు నాయక్ మాట్లాడుతూ... విద్యా అనేది ఎంత శక్తివంతమైనదో ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విద్యతోనే ఏదైనా సాధ్యమవుతుందని ఉన్నారు. ప్రపంచాన్ని మార్చడానికి మీరు ఉపయోగించే గల అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మనోహర్ మరియు సర్పంచ్ రాజు నాయక్ చౌహాన్, ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి,వార్డు నెంబర్ నీలా భాస్కర్ నాయక్ మరియు చందు నాయక్ గ్రామ పెద్దలు మహిళలు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం...



లోకల్ గైడ్' ఖమ్మంమారుతున్న పరిస్థితులు, కొత్త సవాళ్లకు అనుగుణంగా అత్యున్నత ప్రమాణాలతో కూడిన పోలీసింగ్ పై దృష్టి సారించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.ఖమ్మం రూరల్ డివిజన్ పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశం పోలీస్ కమిషనర్ కార్యాలయం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఫీల్డ్ విజిట్ చేయాలని, నేరాల నియంత్రణలో క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ ఉండాలన్నారు. విధి నిర్వహణలో జవాబుదారీతనం పెంపొందించాలన్నారు. నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘన, వంటి ప్రతికూల ధోరణులకు అడ్డుకట్ట వేయాలని స్పష్టం చేశారు. యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న మత్తు పదార్థాలను అడ్డుకునేందుకు, సైబర్ నేరాలను అరికట్టేందుకు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ప్రస్తుతం వానాకాలం సీజన్ ప్రారంభం కావడంతో రైతులు పంటల సాగు కోసం విత్తనాలు కొనుగోలు చేస్తున్నారని,ఆరుగాలం కష్టపడి వ్యవసాయం చేసే రైతులు నకిలీ విత్తనాల బారిన పడి నష్టపోకుండా వ్యవసాయ, రెవెన్యూ, పోలీసుశాఖ అధికారులు సంయుక్తంగా నకిలీ విత్తనాలను కట్టడి చేయాలని అన్నారు.ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణకు ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని, జిల్లా సరిహద్దుల నుండి ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించేలా విజబుల్ పోలీసింగ్ పటిష్టంగా అమలు చేయాలని అన్నారుచెక్ పోస్టుల ద్వారా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఇసుక అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా వెంటనే చట్ట ప్రకారం జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను హాట్ స్పాట్లుగా గుర్తించి ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.సమావేశంలో అడిషనల్ డీసీపీ రామానుజం, ఏసీపీ తిరుపతి రెడ్డి, సిఐ లు, ఎస్సై లు పాల్గొన్నారు.

## జిల్లాలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య సూచించారు.మంగళవారం భీమిని మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న భోజనశాల పనులను పరిశీలించారు.ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతు అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత ఎఈ ని ఆదేశించారు.పాఠశాలలోని తరగతి గదులు,డైనింగ్ హాలు,స్టోర్ రూంలను పరిశీలించి విద్యార్థులకు మాట్లాడారు. భవనానికి వెంటనే పెయింటింగ్ వేయించాలని,ఆర్ ఓ ప్లాంట్ మరమ్మత్తు చేయించాలని తెలిపారు.అనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బూత్ స్థాయి అధికారులు,బూత్ స్థాయి ఏజెంట్లకు ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి హాజరై పలు సూచనలు చేశారు.భారత ఎన్నికల సంఘం నిబంధనలను పాటిస్తు ఎలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపకల్పన దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పాఠశాలకు మంజూరైన బాలికల మూత్రశాలను వెంటనే నిర్మించాలని తెలిపారు.విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బి కర్నదాస్,మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి గంగామోహన్,మండల పంచాయతీ అధికారి మహేష్,మండల విద్యాధికారి వెంకటస్వామి,గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ గౌడ్,పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో విద్యాభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)రాష్ట్రంలో విద్యాభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక వినూత్న చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం చెన్నూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాలలో జరుగుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు విద్యావ్యవస్థను బలోపేతం చేస్తు ప్రభుత్వ పాఠశాలలలో సకల సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.పాఠశాలలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు.మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల,కళాశాలను సందర్శించి పాఠశాలలో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.కస్తూరి బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల,అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించి విద్యా సంవత్సరం ప్రారంభమైనందున పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.సోమనపల్లి గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను పరిశీలించిన అనంతరం గ్రామంలో అసంపూర్తిగా ఉన్న అంగన్వాడి కేంద్రం భవన నిర్మాణాన్ని పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.గ్రామంలో విఓ భవన నిర్మాణానికి స్థల పరిశీలన చేసి ప్రభుత్వ భూముల ఆక్రమణపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి మండలంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి వివరాలను



సమీక్షించారు.మండలంలో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.అనంతరం చెన్నూరు పట్టణంలో అమృత్ 2.0పథకం కింద చేపట్టిన నీటి ట్యాంకు నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తో కలిసి పరిశీలించి పనులు వేగవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్,మండల పంచాయతీ అధికారి అజ్మత్ అలీ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాలేరుకు వస్తున్న గులాబీ బాస్.. ఈరోజు'కేటీఆర్ భారీ సభ...

లోకల్ గైడ్ ' పాలేరు ఈరోజు'పాలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సమావేశం జరగనున్న నేపథ్యంలో ముఖ్య అతిథిగా హాజరవుతున్న లిబిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ రాక కోసం సర్వం సిద్ధం అవుతోంది.ఈ నేపథ్యంలో, సభకు సంబంధించిన హెలిపాడ్ ఏర్పాట్లను,సభా స్థలాన్ని లిపాలేరు మాజీ ఎమ్మెల్యే శ్రీ కందాళ ఉపేందర్ రెడ్డి స్వయంగా దగ్గరుండి పరిశీలించారు.సమావేశాన్ని విజయవంతం చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు.

## రూరల్ సిఐ కార్యాలయం తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్.



బెల్లంపల్లి (లోకల్ గైడ్)రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా వార్షిక సాధారణ తనిఖీలలో భాగంగా బెల్లంపల్లి రూరల్ సర్కిల్ కార్యాలయం మంగళవారం తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న కేసులు,దర్యాప్తు వివరాలను సిఐ హనుక్‌ను అడిగి తెలుసుకున్నారు.సర్కిల్ పరిధిలో రోజువారీగా నమోదవుతున్న ఫిర్యాదులు,కేసుల రికార్డులను పరిశీలించి,రూరల్ సర్కిల్ కార్యాలయ




పరిధిలో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసుల స్థితిగతులు,నిందితుల అరెస్టులు,కేసుల దర్యాప్తు పురోగతికి సంబంధించిన ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతు పోలీసు విధుల పట్ల అంకితభావంతో ఉండాలని,ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు.గ్రేవ్ కేసుల్లో జాప్యం లేకుండా నిందితులను త్వరితగతిన అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరచాలని తెలిపారు.విచారణ,దర్యాప్తు సమయంలో భౌతిక సాక్ష్యాలతో పాటు సాంకేతిక ఆధారాలను కూడా వినియోగించాలని సూచించారు.నేరాల నియంత్రణ,దొంగతనాల నిర్మూలన కోసం అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పటిష్టమైన పెట్రోలింగ్ నిర్వహించాలని,డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేపట్టి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు.నేరాల నియంత్రణకు సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలను చైతన్యపరచాలని,అదేవిధంగా సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని సూచించారు.ప్రజలు అందజేసే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని,పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులకు భద్రత,భరోసా కల్పించే విధంగా పోలీసు వ్యవస్థ పనిచేయాలని పేర్కొన్నారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు డయల్100కు కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.అనంతరం పోలీసు అధికారులతో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ తనిఖీలలో మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్,ఎస్ఐలు సిహెచ్ కిరణ్ కుమార్ బి రామకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

## పాలేరుకు వస్తున్న గులాబీ బాస్.. 'కేటీఆర్ భారీ సభ...





లోకల్ గైడ్ ' పాలేరు ఈరోజు'పాలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సమావేశం జరగనున్న నేపథ్యంలో ముఖ్య అతిథిగా హాజరవుతున్న లిబిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ రాక కోసం సర్వం సిద్ధం అవుతోంది.ఈ నేపథ్యంలో, సభకు సంబంధించిన హెలిపాడ్ ఏర్పాట్లను,సభా స్థలాన్ని లిపాలేరు మాజీ ఎమ్మెల్యే శ్రీ కందాళ ఉపేందర్ రెడ్డి స్వయంగా దగ్గరుండి పరిశీలించారు.సమావేశాన్ని విజయవంతం చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు.

## అనుమానస్పద ప్రాంతాల్లో పోలీసుల ముమ్మర తనిఖీలు...



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి రైల్వే స్టేషన్‌లో నార్కోటిక్స్ నిపుణులు,డాగ్ స్క్వాడ్‌తో ప్రత్యేక తనిఖీలు మాదక ద్రవ్యాల అక్రమ రవాణా వినియోగాన్ని అరికట్టేందుకు బెల్లంపల్లి పోలీసుల ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్‌లో నార్కోటిక్స్ నిపుణులు డాగ్ స్క్వాడ్ సిబ్బందితో కలిసి ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,మంచిర్యాల డిసిపి భాస్కర్ ఆదేశాల మేరకు,బెల్లంపల్లి ఎసిపి కిరణ్ కుమార్ పర్యవేక్షణలో మంగళవారం బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్వే స్టేషన్ బెల్లంపల్లి,పాన్ షాపులు,ట్రాన్స్ పోర్ట్ వాహనాలు,లగేజ్ లు చుట్టు పక్క ప్రాంతాల్లో డ్రగ్స్ నియంత్రణకు డాగ్ స్క్వాడ్,యాంటీ డ్రగ్ ఎక్స్ ఫర్ట్ బృందంతో ముమ్మర తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు,ప్రయాణికుల సామాను,అనుమానాస్పద పార్సిల్స్,వ్యక్తులను




ప్రత్యేకంగా పరిశీలించారు.శిక్షణ పొందిన స్నిఫర్ డాగ్స్ సహాయంతో మాదక ద్రవ్యాల గుర్తింపుకు చర్యలు చేపట్టారు.ప్రయాణికులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించి, అనుమానాస్పద వ్యక్తులు,మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.మాదక ద్రవ్యాలఅక్రమ రవాణా,నిల్వ,విక్రయాలలో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా నిరోధించడం,ప్రజల భద్రతను కాపాడడం లక్ష్యంగా ఈ ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.సమాజంలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రజలు పోలీసులకు సహకరించాలని,డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం గోప్యంగా అందించాలని బెల్లంపల్లి పోలీసులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి బెల్లంపల్లి టూ టౌన్ ఎఎస్ఐ తిరుపతి,పోలీసు సిబ్బంది, నార్కోటిక్స్ నిపుణులు,డాగ్ స్క్వాడ్ బృందం పాల్గొన్నారు.

## ఖమం జిల్లా పెట్రోలుయం డీలర్స్ సంఘం'



లోకల్ గైడ్' ఖమ్మం' ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ గారికి వినతి--ఖమం జిల్లా పెట్రోలుయం డీలర్స్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నాడు స్థానిక లిఖమ్మం జిల్లా కలెక్టర్ ఆఫీస్ నందు జిల్లా కలెక్టర్ గారికి సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా పెట్రోలియం జిల్లా అధ్యక్షులు ఈశ్వర ప్రగడ రంగనాథం మాట్లాడుతూ,రాజురూ ఖజూజూతీశీజవస క్యాన్లు లోనే డీజిల్ మరియు పెట్రోల్ కొట్టాలి అన్న కేంద్ర ప్రభుత్వ నిబంధనలు ఆచరణ సాధ్యం కాదు అని. మార్కెట్ లో జూవంశీ క్యాన్లు అందుబాటులో లేవు. దుక్కి దున్నే సీజన్ అవటం తో రైతులు ట్రాక్టర్ లోకి డీజిల్ కోసం క్యానులు/డ్రములలో తో బంక్లు వరకు వస్తున్నారు. జిల్లా లో పలుచోట్ల డీలర్స్ క్యాన్లలో డీజిల్ కొట్టడానికి నిరాకరిస్తే రైతులు ధర్నా కి దిగారు. ఈ విషయాన్ని ఖమ్మం జిల్లా కలక్టర్ గారి దృష్టికి తీసుకొని వెళ్లి వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ఆయన సానుకూలంగా స్పందించి అలాంటి సమస్యలు లేకుండా చూస్తా అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా పెట్రోలియం డీలర్స్ జిల్లా నాయకులు కూరపాటి మంజుల, మోతుకూరిగోపాల్ రావు, జిల్లా పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు డాక్టర్ నాగబత్తిని రవి, జనార్దన్ రావు నగేష్ ఇంకా మాగంటి ప్రసాద్ అద్దంకి విప్లవ కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## నాణ్యమైన గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలి ..

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)గ్రామస్థాయి నుండి అభివృద్ధి దిశగా నాణ్యమైన గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. మంగళవారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు,జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతిలతో కలిసి గ్రామ అభివృద్ధి ప్రణాళికపై డివిజనల్ పంచాయతీ అధికారులు,మండల పరిషత్ అభివృద్ధి అధికారులు,మండల పంచాయతీ అధికారులు,పంచాయితీ కార్యదర్శులు,సంబంధిత అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు నాణ్యమైన గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని తెలిపారు.ఈ శిక్షణలో 16వ ఆర్థిక సంఘం నిబంధనలు,పెసా గ్రామపంచాయతీలు,సభాసర్ ,నిర్ణయ్ యాప్,ఈ గ్రామ స్వరాజ్ అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.అత్యుత్తమ ర్యాంకింగ్ వచ్చేలా గ్రామపంచాయతీల అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని,పంచాయతీ కార్యదర్శులు విధులకు సకాలంలో హాజరు కావాలని,ప్రజలతో మర్యాదపూర్వకంగా మెలగాలని తెలిపారు.గ్రామాలలో పారిశుద్ధ్యం,త్రాగునీటి సరఫరా సక్రమంగా ఉండేలా చూసుకోవాలని,గ్రామసభలు నిర్వహించి గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యలను తెలుసుకోవాలని,పన్నులు సకాలంలో వసూలు చేయాలని తెలిపారు.ప్రతి గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యాలయ భవనం ఉండాలని,ఇందుకు గాను భవనాలు లేని పంచాయితీలలో అనువైన స్థలాన్ని గుర్తించి ప్రతిపాదనలు అందించాలని తెలిపారు.గ్రామాల పరిధిలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేసే విధంగా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు.వర్షాకాలం అయినందున ఎలాంటి అంటువ్యాధులు ప్రబలకుండా,దోమల వృద్ధిని అరికట్టే విధంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.గ్రామాలను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దాలని,ఈ నేపథ్యంలో నాణ్యమైన గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక రూపొందించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిజిజి కన్సల్టెంట్ మహేష్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ అధికారులు గిరిజనుల మధ్య ఉద్రిక్తత....



నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 16 (లోకల్ గైడ్)నిర్మల్ జిల్లా కడం మండలంలోని లచ్చన్ ఎల్లపూర్ గ్రామ సమీపంలోని గోండుగుడా గ్రామానికి చెందిన సుమారు 20 మంది ఆదివాసులు గత కొన్ని సంవత్సరాలుగా సాగు చేస్తున్న గోండు గూడ రైతుల భూములను పునరావాసం కు చెందిన మైసం పెట్ గ్రామస్థులకు హద్దులు చూపిస్తుండగా అడ్డుకోవడంతో ఫారెస్ట్ అధికారులు ఆధీనంలోకి తీసుకొని ఇందన్ పెల్లి రేంజ్ కు తరలించిన ఫారెస్ట్ అధికారులు... ఫారెస్ట్ అధికారులు మాకు కడం అని చెప్పి ఇంధన్ పల్లి కి అన్యాయంగా తీసుకొని పోతున్నారని ఆవేదన చెందుతున్న ఆదివాసీ ప్రజలు.గిరిజన ఆదివాసీలపై ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యం చేయడం రాజ్యాంగ విరుద్ధమని రాజకొండ సేవా సమితి రాయి సెంటర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగం విషం రావు నిర్మల్ జిల్లా అధ్యక్షుడు ఆత్రం రాజేశ్వర్ ఆరోపించారు. కడెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు కడెం మండలంలోని నచ్చన్ ఎల్లాపూర్ శివారులో గత 30 ఏళ్లుగా ఆదివాసీలు సాగు చేసుకుంటున్న భూములను ఇతరులకు ఇవ్వడం అన్యాయం



అన్నారు. అన్యాయంగా ఈరోజు సుమారు 20 మంది ఆదివాసీలను అటవీ కార్యాలయానికి తరలించి కొట్టడం ఏంటని ప్రశ్నించారు. వెంటనే నచ్చన్ ఎల్లాపూర్ గోండ్ గూడ ఆదివాసీలకు వారు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆదివాసీలను అన్యాయంగా అరెస్టు చేసి నానా హింసలు పెట్టిన అటవీ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉమెన్ రైట్స్ రాష్ట్ర నాయకుడు నైతం శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు ఆత్రం భగవంత్ రావ్ నాయకులు భీమ్రావు కుడిమేత బాధిరావు, అత్రం బిరుషో,కుడిమేత మధు తదితరులున్నారు.

## జూన్ 24న 'కళ్యాణమస్తు సామూహిక వివాహాలు18 జంటలకు ఉచితంగా పెళ్లిళ్లు

ఆసక్తి గల జంటలు వెంటనే దరఖాస్తు చేసుకోవాలి త్రిపురనేని గోపీచంద్...వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ బాలసముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన కార్యక్రమంలో ఈ నెల 24న ములుగు రోడ్డులోని సప్తధామంలో జరగనున్న "కళ్యాణమస్తు" సామూహిక వివాహ వేడుకలకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివానందమూర్తి ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ త్రిపురనేని గోపీచంద్ మాట్లాడుతూ, జూన్ 24వ తేదీ ఉదయం 8 గంటల నుంచి సామూహిక వివాహాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.సామాజిక సేవా దృక్పథంతో శివానందమూర్తి ట్రస్ట్ ఆధ్వర్యంలో 18 జంటలకు ఉచితంగా వివాహాలు జరిపించనున్నామని చెప్పారు. వివాహం చేసుకోవాలనుకుంటున్న అర్హత కలిగిన జంటలు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆసక్తి గల వారు 98484 23133 నంబర్ను సంప్రదించి తమ వివరాలను నమోదు చేసుకోవచ్చన్నారు.వివాహ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ట్రస్ట్ పర్యవేక్షణలో సమన్వయంతో నిర్వహించబడతాయని, వధూవరులు, వారి కుటుంబ సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్టీలు బండారు సాయినారాయణ, మాదారపు సదాశివుడు, గంధే ఉమాశంకర్,, రేపాల రాంచందర్, లాయక్, మంథెన వెంకట రమణ, కైరీక రవీందర్ జి పాల్గొన్నారు. కార్యక్రమ విజయవంతానికి ప్రజలు సహకరించాలని నిర్వాహకులు కోరారు.

## బిఆర్ఎస్ పై కక్ష సాధింపులకు పాల్పడితే ప్రజలు క్షమించరు

బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్పర్సన్ ఎన్నిక సమయంలో మంత్రి వివేక్ వెంకటస్వామి,పోలీస్ అధికారులు సుమారు 60మంది బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేసి అప్పుడు జైలు చుట్టు,ఇప్పుడు కోర్టు చుట్టు తిప్పుతున్నారని డాక్టర్ రాజా రమేష్ ఆరోపించారు.మంగళవారం కోర్టుకు హాజరై బయటకు వచ్చిన అనంతరం నిర్వహించిన ప్రెస్ మీట్లో ఆయన మాట్లాడుతు క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రజలు బిఆర్ఎస్,సిపిఐ కూటమిని ఆశీర్వదించి14మంది కౌన్సిలర్లను గెలిపించినప్పటికీ,కేవలం 7మంది కౌన్సిలర్లు గెలిచిన కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడి,అధికారులను అడ్డుపెట్టుకొని చైర్పర్సన్ ఎన్నికను అడ్డుకునేందుకు కుట్ర చేసిందన్నారు.బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలపై దాడులు చేసి,తిరిగి వారిపైనే తప్పుడు కేసులు నమోదు చేసి 8మందిని జైలుకు పంపడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని విమర్శించారు.ప్రజల తీర్పును గౌరవించకుండా రాజకీయ కక్షసాధింపులకు పాల్పడిన కాంగ్రెస్ నాయకత్వాన్ని ప్రజలు ఎప్పటికీ క్షమించరని అన్నారు.అంతేకాకుండా ఈ ప్రాంతంలో మరో నాయకుడు ఎదగడాన్ని ఓర్వలేని కాక కుటుంబం,ముఖ్యంగా మంత్రి వివేక రాజకీయంగా వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.కేసులు,జైళ్లు,బెదిరింపులతో బీఆర్ఎస్ నాయకులను అణచివేయాలని చూసినా ప్రజల మద్దతుతో మరింత బలంగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.ప్రజల సమస్యలపై పోరాటం కొనసాగుతుందని,రాజకీయ కక్షసాధింపులకు తాము భయపడబోమని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిపాలెం జంక్షన్‌లో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి: ఎమ్మెల్యే నాగరాజు.



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్16(లోకల్ గైడ్ న్యూస్):గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ ఏనుమాముల మార్కెట్ సమీపంలోని రెడ్డిపాలెం జంక్షన్ వద్ద లైటింగ్, స్పీడ్ బ్రేకర్లు లేక తరచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకొని పలువురు ప్రాణాలు కోల్పోతుండగా మరికొందరు గాయపడుతున్నారని స్థానికుల ఫిర్యాదు మేరకు నేడు క్షేత్రస్థాయిలో పరిశీలించిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వివరించి వెంటనే తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు...

## క్లీన్ హోం గ్రీన్ న్ హోం ప్రోగ్రాం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం లు నాటే కార్యక్రమం.



లోకల్ గైడ్ . నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి క్లీన్ హోమ్ గ్రీన్ హోమ్ ప్రోగ్రాం ఆర్గనైజర్ ఆదిమల్ల మణిరాజు ఆధ్వర్యంలో మరియు డాక్టర్స్ బృందం తో కలిసి నాగార్జున డిగ్రీ కళాశాల మైదానం వాకర్స్ ట్రాక్ వెంబడి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి మొక్కలు నాటనైనదిఈ సందర్భంగా డాక్టర్ పుల్లారావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించి విరివిగా మొక్కలు నాటి సంరక్షించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరినారు అదేవిధంగా ప్లాస్టిక్ రహిత సమాజాన్ని ఏర్పాటు చేసి హరిత మైన ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయడంలో ప్రతి ఒక్కరు సహకరించాలని పట్టణ ప్రజలను కోరినారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్బారావు డాక్టర్ రాజిరెడ్డి మిర్యాల మరియు వాకర్స్ తదితరులు పాల్గొన్నారు

# ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను వంద శాతం సాధించాలి: జిల్లా కలెక్టర్ రాజర్షిషా



అదిలాబాద్ జిల్లా జూన్ 16 (లోకల్ గైడ్)జిల్లాలో ఆయిల్ పామ్ సాగును ఒక ఉద్యమంలా చేపట్టి, వ్యవసాయ, ఉద్యాన, సహకార శాఖల సంయుక్త కృషితో 2026-27 సంవత్సరానికి నిర్దేశించుకున్న సాగు లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపు, రైతు వేదికల ద్వారా ఎరువుల పంపిణీ ఏర్పాట్లపై ఆయన అధికారులతో ఉన్నత స్థాయి సంయుక్త సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయిల్ పామ్ సాగు రైతులకు దీర్ఘకాలికంగా అత్యంత లాభదాయకమైన పంట అని, దీనిపై ఉద్యానవన శాఖాధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఈ ఏడాది ఏమాత్రం అలసత్వం వహించకుండా మండల వ్యవసాయ అధికారుల వారీగా ప్రత్యేక లక్ష్యాలను నిర్దేశించి పర్యవేక్షించాలన్నారు. నీటి వసతి ఉండి ఆసక్తి చూపే రైతులను గుర్తించి, వారి దరఖాస్తులను స్వీకరించి ఉద్యానవన శాఖకు సమర్పించాలని స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన డ్రిప్ పరికరాలు, నాణ్యమైన ఆయిల్ పామ్ మెటీరియల్స్ సకాలంలో అందేలా చూడాలని ప్రియునిక్ ఇండియా ప్రతినిధులను, అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలోని సొసైటీలు, పిఎసిఎస్ కేంద్రాల ద్వారా రైతు వేదికలలో యూరియా, ఇతర ఎరువులను పంపిణీ చేయడానికి తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. రాబోయే వారం లేదా పక్షం రోజుల్లోగా మారుమూల ప్రాంతాల రైతులకు సైతం సకాలంలో ఎరువులు అందేలా పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం సొసైటీల ద్వారా సాగుతున్న సరఫరాలో ఎక్కడా అలసత్వం ప్రదర్శించకుండా, సమయానికే ఎరువుల కేటాయింపులను తీసుకుని డిజిటల్ యాప్ ద్వారా రైతులకు విజయవంతంగా అందించాలన్నారు. ఎరువుల ఇండెంట్, ప్లేస్‌మెంట్ లేదా డిస్ట్రిబ్యూషన్‌లో ఎలాంటి లోపాలు తలెత్తినా, రైతులకు ఇబ్బంది కలిగించినా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని తీవ్రంగా హెచ్చరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఫార్మర్ రిజిస్ట్రీ'లో జిల్లాలోని ప్రతి రైతు వివరాలను ఎలాంటి తప్పుల్లేకుండా నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో సోయాబీన్, పత్తి విత్తనాలు రైతుల అవసరాలకు సరిపడా విరివిగా అందుబాటులో ఉన్నాయని, విత్తన పంపిణీ సజావుగా సాగాలన్నారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సోయాబీన్, కంది వంటి ప్రత్యామ్నాయ పంటలపై సైతం రైతులు దృష్టి సారించేలా చూడాలని, అందుకు అవసరమైన విత్తన ప్రణాళికలను ముందే సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు.అనంతరం తెలంగాణ విత్తనభివృద్ధి సంస్థ కు సంబంధించిన 2 కిలోల కంది విత్తనాలను, పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారుఈ సందర్భంగా జిల్లాలో జొన్న కొనుగోళ్ల ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసిన నేపధ్యంలో వ్యవసాయ మార్క్ ఫెడ్, రవాణా, సహకార, ఇతర సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ శాలువాతో సత్కరించి అభినందించారు ఈ సమీక్షా సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ వంశీ కృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి దేవి నరసయ్య, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ శ్రీధర స్వామి, ఎల్డిఎం ఉత్పల్ కుమార్, పీడీ ఆత్మ రాంకిషన్, డిఎం మార్క్‌ఫెడ్ మహేష్ కుమార్, ప్రియునిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఏరియా మేనేజర్ నవీన్, వివిధ మండలాల ఏడీఏలు, ఏఓలు, ఎంఏఓలు, ఏఈఓలు, పిఎసిఎస్ సీఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

# సురక్షితమైన ప్రయాణం...

మత్తురహిత సమాజం కోసం అందరం ముందుకు సాగుదాం....

పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)రోడ్డు భద్రత పట్ల బాధ్యతగా వ్యవహరిద్దామని,డ్రగ్స్‌కు నో చెప్పుదామని,భవిష్యత్తు లక్ష్యాలను సాధించడానికి యువత కలిసి ముందుకు రావాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జా పిలుపునిచ్చారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలోని బెల్లంపల్లి డివిజన్ తాళ్ల గురజాల పోలీస్ స్టేషన్ పరిధిలో గల తాళ్ల గురజాల గ్రామంలో బెల్లంపల్లి రూరల్ సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి యువతకు అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు.రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా రోడ్డు భద్రతా నియమాలు,ట్రాఫిక్ నిబంధనలు,హెల్మెట్,సీటుబెల్ట్ వినియోగం,గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్,మంచిర్యాల డిసిపి భాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.డీసీపీ మాట్లాడుతు రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణాలను కాపాడడమే తెలంగాణ ప్రభుత్వం,తెలంగాణ పోలీస్ శాఖ,ముఖ్యమంత్రి,డీజీపీ,పోలీస్ కమిషనర్ లక్ష్యమని తెలిపారు.రోడ్డు ప్రమాదాల కారణంగా ఎవరు ప్రాణాలు కోల్పోకుండా,కుటుంబాలు



ఇబ్బందులకు గురికాకుండా,శారీరక వైకల్యాలకు లోనుకాకుండా ఉండేందుకు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.డ్రంక్ అండ్ డ్రైవ్,ట్రిపుల్ రైడింగ్,రాంగ్‌రూట్ డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయని తెలిపారు.రోడ్డు భద్రతతో పాటు వ్యక్తిగత క్రమశిక్షణ కూడా ఎంతో ముఖ్యమని అన్నారు.గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలు పనిచేస్తున్నాయని తెలిపారు.ఎవరైనా గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల వినియోగానికి సంబంధించి సమాచారం తెలిసిన వెంటనే డయల్100కు సమాచారం అందించాలని కోరారు.పాఠశాలలు,కళాశాలలు ప్రారంభమైన నేపథ్యంలో తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు.మైనర్ డ్రైవింగ్‌ను ప్రోత్సహించినట్లయితే తల్లిదండ్రులు,వాహన యజమానులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు.రోడ్డు భద్రత,మత్తు పదార్థాల నిర్మూలన విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని డీసీపీ కోరారు.సిపి మాట్లాడుతు యువత క్రమశిక్షణతో,స్పష్టమైన లక్ష్యంతో జీవితంలో ముందుకు సాగాలని సూచించారు.యువత సరైన మార్గంలో నడిస్తే వారికి,వారి కుటుంబాలకు,సమాజానికి, రాష్ట్రానికి మేలు జరుగుతుందని,దారి తప్పితే అందరికీ నష్టం కలుగుతుందని అన్నారు.వాహనం నడపడం ఒక బాధ్యత అని పేర్కొంటు,18సంవత్సరాలు నిండిన వారే వాహనాలు నడపాలని సూచించారు.వాహనం నడిపే ప్రతిఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,రహదారి నిబంధనలు పాటించాలని,ఎడమవైపున ప్రయాణించాలని,చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు.వాహనాలకు బీమా తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు.రోడ్డు భద్రతా నిబంధనలు పాటించడం ద్వారా తమతో పాటు ఇతర ప్రయాణికుల భద్రత కూడా కాపాడబడుతుందని అన్నారు.మత్తు పదార్థాల విషయంలో యువత అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.క్షణిక ఆనందం కోసం మత్తు పదార్థాలకు అలవాటు పడటం వల్ల జీవితాన్ని నాశనం చేసుకునే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.స్నేహితుల ప్రలోభాలకులోనై ఒక్కసారి ప్రయత్నించినా అది వ్యసనంగా మారే ప్రమాదం ఉందని తెలిపారు.అందువల్ల మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు.తమ పరిసరాల్లో ఎవరైనా మత్తు పదార్థాలకు బానిసలై ఉంటే వారి కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో పాటు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.మత్తు పదార్థాల బారిన పడిన యువతను బాధితులుగా పరిగణిస్తు వారికి సహాయం చేసేందుకు పోలీసులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.అయితే మత్తు పదార్థాలను విక్రయించే,సరఫరా చేసే వారు, యువతను ఈ వ్యసనంలోకి నెట్టే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.యువత అందరూ రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తూ,మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన,బాధ్యతాయుతమైన జీవితాన్ని గడపాలని సీపీ పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న యువతలో ఆర్మీ,పోలీస్ శాఖల్లో ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న పలువురు యువకులు ఉత్సాహంగా పుష్-అప్స్ ప్రదర్శించారు.వారి ప్రతిభను గమనించిన పోలీస్ కమిషనర్,డిసిపి పోలీస్ అధికారులు యువతను అభినందించి ప్రోత్సహించారు.ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఓ యువకుడిని పోలీస్ కమిషనర్ శాలువాతో సత్కరించి 500నగదు బహుమతి అందజేశారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఎసిపి కిరణ్ కుమార్,బెల్లంపల్లి రూరల్ సిఐ హనుక్,ఎస్ఐలు,ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు,యువత పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులకు జూలై 15 వరకు గడువు పొడిగింపు: హైకోర్టు

జూన్ 16: తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువును 2026 జూలై 15 వరకు పొడిగిస్తూ తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.జి.ఓ. ఎంఎస్ నెం.252 మరియు దానికి సంబంధించిన సవరణలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా హైకోర్టు ఈ నిర్ణయం తీసుకుంది.తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్‌తో పాటు మరికొందరు ఈ పిటిషన్లు దాఖలు చేశారు. ప్రభుత్వ ఉత్తర్వుల చెల్లుబాటును ప్రశ్నించిన ఫెడరేషన్, కేసు విచారణ పూర్తయ్యే వరకు అక్రిడిటేషన్‌కు సంబంధించిన సౌకర్యాలను కొనసాగించాలని కోర్టును కోరింది. పిటిషనర్ల తరపున అడ్వకేట్ బర్కత్ అలీ ఖాన్ వాదనలు వినిపించారు.విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ తరఫున స్పెషల్ అడ్వకేట్ జనరల్ ప్రభుత్వ వైఖరిని కోర్టుకు వివరించారు. ప్రభుత్వ వాదనలు విన్న అనంతరం హైకోర్టు ప్రస్తుతం అమలులో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల గడువును మరో నెల రోజుల పాటు పొడిగించాలని నిర్ణయించింది.దీంతో ప్రస్తుతం ఉన్న అన్ని అక్రిడిటేషన్ కార్డులు 2026 జూలై 15 వరకు చెల్లుబాటులో ఉంటాయని హైకోర్టు స్పష్టం చేసింది.ఈ నిర్ణయంతో తెలంగాణ వ్యాప్తంగా అక్రిడిటేషన్ పొందిన జర్నలిస్టులు ఎటువంటి అంతరాయం లేకుండా ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరుకావడంతో పాటు, అక్రిడిటేషన్‌కు అనుబంధంగా ఉన్న అన్ని సౌకర్యాలను కొనసాగించగలుగుతారు. వారి వృత్తిపరమైన బాధ్యతలకు ఆటంకం కలగకుండా ఈ ఉత్తర్వులు ఉపశమనం కల్పించాయి.ఇక తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ తరఫున అడ్వకేట్ బర్కత్ అలీ ఖాన్ ఒక ఇంటర్‌లాక్యూటరీ అప్లికేషన్ కూడా దాఖలు చేశారు. అక్రిడిటేషన్ కోసం వచ్చిన దరఖాస్తులు, జారీ చేసిన కార్డులు, తిరస్కరించిన దరఖాస్తుల సంఖ్యతో పాటు వాటి తిరస్కరణకు గల కారణాలను కోర్టు ముందు ఉంచాలని ఆయన కోరారు. ఈ దరఖాస్తును తదుపరి విచారణలో పరిశీలించనుంది.ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఘౌస్ మొహియుద్దీన్ హైకోర్టు నిర్ణయాన్ని స్వాగతించారు. అయితే ఇది తాత్కాలిక ఉపశమనం మాత్రమేనని పేర్కొంటూ, శాశ్వత పరిష్కారం కోసం తమ న్యాయపోరాటం కొనసాగుతుందని తెలిపారు.కోర్టు తదుపరి విచారణను 2026 జూలై 22కు వాయిదా వేసింది. అప్పటి వరకు జర్నలిస్టులు ఎలాంటి అనిశ్చితి లేకుండా తమ విధులను నిర్వర్తించనున్నారు. ఈ పరిణామం రాష్ట్రవ్యాప్తంగా మీడియా వర్గాలకు ప్రాధాన్యత సంతరించుకుంది. అక్రిడిటేషన్ విధానాలు, వాటి అమలుపై ఉన్న ఆందోళనలను కూడా ఇది మరోసారి వెలుగులోకి తీసుకొచ్చింది.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

బుధవారం - 17- జూన్- 2026

## జిల్లాలో పర్యాటక అభివృద్ధికి అనుకూలమైన ప్రాంతాలను గుర్తించి ప్రతిపాదనలు సమర్పించాలి

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ



లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :వికారాబాద్ మంగళవారం అనంతగిరి పర్యావరణ పర్యాటక కేంద్ర ఏర్పాట్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పనులను పరిశీలించారు. జిల్లాలోని అనంతగిరి ప్రాంతంతో పాటు సర్పన్ పల్లి, కోట్ పల్లి ప్రాజెక్ట్ పర్యాటక అభివృద్ధికి పరిశీలించాలని ఆయన తెలిపారు.జిల్లాలోని ఆధ్యాత్మిక ప్రదేశాలను గుర్తించి పర్యాటక అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మున్సిపాలిటీలలో అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ లను సమర్పించాలని కలెక్టర్ సూచించారు.పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) సచిన్ బస్వరాజ్ గుట్టూరు, టూరిజం, అటవీ, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

## ఎరువులు, విత్తనాలు అధిక ధరకు విక్రయిస్తే డీలర్ల లైసెన్సులు రద్దు చేస్తాం

వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తీవారీ



లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :మంగళవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, ధనలక్ష్మి ఫర్టిలైజర్ దుకాణాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ధరల పట్టిక, నిలువల రిజిస్టర్ ను పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు, విత్తనాలను విక్రయించాలన్నారు. ప్రభుత్వం సూచించిన ధరలకు అనుగుణంగా మాత్రమే విక్రయించాలని ఆయన తెలిపారు. డీలర్లు అక్రమాలకు పాల్పడినట్లయితే చట్టరీత్యా తీసుకోవడం జారుగుతుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ను సందర్శించి హాజరు పట్టికను పరిశీలించారు. విద్యార్థులు అధిక శాతంలో పాఠశాలకు హాజరయ్యేలా శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా అదేవిధంగా పారిశుధ్య పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. గత సంవత్సరం ఉత్తీర్ణత శాతం అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ తో పాటు జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ వినయ్ కుమార్ లు ఉన్నారు.

## అన్నార్తుల ఆకలి తీర్చడం మహా సంకల్పం

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ కాళీ ప్రసాద్...వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్(లోకల్ గైడ్ న్యూస్):హన్మకొండ,అన్నార్తుల ఆకలి తీర్చడం మహా సంకల్పమని, మానవ సేవయే మాధవ సేవ అన్న నానుడుకి నిదర్శనం శ్రీభద్రకాళి సేవాసమితి నిర్వాహకుల సంకల్పం అన్నప్రసాద వితరణ అని ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ కాళీ ప్రసాద్ అన్నారు. హన్మకొండ బాలసముద్రంలో నిర్వహించిన అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించడమే కాకుండా ఎండ వేడిమిని తట్టుకొని అన్నార్తులకు సేవ చేస్తున్నందుకు భగవంతుడు సంకల్పాన్ని ఆశీర్వదించే విధంగా ఉండడం శుభసూచకమని చెప్పారు. ప్రతి నెల అమావాస్య రోజున నిర్వహించే కార్యక్రమానికి తన వంతు సహకారం కూడా అందిస్తానని చెప్పారు. సుమారు 600 మందికి అన్న ప్రసాదం అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పిన్నా శివకుమార్, చోల్లేటి శ్రీధర్, మహేష్, పొడిచెట్టి విష్ణువర్ధన్, నల్లా దిలీప్, ప్రభాకర్, ఎలుగూరి రాంమోహన్, రిటైర్డ్ హెడ్మాస్టర్ నారాయణరెడ్డి, రిటైర్డ్ ఎల్ఐసి అధికారి పాములపర్తి కేశవకుమార్, సీనియర్ న్యాయవాది అల్లం రాజేష్ వర్మ పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 16 ((లోకల్ గైడ్) జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో వైద్య సేవలు, సిబ్బంది హాజరు, పారిశుధ్య పరిస్థితులను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. రంజిత్ కుమార్, కిష్టమ్మ అనే ఇద్దరు ఉద్యోగులు చాలా రోజులుగా ఎలాంటి సెలవు దరఖాస్తు లేకుండానే విధులకు గైర్హాజరవుతున్నట్లు గుర్తించారు. దీనిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వెంటనే రంజిత్ కుమార్, కిష్టమ్మలకు షోకాజ్ నోటీసులు జారీ చేసి, వివరణ తీసుకోవాలి" అని వైద్య, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశించారు.

## బి.బి.ఆర్ రైస్ మిల్ నిర్వాహకులకు గ్రామపంచాయతీ నోటీసులు

ఇల్లందు,జూన్ 16 :లోకల్ గైడ్ : ఇల్లందు మండలం సుభాష్ నగర్ పంచాయితీలో ఉన్నటువంటి బి.బి.ఆర్ రైస్ మిల్ నుండి వెలువడే వ్యర్థ జలాలు దిగువ ప్రాంతమైన బాలాజీ నగర్ గ్రామపంచాయతీలోని డ్రైనేజీలోకి విడుదల చేస్తున్నందున, దుర్వాసనతో కూడిన వ్యర్థ జలాల కారణంగా తీవ్ర దుర్వాసన, పారిశుద్ధ్యం, అనారోగ్య సమస్యలు తలెత్తి గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కావున బి.బి.ఆర్ రైస్ మిల్ నుండి వచ్చే వ్యర్థ జలాలను బాలాజీ నగర్ పంచాయితీ డ్రైనేజీలోకి రాకుండా ఉండేందుకు రైస్ మిల్లు నిర్వహించే నిర్వాహకులు చర్యలు చేపట్టాలని తెలుపుతూ, బాలాజీ నగర్ పంచాయతీ నుండి రైస్ మిల్ నిర్వాహకులకు నోటీసులు అందించడం జరిగింది.

## ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని నిర్వహించిన హనుమకొండ రెడ్ క్రాస్

### రక్తదాతలకు ప్రపంచ రక్తదాతల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ అధ్యక్షురాలు చాహత్ బాజ్‌పాయ్

### రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు...వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్16(లోకల్ గైడ్ న్యూస్):ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ భవన్, హనుమకొండలో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ అధ్యక్షురాలు చాహత్ బాజ్‌పాయ్ హాజరయ్యారు.కార్యక్రమానికి ముందు జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ భవన్‌లో నిర్వహిస్తున్న తలసేమియా సెంటర్‌ను సందర్శించి, అక్కడ చికిత్స పొందుతున్న చిన్నారులతో ఆప్యాయంగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. అనంతరం తలసేమియా బాధిత చిన్నారులకు పండ్లు పంపిణీ చేసి వారికి అందుతున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. తలసేమియా రోగులకు నిరంతర రక్త సరఫరా, వైద్య సేవలు, కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్న రెడ్ క్రాస్ పాలకవర్గాన్ని ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తగ్రూపుల ఆవిష్కర్త, "ఫాదర్ ఆఫ్ బ్లడ్ గ్రూప్స్"గా ప్రసిద్ధి చెందిన కార్ల్ ల్యాండ్‌స్టీనర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహిస్తున్న రక్తకేంద్రం, తలసేమియా సెంటర్, జనరిక్ మెడికల్ షాప్ రాష్ట్ర స్థాయిలో విశిష్ట సేవలను అందిస్తున్నాయని కొనియాడారు. రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం సాధించడం జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు. వరదలు, ప్రకృతి వైపరీత్యాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు నిత్యావసర వస్తువులు, ఆరోగ్య సేవలు, సహాయక చర్యలు అందించడంలో రెడ్ క్రాస్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.ఒక్కసారి చేసే రక్తదానం ద్వారా ముగ్గురు వ్యక్తుల ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని, రక్తదానం మానవత్వానికి అత్యున్నత సేవ అని పేర్కొన్నారు. స్వచ్ఛందంగా రక్తదానం చేస్తున్న రక్తదాతలను, రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్న సంస్థలను, నిర్వాహకులను అభినందిస్తూ వారికి ప్రపంచ రక్తదాతల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే భవిష్యత్తులో కూడా రక్తదాన శిబిరాల నిర్వహణకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. అలాగే తన వ్యక్తిగత తరపున ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి నిరంతరం సహాయ సహకారాలు అందజేస్తానని ప్రకటించారు.జిల్లా క్రెడాయ్ అధ్యక్షులు నాయిని అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రెడాయ్ సంస్థ తరపున రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలకు మద్దతుగా రూ. 2 లక్షల విరాళాన్ని అందజేస్తామని ప్రకటించారు.రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ మానవ శరీరంలోని రక్తగ్రూపులను కనుగొన్న శాస్త్రవేత్త కార్ల్ ల్యాండ్‌స్టీనర్ 1868 జూన్ 14న జన్మించారని, ఆయన సేవలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో విస్తృత స్థాయిలో రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ అవసరమైన వారికి సకాలంలో రక్తాన్ని అందిస్తున్నామని చెప్పారు. రక్తదాన శిబిరాలను విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులకు, సంస్థలకు ఇండియన్ రెడ్ క్రాస్ తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు స్వాగతోపన్యాసం చేస్తూ రక్తదాతలు నిజమైన ప్రాణదాతలని కొనియాడారు. ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, ప్రసూతి అత్యవసర పరిస్థితులు, తలసేమియా వంటి వ్యాధుల చికిత్సలో రక్తం ఎంత ముఖ్యమో వివరించారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు జిల్లా అధికారులు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రతి వారం కనీసం ఒక రక్తదాన శిబిరం నిర్వహించే విధంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, జిల్లాలో మరింత మంది స్వచ్ఛంద రక్తదాతలను ప్రోత్సహించే కార్యక్రమాలను చేపడతామని తెలిపారు.అనంతరం సమాజంలో స్వచ్ఛంద రక్తదానాన్ని ప్రోత్సహిస్తూ రక్తదాన శిబిరాలు నిర్వహించిన నిర్వాహకులకు, అత్యుత్తమ రక్తదాతలకు జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు ప్రశంసా పత్రాలు, షీల్డ్‌లు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ జిల్లా శాఖ చేపడుతున్న సేవా కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన జిల్లా కలెక్టర్, రక్తదాతలు, రక్తదాన శిబిరాల నిర్వాహకులు, దాతలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, రెడ్ క్రాస్ సిబ్బందికి పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపింది.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా శాఖ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, బిల్లా రమణారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (ఐవీడియూ) డాక్టర్ ఎస్.డి. రాంకుమార్, రక్తదాతలు, శాశ్వత సభ్యులు, బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వాహకులు, రెడ్ క్రాస్ సిబ్బంది పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



## వర్షాకాలం నాటికి 90 శాతం అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం: ఎమ్మెల్యే నాయిని..

శంకుస్థాపనలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ..

ప్రభుత్వ భూముల పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం..

61వ డివిజన్లో కోటి రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని



హనుమకొండ జిల్లా ప్రతినిధి, జూన్16(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ, కాజీపేట 61వ డివిజన్‌లోని వెంకటాద్రి నగర్, ప్రశాంత్ నగర్ లలో కోటి రూపాయల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంగళవారం రోజున వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, వర్షాకాలం నాటికి డివిజన్‌లో చేపట్టిన అభివృద్ధి పనుల్లో 90 శాతం పూర్తిచేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.శంకుస్థాపనలు చేయడం, ప్రారంభోత్సవాలు నిర్వహించడం వరకే తమ బాధ్యత కాదని, నిర్ణీత గడువులో పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి పనికి కాలపరిమితి నిర్ణయించి, క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ ముందుకు సాగుతున్నామని చెప్పారు.కాజీపేట అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్న ఆయన, గత ప్రభుత్వాల మాదిరిగా హామీలకే పరిమితం కాకుండా పనులు చేసి చూపిస్తున్నామని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాజీపేట రైల్వే ఓవర్‌బ్రిడ్జి పనులను వేగవంతం చేశామని, త్వరలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు.అదేవిధంగా కాజీపేట బస్‌స్టాండ్ నిర్మాణం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చలు జరుపుతున్నామని తెలిపారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.గడిచిన రెండున్నర సంవత్సరాలుగా నగరంలో ఎటువంటి భూ కబ్జాలు జరగకుండా చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు అన్ని ప్రభుత్వ స్థలాలకు ఫెన్సింగ్, బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇటీవల హంటర్ రోడ్ లో కొందరు వ్యక్తులు చేసిన ఉదాంతం ప్రజలు గమనించారని తెలిపారు.వైఎస్సార్ నగర్ సంబంధిత అంశంపై జిల్లా యంత్రాంగం సమగ్ర విచారణ నిర్వహిస్తోందని చెప్పారు. ప్రైవేట్ భూములకు సంబంధించి కోర్టు తీర్పే అంతిమమని, ప్రభుత్వం న్యాయపరమైన నిర్ణయాలను గౌరవిస్తుందని పేర్కొన్నారు. భూమి ప్రభుత్వ స్థలమని తేలితే ఒక్క గజం కూడా ఆక్రమణకు గురికాకుండా కాపాడుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అవసరమైతే ఆ స్థలంలో బస్‌స్టాండ్, పోలీస్ స్టేషన్ లేదా ఇతర ప్రజాప్రయోజన కార్యక్రమాలను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలిస్తామని తెలిపారు.గతంలో జరిగిన భూ ఆక్రమణలపై స్పందించని ప్రతిపక్ష పార్టీలు ఇప్పుడు రాజకీయ విమర్శలు చేయడం సమంజసం కాదని ఎమ్మెల్యే విమర్శించారు. ప్రజల ఆస్తులు, ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో తమ ప్రభుత్వం రాజీ పడదని ఆయన స్పష్టం చేశారు. అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై బిజెపి నాయకులు చేస్తున్న ఆరోపణలు ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని హితవు పలికారు గత ప్రభుత్వ హయాంలో ఆనాటి పాలకులు తమ సొంత పార్టీ కార్యాలయాల కోసం ప్రభుత్వ విలువైన భూములను కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టినప్పుడు ఈ బీజేపీ నాయకులు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సాగరిక- రమాకాంత్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు గాజపాక రమేష్, స్థానిక నాయకులు, అధికారులు రాజ్ కుమార్, హరికుమార్ స్థానిక కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందులో గిరిజనుల భారీ ధర్నా సీలింగ్ భూములను కాపాడాలని డిమాండ్

బిభూస్వాముల ఆక్రమణలపై గిరిజన పోరు: తాసిల్దార్ కార్యాలయం ముట్టడి

బిమామిడిగుండాల గిరిజన భూముల వివాదం: ఎమ్మార్వో కి వినతిపత్రం




ఇల్లందు జూన్ 16 :లోకల్ గైడ్ :మామిడిగుండాల ప్రాంతంలో గిరిజనులకు ప్రభుత్వం కేటాయించిన సీలింగ్ పట్టా భూములను భూస్వాములు అక్రమంగా ఆక్రమించడాన్ని నిరసిస్తూ ఇల్లందు తాసిల్దార్ కార్యాలయం ముందు భారీ ధర్నా నిర్వహించారు. భూపోరాట కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన ప్రదర్శనలో పెద్ద సంఖ్యలో గిరిజనులు, నాయకులు పాల్గొన్నారు.సుమారు 40 ఏళ్ల క్రితం ప్రభుత్వం తమకు కేటాయించిన భూములను కొందరు భూస్వాములు అక్రమంగా లాక్కున్నారని గిరిజన నేతలు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. నాటి నుండి సాగు చేసుకుంటున్న భూములపై తమకు సర్వహక్కులు ఉన్నాయని వారు స్పష్టం చేశారు.తమకు దక్కిన భూములను తక్షణమే కాపాడాలని, అక్రమ ఆక్రమణదారులపై కఠినమైన చట్టపరమైన కేసులు నమోదు చేయాలని ధర్నాలో పాల్గొన్న నిరసనకారులు ప్రభుత్వానికి గట్టిగా డిమాండ్ చేశారు.ఆక్రమణలకు గురైన తమ పట్టా భూములను అధికారులు సర్వే చేసి, వాటికి స్పష్టమైన హద్దులు చూపించాలని, తమకు పూర్తి న్యాయం జరిగే వరకు పోరాటం ఆపేది లేదని గిరిజన సంఘాల నాయకులు హెచ్చరించారు.ధర్నా అనంతరం భూపోరాట కమిటీ ప్రతినిధులు ఇల్లందు తాసిల్దార్ కాసింను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. గిరిజన భూ సమస్యల తీవ్రతను ఆయనకు క్లుప్తంగా వివరించారు.వినతిపత్రం స్వీకరించిన తాసిల్దార్ కాసిం స్పందిస్తూ.. ఈ సున్నితమైన సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. నిబంధనల ప్రకారం పరిశీలించి, సమస్యను సామరస్యంగా పరిష్కరిస్తామని ఆయన గిరిజనులకు హామీ ఇచ్చారు.




## అటవీ, రెవెన్యూ సరిహద్దు భూ వివాదాలు పరిష్కారానికి చర్యలు... జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

అటవీ, రెవెన్యూ భూముల సరిహద్దులపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్




ఖమ్మం, జూన్- 16:లోకల్ గైడ్ :అటవీ, రెవెన్యూ సరిహద్దు భూ వివాదాలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం డి.ఎఫ్.ఓ. అనూజ్ అగర్వాల్ లతో కలిసి అటవీ, రెవెన్యూ భూముల సరిహద్దులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ రెవెన్యూ, అటవీ భూమి సరిహద్దులలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపట్టినట్లు, శాఖలు సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో సీఏ ల్యాండ్స్ ముటేషన్స్, ఫారెస్ట్, రెవెన్యూ సరిహద్దుల వివాదాలు, ఆర్వోఎఫార్ పట్టాల భూముల సమస్యల గురించి క్షేత్రాధికారులను అడిగి తెలుసుకున్నారు. జాయింట్ సర్వే చేపట్టే ముందు అటవీ, రెవెన్యూ అధికారులు కూర్చొని గైడ్ లైన్స్ ఫ్రేమ్ చేసుకొని సర్వే చేసి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.ఆర్వోఎఫార్ పట్టాల భూములకు బోర్ల మంజూరుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. 2008, 2021-22 లలో పంపిణీ చేసిన ఆర్వోఎఫర్ లలో సమస్యలు క్షేత్రస్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. అటవీ సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిదని, కొత్తగా ఆక్రమణలు జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్, డిఆర్వో సిహెచ్. రామ్మూర్తి, ఖమ్మం ఆర్డిఓ శ్రీనివాస్, ఎఫ్ఆర్ఓ లు, తహశీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\